Published from Visakhapatnam

PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





| విశాఖపట్నం Visakhapatnam | సంపుటి : 01 | సంచిక : 251 | శుక్రవారం | సెప్టెంబర్ 4, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 01 | Issue No : 251 | Friday | 4 SEPTEMBER 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## ప్రొటోకాల్ ఉల్లంఘనపై సీఎం చంద్రబాబు సీరియస్

- వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ ప్రకటనల్లో కనిపించని మంత్రి నిమ్మల ఫొటో
- నిమ్మల ఫొటోను ముద్రించకపోవడాన్ని తప్పుబట్టిన చంద్రబాబు
- భవిష్యత్తులో ఇలాంటి తప్పులు పునరావృతం కాకూడదని ఆదేశం

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు, ప్రారంభోత్సవ ప్రకటనల్లో ప్రొటోకాల్ ఉల్లంఘనలు చోటుచేసుకోవడంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వానికి సంబంధించిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ ప్రకటనల్లో సంబంధిత శాఖ మంత్రుల ఫొటోలు లేకపోవడం తీవ్రమైన పొరపాటని, ఇది ఏమాత్రం సరికాదని స్పష్టం చేశారు. ముఖ్యంగా వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ ప్రకటనల్లో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఫొటోను ముద్రించకపోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు.



భవిష్యత్తులో ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా కఠిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇదే సమయంలో, అత్యంత సంక్లిష్టమైన వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవ పనులను సమర్థవంతంగా పూర్తి చేసిన జలవనరుల శాఖ, ఆర్థిక శాఖ అధికారుల సమన్వయాన్ని సీఎం అభినందించారు. మంత్రి నిమ్మల రామానాయుడు

2 లో..

## పాత ప్రాజెక్టులపై క్రెడిట్ కొట్టే యత్నం



- వైఎస్సార్ హయాంలోనే 79 శాతం పూర్తి
- ప్రజాధనంతో ప్రభుత్వం పబ్లిసిటీ స్టంట్లు
- కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శలు

2 లో

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం కొత్తగా పనులేమీ చేపట్టకుండా, కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమవుతోందని విమర్శించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఆయన స్పందించారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పంపుల ద్వారా నీటిని ఎత్తిపోస్తూ, వాటిని పోలవరం ప్రాజెక్టు జలాలుగా చూపిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రచారం చేసుకుంటున్నారని జగన్ విమర్శించారు.

## కిడ్నీ బాధితుల జీవితాల్లో కొత్త ఆశలు

### ఎ.కొండూరుకు జేజేఎం-అమరజీవి జలధారలు

- ఉద్దానం తరహా సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు
- గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన ప్రాజెక్టుకు ప్రాణం పోసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- 26 నెలల కాలంలో రూ. 49.94 కోట్ల పనులు పూర్తి
- 38 ఆవాసాల పరిధిలో 130 కిలోమీటర్ల పైప్‌లైన్
- ఇంటింటికీ కుళాయిలతో దాదాపు 75,000 మందికి స్వచ్ఛమైన తాగునీరు

ప్రజాభూమి ప్రతినిధి అమరావతి : మూత్రపిండాల వ్యాధి (క్రానిక్ కిడ్నీ డిసీజ్) బారినపడిన ప్రజలతో మరో ఉద్దానాన్ని తలపించే ప్రాంతం ఎన్టీఆర్ జిల్లా, ఎ.కొండూరు మండలం. ఈ మండల పరిధిలో మొత్తం 21 గ్రామ పంచాయతీలు, 38 ఆవాసాలు ఉండగా, దాదాపు అన్ని గ్రామాలు దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి ప్రభావిత ప్రాంతాలుగా ఉన్నాయి. అందులో గిరిజనులు మాత్రమే నివసించే 15 తండాలున్నాయి. తాగేందుకు గుక్కెడు నీరు దొరక్క, ప్రమాదమని తెలిసినా కలుషిత జలాలతో గొంతు తడుపుకునే పరిస్థితి నెలకొంది. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈ సమస్య పవన్ కళ్యాణ్ దృష్టికి వచ్చింది.

ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎ.కొండూరుకు రక్షిత తాగునీటి సౌకర్యం కల్పించడం ద్వారా ఆ ప్రాంత ప్రజలను కిడ్నీ వ్యాధి బారి నుంచి కాపాడాలని సంకల్పించారు. అధికారం చేపట్టిన 26 నెలల్లోనే తన పరిధిలోని గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ ద్వారా జల్ జీవన్ మిషన్-- అమరజీవి జలధారల నిధులతో ఎ.కొండూరు తాగునీటి ప్రాజెక్టును పూర్తి చేశారు. రూ. 49.94 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు 100



2 పేజీలో..

## టీటీడీ డిప్యూటీ ఈవో లోకనాథం అరెస్ట్



- డిప్యూటీ ఈవో లోకనాథం ఇంట్లో కిలోల కొద్దీ బంగారం, నోట్ల కట్టలు
- టీటీడీ శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం ఇళ్లపై ఏసీబీ దాడులు
- ప్రభుత్వ విలువ ప్రకారం రూ.5 కోట్ల అక్రమాస్తుల గుర్తింపు
- 2 కిలోల బంగారం, 6.5కిలోల వెండి, రూ.12.5 లక్షల నగదు స్వాధీనం
- కుటుంబ సభ్యులు, బంధువుల పేర్లతో పలుచోట్ల ఇళ్లు, స్థలాలు
- కొనసాగుతున్న సోదాలు.. మరింత పెరగనున్న ఆస్తుల విలువ

ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి : టీటీడీలో ఓ ఉన్నతాధికారి అవినీతి బాగోతం వెలుగులోకి వచ్చింది. శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవోగా పనిచేస్తున్న మెండు లోకనాథం ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నిన్న ఏకకాలంలో దాడులు నిర్వహించారు. తిరుపతిలోని ఆయన నివాసంతో పాటు బంధువుల ఇళ్లలోనూ సోదాలు చేపట్టారు. తొలిరోజు సోదాల్లోనే ప్రభుత్వ లెక్కల ప్రకారం సుమారు రూ.5 కోట్ల

- మిగతా 2లో..

## కొండా సురేఖ బర్తరఫ్..

### తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త రికార్డు!

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో గత కొద్దిరోజులుగా తీవ్ర దుమారం రేపుతున్న కొండా సురేఖ ఎపిసోడ్‌కు ఎట్టకేలకు ఎండ్ కార్డ్ పడింది. వివాదాస్పద పరిణామాల నేపథ్యంలో కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేస్తూ కాంగ్రెస్ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు.సురేఖను మంత్రి వర్గం నుంచి తక్షణమే తొలగించాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డి పంపిన లేఖ లోక్ భవన్‌కు చేరింది. ఈ ప్రతిపాదనపై గవర్నర్ అధికారిక నిర్ణయం తీసుకోవడమే తరువాయిగా మిగిలింది.

2 పేజీలో..



## అక్టోబర్ నెలలోనే స్థానిక ఎన్నికలు, కొత్త పింఛన్లు

- నారా లోకేశ్
- రాష్ట్ర మంత్రులతో సమావేశమైన నారా లోకేశ్
- స్థానిక ఎన్నికలను వాయిదా వేసే ప్రసక్తి లేదని వెల్లడి
- ఈ ఎన్నికలను వాయిదా వేయించేందుకు వైసీపీ కుట్రలు పన్నుతోందని విమర్శ



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : రాష్ట్ర మంత్రులతో విద్యాశాఖ మంత్రి ఈరోజు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి పార్టీల యంత్రాంగాన్ని సంపూర్ణంగా సన్నద్ధం చేయడం, కొత్త పింఛన్ల పంపిణీ ప్రక్రియతో పాటు శాఖాపరమైన పనితీరుపై ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్టోబర్ నెల నుంచి దశలవారీగా కొత్త పింఛన్లు

2 లో..

## రాష్ట్రంలో ఒక్క ఎకరం కూడా ఎండిపోకూడదు

### ఎల్‌నినో దృష్ట్యా రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలి




ప్రజాభూమి ప్రతినిధి అమరావతి : గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రి మండలి సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు... అనంతరం మంత్రి పార్థసారథి ఎల్నినో అంశంపై మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎల్ నినో ప్రభావాన్ని తగ్గించి ప్రజలకు తాగునీటికి ఇబ్బంది తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఆరుతడి పంటల సాగు వైపు అన్నదాతలు దృష్టిసారించే విధంగా చైతన్యవంతులను చేయాలని ఆదేశించారని వివరించారు. రాష్ట్రంలో ఒక్క ఎకరం కూడా పంట నష్టపోకూడదని,

వివరాలు 2లో..

## చమురు ధరల సెగ..

- మార్కెట్లకు షాక్.. 417 పాయింట్లు పడిపోయిన సెన్సెక్స్
- 23,873 వద్ద ముగిసిన నిఫ్టీ
- చమురు ధరల పెరుగుదలతో ఆందోళనలు
- 1.2 శాతం పెరిగిన స్మాల్‌క్యాప్ సూచీ
- నష్టపోయిన మీడియా, ప్రైవేట్ బ్యాంక్, పీఎస్‌యూ బ్యాంక్ సూచీలు
- రూ.94.48 వద్ద బలపడిన రూపాయి



ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాలతో ముగి శాయి. తొలుత లాభాల్లో సాగిన సూచీలు చివరికి అమ్మకాల ఒత్తిడితో కుప్పకూలాయి. అంతర్జాతీయంగా పెరుగుతున్న ముడి చమురు ధరలు ద్రవ్యోల్బణంపై ఆందోళనలు పెంచడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. బాండ్ ఈల్డ్స్‌లో కదలికలు కూడా వడ్డీ రేట్లు ఎక్కువ కాలం కొనసాగొచ్చనే అంచనాలకు బలం చేకూర్చాయి.

- మిగతా 2లో..

## అక్షర ఆంధ్రకు అద్భుత ఫలితాలు

### రెండేళ్లలో అక్షరాస్యత 72.6 శాతం నుంచి 82.1 శాతానికి పెరుగుదల

- 25 లక్షల మందికి అక్షర జ్ఞానం అందించడం అభినందనీయం
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి అమరావతి : రాష్ట్రంలో ప్రతి పౌరుడికి అక్షర జ్ఞానం అందించాలనే సంకల్పంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో చేపట్టిన అక్షర ఆంధ్రకార్యక్రమం అద్భుత ఫలితాలను సాధిస్తోందని, ప్రతి ఇంటా అక్షరం, ప్రతి చేతిలో జ్ఞానం ప్రతి పౌరుడి జీవితంలో వెలుగు అనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషి ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను సంపూర్ణ అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగా నిలబెట్టడమే తమ ప్రభుత్వ సంకల్పమని మంత్రి రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.



ఒక రాష్ట్ర అభివృద్ధికి భవనాలు, మౌలిక వసతులు మాత్రమే కొలమానం కాదని, సామాన్య పౌరుడి చేతిలో ఉన్న అక్షరమే నిజమైన అభివృద్ధికి కొలమానమని అన్నారు. గత రెండేళ్లలో రాష్ట్ర అక్షరాస్యత రేటు 72.6 శాతం నుంచి 82.1 శాతానికి పెరగడం, జాతీయ సగటు 80.9 శాతాన్ని అధిగమించడం రాష్ట్ర విద్యా రంగంలో సాధించిన గణనీయమైన పురోగతికి నిదర్శనమని పేర్కొన్నారు.

2 పేజీలో..

# కిడ్నీ బాధితుల జీవితాల్లో కొత్త ఆశలు

మొదటి పేజీ తరువాయి

శాతం పనులు పూర్తి చేసుకుని ఆ ప్రాంత ప్రజల నీటి కష్టాలను తీర్చింది.ఎ.కొండూరు తాగునీటి ప్రాజెక్టును కూడా గత ప్రభుత్వం ఆర్భాటం చేసి, కనీసం టెండర్ ప్రక్రియను కూడా మొదలుపెట్టలేదు. ఒక్క పనీ ప్రారంభించలేదు. జల్ జీవన్ మిషన్ కింద చేపట్టిన ప్రాజెక్టు కావడం, గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 2024 మార్చి నాటికి గడువు కూడా ముగియడంతో ఈ ప్రాజెక్టుపై నీలినీడలు కమ్ముకున్నాయి. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ పనులను ముందుకు తీసుకెళ్లారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్‌ను మరో నాలుగేళ్లు పొడిగించగా, రాష్ట్ర ప్రభుత్వం వాటా కూడా తక్షణమే విడుదల చేసి, పనులను యుద్ధప్రాతిపదికన ముందుకు తీసుకువెళ్లింది. కిడ్నీ వ్యాధితో ప్రజలు పడుతున్న అవస్థలను చూసి చలించిన ఉప ముఖ్యమంత్రివర్యులు, నిర్దేశిత గడువులోపు పనులు పూర్తి చేయించారు. ఇబ్రహింపట్నం ఎన్టీపీసీ కాలువ నుంచి కృష్ణా జలాలను స్వీకరించి, అక్కడే శుద్ధి చేసి, 130 కిలోమీటర్ల పైప్‌లైన్, 12 ఓవర్‌హెడ్ ట్యాంకుల సహకారంతో



దాదాపు 75,000 మందికి ఒక్కొక్కరికి రోజుకు 55 లీటర్ల చొప్పున స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నారు.

ఎ.కొండూరు తాగునీటి ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన పవన్ కళ్యాణ్ , గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, రెవెన్యూ, అటవీ, పర్యావరణ, రైల్వే శాఖలతో పాటు నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ, పైప్‌లైన్ నిర్మాణానికి అత్యంత త్వరితగతిన అనుమతులు లభించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లారు.

గతంలో ఎ.కొండూరు మండల పరిధిలోని ప్రజలకు ట్యాంకర్ల సాయంతో తాగునీరు అందించేందుకు ప్రభుత్వం ఏటా రూ. 2.5 కోట్లు ఖర్చు చేయాల్సి వచ్చేది. నేడు పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధతో జల్ జీవన్ మిషన్--అమరజీవి జలధారల రూపంలో తాగునీటి సమస్యకు, తద్వారా కిడ్నీ సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గం లభించినట్టయింది. త్వరలో ఎ.కొండూరు ప్రాంతంలో పర్యటించి తాగునీటి పథకం పనుల నాణ్యతను ఉప ముఖ్యమంత్రి పరిశీలించనున్నారు. అందుకు సంబంధించి షెడ్యూల్ సిద్ధం చేయాలని ఇప్పటికే కార్యాలయ అధికారులకు నిర్దేశం చేశారు.



## ప్రొటోకాల్ ఉల్లంఘనపై సిఎం చంద్రబాబు సీరియస్

నిత్యం ప్రాజెక్టుల వద్దే ఉంటూ, ఎంతో నిరాడంబరతతో పనిచేస్తూ ఫలితాలు సాధిస్తున్నారని చంద్రబాబు కొనియాడారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధిని వేగవంతం చేసేందుకు దుగరాజపట్నం వద్ద షిప్ బిల్డింగ్ యూనిట్ ఏర్పాటవుతోందని చెప్పారు. ఆంధ్ర పాప్‌కార్న్, అరకు కాఫీ ఉత్పత్తులను రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి విస్తృతంగా తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో తీవ్రరూపం దాలుస్తున్న ఎల్‌నినో పరిణామాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. గడిచిన 30 ఏళ్లలో ఎప్పుడూ లేని విధంగా అత్యంత స్వల్ప వర్షపాతం నమోదైందని, ముఖ్యంగా అన్నమయ్య జిల్లాలో 76 శాతం, ప్రకాశం జిల్లాలో 70 శాతం మేర తీవ్ర వర్షపాత లోటు ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులపై ఈరోజే కేంద్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో లేఖ రాయనున్నట్లు వెల్లడించారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఒక్క ఎకరా పంట కూడా ఎండిపోకూడదని, భూగర్భ జలాల ఆధారంగా అవసరమైతే అదనపు బోర్లు వేసేందుకు తక్షణ అనుమతులు ఇవ్వాలని అన్నారు.

## కొండా సురేఖ బర్తరఫ్..

**తెలంగాణ చరిత్రలో సరికొత్త రికార్డు :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ కఠిన నిర్ణయంతో తెలంగాణ రాజకీయాల్లో ఒక అరుదైన రికార్డు నమోదు కాబోతోంది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మంత్రివర్గం నుంచి ఉద్వాసనకు గురైన మూడో మంత్రిగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో తొలి మంత్రిగా కొండా సురేఖ నిలవనున్నారు. అంతేకాకుండా, రాష్ట్రంలో బర్తరఫ్ అయిన తొలి మహిళా మంత్రిగా కూడా కొండా సురేఖ చరిత్రకెక్కనున్నారు.

**గతంలో బర్తరఫ్ అయిన మంత్రులు వీరే :** తెలంగాణ రాష్ట్రం అవతరించిన తర్వాత కేబినెట్ నుంచి మంత్రులను తొలగించడం ఇది మూడోసారి. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత బీఆర్ఎస్ ఫస్ట్ టర్మ్ ప్రభుత్వంలో డాక్టర్ తాటికొండ రాజయ్యను 2015 లో నాటి సీఎం కేసీఆర్ బర్తరఫ్ చేశారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో తొలి ఉప ముఖ్యమంత్రి, వైద్యారోగ్య శాఖ మంత్రిగా ఉన్న రాజయ్యపై అవినీతి ఆరోపణలు రావడంతో ఈ చర్యలు తీసుకున్నారు. అనంతరం బీఆర్ఎస్ రెండో దఫా ప్రభుత్వంలో మే 2021లో ఈటల రాజేందర్‌పై కూడా కేసీఆర్ బర్తరఫ్ చేశారు. వైద్యారోగ్య శాఖ మంత్రిగా ఉండగా ఈటలపై అసైన్డ్ భూముల ఆక్రమణ ఆరోపణలు రావడంతో ఆయనను కూడా కేబినెట్ నుంచి తొలగించారు. అయితే ఇప్పటి వరకు బర్తరఫ్ అయిన ముగ్గురిలో రాజయ్య, ఈటల రాజేందర్ ఇద్దరు వైద్యారోగ్యశాఖ మంత్రులుగా పని చేస్తుండగా చర్యలకు గురికాగా కొండా సురేఖ మాత్రం దేవాదాయ శాఖకు ప్రాతినిధ్యం వహిస్తూ వేటుకు గురయ్యారు.

## చమురు ధరల సెగ..

సెన్సెక్స్ 417.49 పాయింట్లు నష్టపోయి 76,152.86 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 41 పాయింట్లు తగ్గి 23,873.45 వద్ద ముగిసింది.నిఫ్టీకి 24,000 స్థాయి కీలకమైన అడ్డంకిగా ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. దిగువన 23,800 స్థాయి తక్షణ కీలక మద్దతుగా ఉందన్నారు. ఈ స్థాయి కంటే నిఫ్టీ నిర్ణయాత్మకంగా దిగువకు వెళ్తే అమ్మకాలు మరింత పెరిగి 23,600 వరకు సూచీ పడిపోయే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొన్నారు.నిఫ్టీ షేర్లలో బజాజ్ ఆటో, టెక్ మహీంద్రా, ట్రెంట్ ఎక్కువగా నష్టపోయాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 0.37 శాతం పెరగగా.. స్మాల్‌క్యాప్ సూచీ 1.2 శాతం లాభపడింది.రంగాల వారీగా చూస్తే రియల్టీ సూచీ అత్యధికంగా 2 శాతానికి పైగా పడిపోయింది. మీడియా, ప్రైవేట్ బ్యాంక్, పీఎస్‌యూ బ్యాంక్, బ్యాంక్ సూచీలు కూడా నష్టాల్లో ముగిశాయి. ఐటీ, ఆటో, ఎఫ్ఎంసీజీ, హెల్త్‌కేర్ రంగాలు కూడా విస్తృత మార్కెట్‌తో పోలిస్తే వెనుకబడ్డాయి. మరోవైపు రూపాయి కాస్త కోలుకుంది. డాలర్‌తో పోలిస్తే రూ.94.48 వద్ద బలంగా నిలిచింది. డాలర్ లిక్విడిటీ మెరుగుపడటం దీనికి మద్దతుగా నిలిచింది. దాదాపు 127 బిలియన్ డాలర్ల ఎఫ్‌సీఎన్ఆర్ డిపాజిట్లు రూపాయిపై ఒత్తిడిని తగ్గించే బఫర్‌గా పనిచేస్తున్నాయని నిపుణులు తెలిపారు. రూపాయి రూ.94.25-95.00 మధ్య కదిలే అవకాశం ఉందని అంచనా వేశారు.

## పాత ప్రాజెక్టులపై క్రెడిట్ కొట్టే యత్నం

పురుషోత్తపట్నం పంపులు కానీ, పోలవరం ఎడమ ప్రధాన కాలువ కానీ ప్రస్తుత ప్రభుత్వం నిర్మించినవి కావని ఆయన స్పష్టం చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనే పోలవరం ఎడమ కాలువకు సంబంధించి 79 శాతం పనులు పూర్తయ్యాయని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. క్షేత్రస్థాయిలో కొత్తగా ఎటువంటి పనులు చేపట్టకుండా, గతంలో పూర్తయిన ప్రాజెక్టుల ద్వారా లబ్ధి పొందాలని ప్రభుత్వం ఆరాటపడుతోందని జగన్ ఆక్షేపించారు. ప్రజాధనంతో ప్రాజెక్టుల వద్ద ప్రచార కార్యక్రమాలు, పబ్లిసిటీ స్టంట్లు నిర్వహించడం అత్యంత దారుణమని ఆయన పేర్కొన్నారు.



# అక్టోబర్ నెలలోనే స్థానిక ఎన్నికలు, కొత్త పింఛన్లు

అందజేయాలని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. అందిన ప్రతి దరఖాస్తును ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, పారదర్శకంగా అర్హులకు లబ్ధి చేకూర్చాలని మంత్రులకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ఎట్టి పరిస్థితుల్లోనూ వాయిదా వేసే ప్రసక్తే లేదని, అక్టోబర్ నాటికే సమగ్ర ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని లోకేశ్ తేల్చి చెప్పారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న అంశాలను ప్రభుత్వం చట్టబద్ధంగా త్వరితగతిన పరిష్కరిస్తోందని తెలిపారు. మొదట పురపాలక (మున్సిపల్), ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ, చివరగా పంచాయతీ ఎన్నికలు క్రమపద్ధతిలో జరుగుతాయని వెల్లడించారు. స్థానిక ఎన్నికలను వాయిదా వేయించి, కేంద్ర ఫైనాన్స్ కమిషన్ నిధులు నిలిచిపోయేలా చేసి రాష్ట్రానికి నష్టం చేకూర్చాలనే లక్ష్యంతో వైసీపీ ఆడుతున్న 'గొడ్డలి రాజకీయాల' కుయుక్తులు ఎంతమాత్రం సాగవని మండిపడ్డారు. అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థుల భారీ విజయమే లక్ష్యంగా నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. మరోవైపు విద్య, సంక్షేమ, వైద్య శాఖలను లక్ష్యంగా చేసుకుని ప్రత్యర్థులు పన్నుతున్న కుట్రలు, సోషల్ మీడియా ట్రోలింగ్‌ల పట్ల మంత్రులు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని లోకేశ్ హెచ్చరించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తించే, మాట వినని అధికారులపై కఠినంగా వ్యవహరిస్తూ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే, సెప్టెంబర్ 9తో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడిపై అక్రమ కేసులు బనాయించి అన్యాయంగా నిర్బంధించి మూడేళ్లు పూర్తవుతున్న సందర్భంగా... ఆనాటి కక్షసాధింపు చర్యల నుంచి రాష్ట్రం సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించేలా ప్రత్యేక కార్యక్రమానికి రూపకల్పన చేయాలని నిర్ణయించారు. ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే నీటి కొరతను ముందస్తు పొదుపు చర్యలతో అధిగమించాలని మంత్రులకు సూచించారు.



# రాష్ట్రంలో ఒక్క ఎకరం కూడా ఎండిపోకూడదు

ఏ ఒక్క ఎకరంలో పంట కూడా ఎండిపోకూడదని మంత్రులు, అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టం చేశారన్నారు. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదయిందని, ఇప్పటి వరకు 52శాతం తక్కువ వర్షపాతం నమోదైందని మంత్రి పార్థసారథి వివరించారు. దేశంలోనే తక్కువ వర్షపాతం నమోదైన రాష్ట్రాల్లో మన రాష్ట్రం మొదటి రెండు స్థానాల్లో ఉందన్నారు. సాధారణ వర్షపాతం నమోదైతే ఈ పాటికి దాదాపు 90 శాతం భూమి సాగులోకి వచ్చేదని, కాని ఈ ఏడాది ఇప్పటి వరకు కేవలం 60-65 శాతం మాత్రమే సాగులోకి వచ్చిందంటే పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుందని అన్నారు. రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఎల్ నినో ప్రభావాలను రైతులకు వివరిస్తూ, వారికి పంట మార్పిడిపై తగు సూచనలు, సలహాలు అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ఆరుతడి పంటల వైపు రైతన్నలు మొగ్గుచూపేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం ప్రభుత్వం 90వేల కిలోల ఆరుతడి పంటల విత్తనాలను పంపిణీ కోసం సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారన్నారు. విత్తనాల సబ్సిడి కోసం రూ. 90 కోట్ల ఆర్థిక సాయానికి ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారన్నారు. పశు రక్షణలో భాగంగా పశుగ్రాస కొరతను అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. జీ రామ్ జీ భాగస్వామ్యంతో పశుగ్రాస పెంపకం చేపట్టేలా చర్యలు తీసుకోనున్నామన్నారు. అదేవిధంగా ఉద్యానపంటల ను సైతం కోపాడుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఉద్యాన పంటల సాగుకు నీటి సరఫరా ఎంతో అవసరమని, వాటిని కాపాడుకోవడానికి అవసరమైతే జీ రామ్ జీ పనుల ద్వారా సమీప చెరువుల నుండి కాలువలు ద్వారా నీటిని తరలించడం లేదా బిందు సేద్యంపై అవగాహన పెంచి అందుకు అవసరమైన సహకారం అందించాలని ముఖ్యమంత్రి సూచించారన్నారు. జిల్లాల్లో ఉన్న అగ్రికల్చర్ యూనిర్సిటీలు, కాలేజీల అధ్యాపకుల తో రైతులకు తక్కువ నీటి వనరుతో లాభదాయక పంటల సాగుపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. వరి సాగుకు ఎక్కువ పరిమాణంలో సాగునీరు అవసరం ఉంటుందని, కాని ఎల్ నినో ప్రభావంతో సాగు నీరు అందని స్థితి నెలకొందన్న విషయం వరి సాగు రైతులకు స్పష్టంగా వివరించి ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించేలా చర్యలు తీసుకోవడం ద్వారా ఫలితం ఉంటుందన్నారు. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో త్రాగునీటి కష్టాలు తప్పేలా లేవని, రాష్ట్రవ్యాప్తంగా 14,829 హ్యాబిటేషన్లు ఉన్నాయి. నివాస ప్రాంతాల వారీగా ప్రపోజల్స్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని మంత్రి పార్థసారథి తెలిపారు. ప్రజలందరికీ త్రాగునీరు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని వివరించారు. అవకాశం ఉన్న ప్రాంతాల్లో బోర్లు వేయడం లేదా ట్యాంకర్లు ద్వారా త్రాగునీటిని సరఫరా చేయడం వంటి తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే ఇతర రాష్ట్రాల నుండి ట్యాంకర్లు అద్దె ప్రాతిపదికన తీసుకురావాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావాన్ని వివరిస్తూ కేంద్రానికి లేఖలు రాయాలని, కేంద్రానికి ఎప్పటికప్పుడు పరిస్థితిని వివరిస్తూ ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. వాతావరణ ఆధారిత భీమా ను చేయడంలో మన రాష్ట్రం దేశంలోనే 6 వ స్థానంలో ఉందని, కరువు నిధులు ఎక్కువగా రాష్ట్రానికి అందేలా కృషి చేస్తున్నామన్నారు. కేంద్రం, రాష్ట్ర, జీ రామ్ జీ నిధుల అనుసంధానంతో కరువు పరిస్థితులను గట్టేక్కాలే ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. తిరుపతి నుండి ఎన్ఐఈఎల్ఐటీ(నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) సంస్థ తరలించడం లేదని, కొందరు చేస్తున్నదుష్ప్రచారం లో వాస్తవం ఎంతమాత్రం లేదన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ రంగాల్లో మన రాష్ట్రాన్ని మరింత బలోపేతం చేసే దిశగా అమరావతిలో క్వాంటం ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని, మన రాష్ట్రంలో మూడు యూనివర్సిటీల ఏర్పాటుకు అనుమతి లభించిందని మంత్రి వివరించారు.

## అక్షర ఆంధ్ర కు అద్భుత ఫలితాలు

మొదటి పేజీ తరువాయి

అక్షర ఆంధ్ర కార్యక్రమం ద్వారా 11 ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసి, కేవలం రెండేళ్లలోనే 25 లక్షల మందికి అక్షర జ్ఞానం అందించడం అభినందనీయమన్నారు. విద్యా రంగంలో ప్రచారానికి కాకుండా క్షేత్రస్థాయిలో ఫలితాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.

పాఠశాల విద్యలో కూడా అనేక సానుకూల మార్పులు చోటుచేసుకున్నాయని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల హాజరు 98.97 శాతానికి, విద్యార్థుల హాజరు 85.41 శాతానికి పెరగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి వరుసగా మూడు రోజులు పాఠశాలకు గైర్హాజరైతే ఉపాధ్యాయులు తల్లిదండ్రులను సంప్రదించి కౌన్సెలింగ్ ఇచ్చే విధానం విద్యార్థుల డ్రాప్‌అవుట్‌ను తగ్గించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యారంగంలో విస్తృతంగా వినియోగిస్తూ ᳚ూ× ద్వారా ఉపాధ్యాయులకు కృత్రిమ మేధపై శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. ఆటిజం ఉన్న పిల్లల కోసం రాష్ట్రవ్యాప్తంగా 125 ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా సమ్మిళిత విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారని మంత్రి తెలిపారు. 2027 మార్చి నాటికి మరో 25 లక్షల మందిని, సెప్టెంబర్ 2027 నాటికి మరో 27 లక్షల మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం ద్వారా మొత్తం 52 లక్షల మందికి అక్షర జ్ఞానం అందించాలనే లక్ష్యం ఎంతో గొప్పదని అన్నారు.సెప్టెంబర్ 2027 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 100 శాతం సంపూర్ణ అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఇలా సమాజంలోని అన్ని వర్గాలను భాగస్వాములను చేస్తూ



సాగుతున్న ఈ అక్షర ఆంధ్ర అక్షర యజ్ఞం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# టీటీడీ డిప్యూటీ ఈవో లోకనాథం అరెస్ట్

విలువైన అక్రమాస్తులను గుర్తించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. మార్కెట్ విలువ ప్రకారం ఈ ఆస్తుల విలువ ఇంకా చాలా రెట్లు ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇవాళ కూడా తనిఖీలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

**కిలోల కొద్దీ బంగారం.. భారీగా నగదు :** ఏసీబీ అధికారులు తిరుపతి పెద్దకాపు లేఅవుట్‌లోని లోకనాథం ఇంట్లో జరిపిన సోదాల్లో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. బీరువాలో దాచిన 2 కిలోల బంగారు ఆభరణాలు, 6.5 కిలోల వెండి వస్తువులు, రూ.12.50 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు, ఒక జీ౦3 భవనం, మరో జీ౦1 భవనానికి సంబంధించిన కీలక పత్రాలను కూడా అధికారులు గుర్తించారు. లోకనాథం, ఆయన కుమారుడి పేరుతో బ్యాంకుల్లో ఉన్న నాలుగు ఫిక్స్‌డ్ డిపాజిట్లను గుర్తించారు. అయితే, ఆయన పేరుతో ఉన్న బ్యాంక్ లాకర్‌ను తెరిచి చూడగా అందులో ఏమీ లభించలేదు.

**బంధువుల పేర్లతో ఆస్తుల బదలాయింపు :** లోకనాథం తన అక్రమాస్తులను ఎక్కువగా కుటుంబ సభ్యులు, బంధువుల పేర్లతో కూడబెట్టినట్లు ఏసీబీ ప్రాథమిక విచారణలో తేలింది. ఆయన భార్య మంజుల పేరుతో తిరుపతిలోని పెద్దకాపు లేఅవుట్‌లో ఒక ఇల్లు,





గొల్లవానిగుంటలో రెండు ఇంటి స్థలాలు, వడమాలపేట మండలంలో ఒక ప్లాట్ ఉన్నట్లు గుర్తించారు. ఆయన కుమారుడి పేరుతో తిరుపతి శ్రీనివాసనగర్‌లో ఓ ఇంటి స్థలం ఉంది. లోకనాథం భార్య, మరొకరి పేరుతో ఉమ్మడిగా రూ.31.98 లక్షల విలువైన మరో ఆస్తి ఉన్నట్టు తేలింది. సోదాల్లో భాగంగా లోకనాథం బావలు మునికృష్ణ, రమేశ్ ఇళ్లతో పాటు సోదరుడు వేణు ఇంట్లోనూ తనిఖీలు నిర్వహించారు. అక్కడ కూడా నగదు, బంగారంతో పాటు 10 ఎకరాల వ్యవసాయ భూమికి సంబంధించిన పత్రాలు లభ్యమైనట్లు సమాచారం.

**కారుణ్య నియామకంతో ఉద్యోగంలో చేరి..** వాస్తవానికి లోకనాథం 1989 ఫిబ్రవరి 1న కారుణ్య నియామకం కింద టీటీడీలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగంలో చేరారు. అనంతరం పదోన్నతులు పొందుతూ సీనియర్ అసిస్టెంట్, అసిస్టెంట్ ఈవో, డిప్యూటీ ఈవో స్థాయికి ఎదిగారు. ప్రస్తుతం శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవోగా విధులు నిర్వర్తిస్తున్న ఆయన, గతంలో తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలోనూ పనిచేశారు. తిరుమలలోని ఆయన క్వార్టర్స్‌ను ఏసీబీ అధికారులు తమ అధీనంలోకి తీసుకున్నారు. సోదాలు ఇంకా కొనసాగుతుండటంతో అక్రమాస్తుల విలువ మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. శ్రీవారి ఆలయంలో కీలక బాధ్యతల్లో ఉన్న అధికారి ఇంత భారీ అవినీతికి పాల్పడటం తిరుపతిలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యోగా ఎంతో దోహదం

## విద్యార్థులు బాల్యం నుంచే యోగాను అలవర్చుకోవాలి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు సామూహిక యోగా కార్యక్రమంలో పాల్గొన్న మంతెన, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి




ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా ఎంతో దోహద పడుతుందని, ముఖ్యంగా విద్యార్థులు బాల్యం నుంచే యోగాను తమ దైనందిన జీవితంలో భా గంగా చేసుకోవాలని ప్రభుత్వ సలహాదారు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు సూచిం చారు. గురువారం గుడివాడలోని ఎన్టీఆర్ స్టేడి యంలో నిర్వహించిన సామూహిక యోగా కార్య క్ర మంలో డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పాల్గొని యోగా సనాలు వేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యోగా సాధకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొ ని సామూహికంగా యోగా సాధన చేశారు.ఈ సంద ర్భంగా డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు మాట్లాడుతూ.. యోగా సాధన వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత, చక్కటి ఆలోచనా శక్తి, మానసిక ప్రశాంతత పెరుగుతాయని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు.భవిష్యత్ తరాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడంలో యోగాకు కీలక పాత్ర ఉందని పేర్కొన్నారు. బాల్యం నుంచే యోగాను అభ్యసించడం ద్వారా మంచి ఆహారపు అలవాట్లు, సానుకూల ఆలోచనా విధానం, క్రమశిక్షణ అలవడతాయని తెలిపారు. ఇవి విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు, విజయాలు సాధించేందుకు దోహదపడతాయన్నారు.ఆరోగ్యకరమైన ప్రపంచం, ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. యోగా ప్రాధాన్యతను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం యోగా కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత కల్పిస్తోందని తెలిపారు.ఆరోగ్యంగా ఉంటేనే ఆనందం, విజ యాలు..జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆరో గ్యంగా, ఆనందంగా ఉండాలంటే చిన్నత నం నుంచే మంచి అలవాట్లను అలవర్చుకోవాలని, అందులో యోగాకు ప్రత్యేక స్థానం ఉంద న్నారు.ప్రతి రోజూ కొంత సమయం యోగా, ప్రాణాయామం, ధ్యానానికి కేటాయిస్తే శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక చురుకుదనం, ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా తరగతి గదిలో పాఠాలను ఏకాగ్రతతో అర్థం చేసుకుని, అకడమిక్ పనితీరును మెరుగు పరుచుకునే అవకాశం ఉంటుందన్నారు.వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స పొందడం కంటే, వ్యాధులు రాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే 'యో గాంధ్ర' కార్యక్రమాలతో పాటు యోగాను నిత్య జీవితంలో భాగంగా చేసేందుకు 'సంజీవని' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో ప్రభుత్వ సలహాదారు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు చేస్తున్న సేవలను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన అధికారులు, నిర్వాహ కులు, విద్యార్థులు, యోగా సాధకులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపా రు. కార్యక్రమంలో గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ మనోహర్ రావు, యోగా గురువులు వద్రే లీలావతి, యు శ్రీని వాస్, ముదిగొండ శాస్త్రి, తహసిల్దార్ ప్రసాద్, విద్యార్థులు, యోగా సాధకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డుకు ఇరువైపులా ఉన్న చిరు వ్యాపారస్థులకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసులు







ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు ఇన్ చార్జ్ ట్రాఫిక్ డి.సి.పి. డా.కె. తిరుమలేశ్వర రెడ్డి ఐ.పి.ఎస్. సూచనలతో వన్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఏ. ఉమమహేశ్వర రావు వారి వారి సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.ఈ రోజు వన్ టౌన్ గద్ద బొమ్మ సెంటర్ నుండి కాళేశ్వర రావు మార్కెట్, భావ నారాయణ స్ట్రీట్,చిట్టూరి కాంప్లెక్స్ వరకు అక్కడ నుండి బి.ఎస్.ఎన్.ఎల్.రోడ్డు వరకు రోడ్డు ఇరువైపులా పండ్ల మరియు చిరు వ్యాపారిస్థులను పిలిచి అక్కడే కౌన్సిలింగ్ నిర్వహించడం అయినది.మరియు రోడ్డుమీద అడ్డదిడ్డంగా పెట్టి విక్రయి స్తున్న వివిధ రకమైన వస్తువులను తొలగించడం అయినది.ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, పోలీసు వారికి సహకరించి వ్యాపారం నిర్వహించాలని సదురు యజమానులందరి కి కౌన్సిల్ నిర్వహించడమైనది.ఈ యొక్క కార్యక్రమంలో ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ శివరామ కృష్ణ మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి తమ సమస్యను పరిష్కరించే మనసు ను బుద్ధిని ప్రసాదించు స్వామి

### తిరుమలగిరి వెంకన్న స్వామికి ఈనాం బాధితులు వేడుకోలు





జగ్గయ్యపేట, ప్రజాభూమి

"రాష్ట్ర ప్రభుత్వానికి తమ సమస్యను వెంటనే పరిష్కరించే మనస్సును, బుద్ధిని ప్రసాదించు" స్వామి! అంటూ తిరుమలగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ఈనాం బాధితులు వేడుకున్నారు. గురువారం జగ్గయ్యపేట నుంచి పెద్ద ఎత్తున ఈనాం బాధితులు బైక్ ర్యాలీగా వెళ్లి తిరుమలగిరి వెంక టే శ్వర స్వామిని దర్శించుకున్నారు. తొలుత తిరుమలగిరి గిరి ప్రదక్షిణం చేశా రు. పదేళ్లుగా తమ భూములపై ప్రభుత్వం నిషేధం విధించడంతో పడుతున్న ఇబ్బందులను స్వామికి విన్న వించారు. సమస్య ను పరిష్కరిస్తుందనుకుంటున్న ప్రభుత్వం నాన్చివేత ధోరణితో సమస్య జటిలంగా మారిం దని స్వామికి తమ గోడును ఈనం బాధితులు వెళ్ళబోసుకున్నారు. తమ సమస్యను పరిష్కరించే బుద్ధి ని, వివేకాన్ని ప్రభుత్వానికి ప్రసాదించమని వేడుకొన్నారు. అర్చకుల ద్వారా స్వామి వారికి అర్జీని అందజేశారు. అనంతరం ప్రసాదాన్ని స్వీకరించి స్వామికి మరోమారు తమ సమస్యను విన్నవించుకున్నారు.



## సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన ముత్యాలమ్మ అమ్మవారు

జగ్గయ్యపేట, ప్రజాభూమి

శ్రావణ మాస ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో గురువారం అమ్మవారిని చదువుల తల్లి సరస్వతీ దేవిగా అలంకరించారు.జగ్గయ్యపేట శ్రీ ముత్యాలమ్మ వారి వీధిలో వెలసిన గ్రామదేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని శ్రావణ మాస 4 వ గురువారం సందర్భంగా చదువుల తల్లి శ్రీ సరస్వతి అమ్మవారి గా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగాఅమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకొని తమ మొక్కలు చెల్లించుకున్నారు.దేవాలయ కమిటీ గౌరవ సలహాదారుడు యర్రా శ్రీనివాసరావు ప్రెసిడెంట్ అప్పన మణికుమార్ వైస్ ప్రెసిడెంట్ నోముల శివకుమార్ సెక్రటరీ కొత్తా రమేష్ కుమార్ జాయింట్ సెక్రెటరీ కొంకిమళ్ల సురేష్ ట్రెజరర్ అప్పన వెంకట పిచ్చయ్య మరియు కమిటీ సభ్యులు చేడే వెంకట శ్రీరంగం, దేవరశెట్టి నాగ ప్రసాద్, తునికి పాటి నాగ మల్లేశ్వరా చారి, ఆరేపల్లి వెంకటేశ్వర్లు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. అలంకరణ.. దేవస్థానం కుమ్మరి శాలివాహన వంశస్తులు స్తులు నిర్వహించారు.



## విద్యార్థులలో నైతిక విలువలు పెంచుదాం డాక్టర్ వడ్లమూడి జయచంద్ర

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

వేమూరి వెంకటసుబ్బయ్య మరియు కుదరవల్లి సీతారామయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం మచిలీపట్నం 17వ డివిజన్లోని బ్రిగేడ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో 10 వేల రూపాయలు ఖరీదు చేసే నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మన్ వేమూరి వెంకట రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ వైద్యులు డా. వడ్లమూడి జై చంద్ర మాట్లాడుతూ పిల్లలను ప్రాథమిక పాఠశాల దశ నుండి నైతిక విలువలతో పెంచాలని అన్నారు. ఉత్తమ సమాజం కోసం విద్యార్థులు పునాదిరాళ్లని అన్నారు. విద్యార్థులలో విలువలు పెంచడంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సమైక్యంగా కృషి చేయాలని అన్నారు. ట్రస్ట్ కన్వీనర్ వేమూరి వెంకట రమేష్ మాట్లాడుతూ తమ ట్రస్టు ద్వారా మచిలీపట్నం పరిసర ప్రాంతాలలో నిరుపేదల పిల్లలు చదువుకునే పాఠశాలలను గుర్తించి వారికి చేయూతనందిస్తున్నామని తెలియజేశారు. మచిలీపట్నం ద్వారా తమ సంస్థలకు గుర్తింపు వచ్చిందని అందుకు తిరిగి మచిలీపట్నానికి సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ప్రముఖ న్యాయవాది మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకి శెట్టి బాలాజీ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తమ సంపాదనలో కొంత సమాజానికి అందించాలని అన్నారు. విద్యార్థి దశనుండే సేవా తత్పరత నేర్పించాలని సూచించారు. వెలుగు ఫౌండేషన్ అధినేత చందమామ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమకు అందుబాటులో ఉన్న ప్రాంతాలలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, పకృతి పర్యావరణకు కృషి చేయాలని అన్నారు. వెలుగు ఫౌండేషన్ ద్వారా మృతించిన వెంగళ వెంకయ్య క్యాలెండర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాగంటి రమణ, మాటూరి రాజేష్, లంకి శెట్టి హరినాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు. రాబోయే ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని వేమూరి రమేష్ ఉపాధ్యాయులు అందరికీ పెన్నులు పంపిణీ చేశారు.

## బిజెపి నేత అన్నెపాగ శ్రీకాంత్ ను పరామర్శించిన బీజేపీ నాయకులు



జగ్గయ్యపేట, ప్రజాభూమి

భారతీయ జనతా పార్టీ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపాగ శ్రీకాంత్ తండ్రి జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నిపాగ సుందర రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో, గురువారం జగ్గయ్యపేటలోని వారి నివాసానికి బీజేపీ రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు వెళ్లి అన్నే పాగ శ్రీకాంత్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ కార్యక్రమంలోభారతీయ జనతా పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ , రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ , రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి, హెడ్క్వార్టర్స్ ఇన్‌చార్జి ఉప్పలపాటి శ్రీనివాస రాజు , రాష్ట్ర అధికా ర ప్రతినిధి షేక్ బాజీ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మువ్వల సుబ్బయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శులు పిట్టల గోవింద్ , సీనియర్ నాయకులు మన్నె శ్రీనివాస్ , కీసర రాంబాబు , ఎన్టీఆ ర్ జిల్లా సెక్రెటరీ కల్లూరి శ్రీవాణి , జగ్గయ్యపేట టౌన్ జనరల్ సెక్రెటరీ వల్లపునేని గోవిందరావు తదితరనాయకులు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మోర్చా అధ్యక్షులు తదితరులు శ్రీకాంత్ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# కేడర్ కోసం ఏదైనా.. కార్యకర్తకు కష్టం వస్తే ముందుండేది బుద్ధా వెంకన్న!

## "పార్టీ జెండా మోసిన వారికి అండగా నిలవడమే నిజమైన నాయకత్వం.." పరుచూరి ప్రసాద్‌కు బుద్ధా వెంకన్న పరామర్శ"



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ :

కార్యకర్తలే పార్టీకి బలం.. వారి కష్టసుఖాల్లో అండగా నిలవడమే నాయకత్వానికి అసలైన నిర్వచనం అని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బుద్ధా వెంకన్న మరోసారి చాటి చెప్పారు. తెలుగుదేశం పార్టీ కోసం, కార్మికుల సంక్షే మం కోసం సుదీర్ఘకాలంగా అంకితభావంతో పనిచేస్తున్న టీఎన్టీ యూసీ రాష్ట్ర ఉపాధ్య క్షులు, సీనియర్ నాయకులు పరుచూరి ప్రసాద్‌ను బుద్ధా వెంకన్న పరామర్శించారు. ఇటీ వల పరుచూరి ప్రసాద్ కాలికి శస్త్రచికిత్స జరిగిన విషయం తెలుసుకున్న బుద్ధా వెంకన్న ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. శస్త్రచికిత్స వివరాలు, వైద్యులు అందిస్తున్న చికిత్స, ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.ఈ సందర్భంగా బుద్ధా వెంకన్న మాట్లాడుతూ.. పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా నిబద్ధతతో పనిచేసిన పరుచూరి ప్రసాద్ వంటి సీనియర్ కార్యకర్తలు టీడీపీకి విలువైన ఆస్తి అని పేర్కొన్నారు. కార్యకర్తల కష్టం, అంకిత భావం, పోరాటాల వల్లే పార్టీ బలంగా నిలుస్తోందన్నారు."ఎన్నికలప్పుడు మాత్రమే కార్యక ర్త గుర్తొస్తే అది నాయకత్వం కాదు.. కార్యకర్త కష్టంలో ఉన్నప్పుడు అతని ఇంటి గడప తొక్కితేనే అది నిజమైన నాయకత్వం" అని బుద్ధా వెంకన్న పేర్కొన్నారు.పార్టీ కోసం జెండా మోసిన ప్రతి కార్య కర్తకు కష్టకాలంలో అండగా ఉంటామని, కార్యకర్తల సంక్షేమానికి ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు.

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, పార్టీ బలోపేతం కోసం పరుచూరి ప్రసాద్ అందించిన సేవలు మరువలేనివని బుద్ధా వెంకన్న అన్నారు. ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆకాం క్షిం చారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక!పరుచూరి ప్రసాద్‌ను స్వయంగా ఇంటికి వెళ్లి పరామర్శించిన బుద్ధా వెంకన్న.. "కార్యకర్తే ముందు.. పదవి తర్వాత" అనే సందేశాన్ని పార్టీ శ్రేణులకు ఇచ్చా ర ని నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. కార్యకర్తల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలుస్తూ, వారికి భరోసా కల్పిస్తున్న బుద్ధా వెంకన్న తీరుపై టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.పార్టీ కోసం చెమటోడ్చిన కార్యకర్తకు కష్టం వస్తే.. నాయకత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని ఈ పరామర్శ మరింత బలపరిచిందని పార్టీ నాయకులు తెలిపారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

శుక్రవారం 4 సెప్టెంబరు 2026

## చంద్రబాబు దార్శనికతతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి

-ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

విభజిత ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతతో ముందుకు సాగుతున్నారని జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు.భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యంత ధనిక రాష్ట్రంగా నిలపాలన్న లక్ష్యంతో సీఎం పనిచేస్తున్నారని పేర్కొన్నారు.ఏలూరు పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వెలిగొండ ప్రాజెక్టు,పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి నీటిని అనుసంధానం చేసే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. చంద్రబాబు ముందుచూపుతో తీసుకుంటున్న నిర్ణయాలు రైతులకు ప్రయోజనం చేకూరుస్తు న్నాయని తెలిపారు.2014-19 మధ్య రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగిందని,2024లో చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రానికి పెట్టుబడులు,అభివృద్ధి అవకాశాలు పెరుగుతున్నాయని బడేటి చంటి పేర్కొన్నారు.అమరావతి నిర్మాణం, సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో చంద్రబాబు కీలకంగా కృషి చేస్తున్నారని అన్నారు.సమావేశంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు పాల్గొన్నారు.

### విద్యార్థినులకు మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు, ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో ఏలూరు 1 టౌన్, 2 టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో శక్తి టీం సభ్యులు వెన్ని వల్లివారిపేట ఉర్దూ పాఠశాల, అశోక్‌నగర్‌లోని కేపీడీటీ హైస్కూల్‌లో విద్యార్థినులకు మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు, బాలికల రక్షణకు సంబంధించిన నూతన చట్టాలు,మహిళల హక్కులు,వేధింపుల నివారణ,అత్యవసర సమ యంలో పోలీసుల సహాయం పొందే విధానాలపై అవగాహన కల్పించారు.112, మహిళా హెల్ప్‌లైన్ 181, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 సేవల గురించి వివరించారు. అలాగే శక్తి యాప్ ద్వారా అత్యవసర సమయంలో పోలీసుల సహాయం పొందవచ్చని తెలిపారు.బాలికలు ఎటువంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసు లను సంప్రదించాలని అధికారులు సూచించారు.కార్యక్రమంలో పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థినులు,శక్తి టీం సభ్యులు పాల్గొన్నారు.

### మాలేరియా మందుల ఘటనపై బాధితులను పరామర్శించిన యువజన కాంగ్రెస్ నేతలు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

పోలవరం నియోజకవర్గంలోని గోల్లగుప్ప గ్రామంలో మాలేరియా నివారణలో భాగంగా క్లోరోక్విన్ మాత్రలు తీసుకున్న అనంతరం 7 ఏళ్ల గిరిజన బాలిక మాధవి జమున మృతి చెందడం, మరో 53 మంది అస్వస్థతకు గురికావడంపై యువజన కాంగ్రెస్ నాయకులు విచారం వ్యక్తం చేశారు.ఏలూరు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొల్లి రామసూరి రెడ్డి,ఏలూరు సిటీ అధ్యక్షుడు బురదగుంట లెవిన్ క్రిస్టియన్ బాధితులను పరామర్శించి, వారి కుటుంబాలకు ధైర్యం చెప్పారు.పండ్లు, మంచినీరు పంపిణీ చేశారు.మందుల నాణ్యత, మోతాదు,పంపిణీ విధానంపై ప్రభుత్వం సమగ్రంగా,పారదర్శకంగా విచారణ జరిపి,బాధ్యులపై చర్యలు తీసుకోవాలని యువజన కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.మాధవి జమున కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### పలు సమస్యల పై సాగిన సర్వసభ్య సమావేశం




ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

స్థానిక రేకపల్లి ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరం వద్ద మండల పరిషత్ అధ్యక్షురాలు కారం లక్ష్మి అధ్యక్షతన గురువారం జరిగిన సర్వసభ్య సమావేశం పలు సమస్యలపై జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి, ఇకపై జరగవలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమం అనంతరం మండలంలోని అందరు మాజీ సర్పంచులకు వారు గ్రామ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తింపుగా ఘన సన్మానం చేశారు. అదేవిధంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు-2026 సందర్భంగా పోలవరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బెస్ట్ ఎంప్లాయి అవార్డు తీసుకున్న మండలంలోని అధికారులు, సిబ్బందిని కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.పురం మండల జడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. ఇమ్మానియేల్, మండల తహసీల్దార్ వై. సరస్వతి, మండల లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డీజే నిర్వాహకులు ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించాలి


### రాత్రి 10 నుంచి, ఉదయం 06 వరకు బహిరంగ ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు, డీజేలు నిషేధం.

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఏలూరు డీఎస్పీ డి శ్రావణ్ కుమార్ యొక్క ఆదేశాల మేరకు, రానున్న వినాయక చవితి సందర్భంగా ఏలూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా డీజే సౌండ్ సిస్టమ్ బాక్సులు , సౌండ్ ఆపరేటర్ల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ కె. రామకృష్ణ, ఎస్.ఐ. సుధాకర్ సిబ్బందితో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డీజే సౌండ్స్ వల్ల ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు, రోగులకు కలుగుతున్న అనర్థాలు, ఇబ్బందికర పరిస్థితులపై చర్చించారు. రాత్రి సమయాల్లో అధిక శబ్దంతో మోగే డీజేల వల్ల జరిగే నష్టాలను వివరించి, ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని హెచ్చరించారు. సుప్రీంకోర్టు, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం డీజే బాక్సులు , మైకుల ద్వారా అనుమతించబడిన డెసిబెల్స్ మించి శబ్దం ఉపయోగించ పరికరాదని తెలియపరిచారు. రాత్రి సమయాల్లో నిషేధం: రాత్రి 10:00 గంటల నుండి ఉదయం 6:00 గంటల వరకు బహిరంగ ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు, డీజేల వినియోగంపై పూర్తి నిషేధం ఉంటుంది. విద్యార్థులు , రోగుల ఇబ్బందులు: అధిక శబ్దం వల్ల పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, వృద్ధులు ,ఆసుపత్రులలో చికిత్స పొందే రోగులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని అటువంటప్పుడు శబ్ద కాలుష్యం ఆ ప్రాంతాల్లో నిషేధించబడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఏదైనా వేడుకలు, శుభకార్యాలు లేదా ఊరేగింపుల్లో సౌండ్ సిస్టమ్ ఉపయోగించాలంటే స్థానిక పోలీసుల నుండి ముందస్తు అనుమతి పొందడం విధిగా పాటించాలి సూచించారు. బంధనలకు విరుద్ధంగా అనుమతి లేని భారీ డీజే సౌండ్ బాక్సులు, యాంప్లిఫైయర్లు, వాహనాలను సీజ్ చేయడం జరుగుతుంది. నిర్వాహకులపై చట్టపరమైన కేసులు: నిబంధనలను ఉల్లంఘించి పదే పదే శబ్ద కాలుష్యానికి పాల్పడే డీజే నిర్వాహకులు సౌండ్ బాక్సుల యజమానులపై చట్టపరంగా కఠినమైన కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.యువతను పెడదోవ పట్టించే డీజే హోరుకు దూరంగా ఉంటూ, సంప్రదాయ వాయిద్యాలను లేదా మితమైన శబ్దంతో కూడిన సౌండ్ సిస్టమ్స్‌ను ఉపయోగించి వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. రాత్రి సమయాల్లో నిబంధనలు ఉల్లంఘించి ఎక్కడైనా డీజేలు మోగిస్తే తక్షణమే స్పందించేలా ప్రత్యేక పోలీసు బృందాల పర్యవేక్షణ ఉంటుందన్నారు.డీజేల మోత వల్ల ఇబ్బంది కలుగుతుందని డయల్ 112 లేదా స్థానిక పోలీసులకు ప్రజల నుండి ఫిర్యాదు అందగానే తక్షణం చర్యలు తీసుకోవడం.సహకారమే లక్ష్యం: సౌండ్ సిస్టమ్ నిర్వాహకులు చట్టాన్ని గౌరవిస్తూ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసు శాఖతో సత్సంబంధాలు కలిగి ఉండాలని విజ్ఞప్తి చేసిన ఏలూరు 1 టౌన్ పోలీసులు తెలియపరిచారు.

సమాజంలో శాంతిభద్రతల కు విఘాతం కలిగించేలా, ప్రజల ఆరోగ్యానికి హాని చేసేలా ఎవరు వ్యవహరించినా పోలీస్ శాఖ ఉదాసీనంగా ఉండదని, నిర్వాహకులు అందరూ స్వచ్ఛందంగా నిబంధనలు పాటించి సహకరించాలని ఇన్‌స్పెక్టర్ కె.రామకృష్ణ హెచ్చరించారు.



## పెంచిన రొయ్యల మేతల ధరలు వెంటనే తగ్గించాలి

### ఆక్వా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

పెంచిన రొయ్యల మేతల ధరలు వెంటనే తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం ఏలూరు అన్నే భవనంలో ఆక్వా రైతుల సమస్యలు - పెంచిన ఫీడ్ ధరలు అంశంపై నిర్వహించిన సమావేశానికి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఆక్వా ఫీడ్ తయారీ కంపెనీలు వెనామి రొయ్యల మేత ధర కిలోకు రూ.9, టైగర్ రొయ్యల మేత కిలోకు రూ.12 పెంచి వేయడం దారుణమని విమర్శించారు. పెంచిన ఫీడ్ ధరల వలన ఉత్పత్తి ఖర్చులు విపరీతంగా పెరిగి ఆక్వా రైతులు మరింత నష్టాల్లోకి కూరుకుపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలతో వెనామీ ఫీడ్ ధర కిలోకు రూ. 105, టైగర్ రొయ్య మేత ధర కిలోకు రూ.120 ఖర్చు అవుతుందని, కిలో రొయ్యలు ఉత్పత్తికి రూ.300 ఖర్చు అవుతున్నదని, ఉత్పత్తి ఖర్చు కూడా రైతుకు రావడం లేదన్నారు. ఒకవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు, మరోవైపు యుద్ధాలు కారణంగా ఆక్వా రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విద్యుత్ సబ్సిడీ కూడా ఆక్వా రైతులందరికీ పూర్తిగా అందడం లేదన్నారు. ఆక్వా ఫీడ్ తయారీ కంపెనీలు సిండికేట్ గా మారి ఏకపక్షంగా ఫీడ్ ధరలు పెంచుతున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకుని పెంచిన ధరలు తగ్గించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఆక్వా రైతుల వలన వేల కోట్ల రూపాయలు ప్రభుత్వాలకు ఆదాయాలు వస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వాలు ఆక్వా రైతుల సమస్యలను పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. పెంచిన ఫీడ్ ధరలకు వ్యతిరేకంగా ఆక్వా రైతులు చేస్తున్న పోరాటానికి రైతు సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని చెప్పారు. ఆక్వా రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకటకృష్ణారావు, జిల్లా సహాయ కార్యదర్శి కోన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## పలివెలలో 161 మందికి రెండేసి సెంట్ల ఇళ్ల స్థలాలు పంపిణీ

- రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. గురువారం కొత్తపేట మండలం పలివెల గ్రామంలో 161 మంది లబ్ధిదారులకు రెండేసి సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని స్థలాలను చూపించి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సత్యనారాయణ, రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ రెడ్డి అనంతకుమారి, కొత్తపేట మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ పల్లి మంగాదేవి భీమారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తోందన్నారు.

**పలివెల ఇళ్ల పట్టాల పోరాటానికి ఫలితం**

పలివెలలో ఇళ్ల పట్టాల అంశంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన పరిణామాలను ఆయన ప్రస్తావించారు. 2009లో రెండేసి సెంట్ల చొప్పున పట్టాలు ఇచ్చినప్పటికీ, తరువాత వాటిని తగ్గించి సెంటున్నర, సెంటు పావుగా మార్చేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ నాయకులు పోరాటం చేసి జైలుకు వెళ్లడంతో పాటు హైకోర్టును ఆశ్రయించి విజయం సాధించారని తెలిపారు. ఆ పోరాట ఫలితంగానే ఇప్పుడు 161 మంది లబ్ధిదారులకు రెండేసి సెంట్ల స్థలాలను అందజేయడం జరిగిందన్నారు.

**ఇళ్లు నిర్మించుకునే వారికి పూర్తి సహకారం**

ప్రస్తుతం కేటాయించిన స్థలాల్లో ఇళ్లు నిర్మించుకోవాలనుకునే వారికి వెంటనే అనుమతులు మంజూరు చేస్తామని, ఉచితంగా విద్యుత్ సదుపాయం కూడా కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

**సంక్షేమ పథకాల అమలుపై వివరాలు**

కూటమి ప్రభుత్వం పింఛన్లను ఒకేసారి రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచిందని, దివ్యాంగుల పింఛన్లను రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంచినట్లు తెలిపారు. పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. త్వరలో మూడు లక్షల కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నట్లు, ఆడబిడ్డ నిధి అమలుకు కూడా చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించారు. ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రశాంతమైన పాలన అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్పష్టం చేశారు.

## కూటమి ప్రభుత్వంలో మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం

### కొత్తపేట మండలంలో రూ.4.44 కోట్ల బీటీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు భూమిపూజ.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. కొత్తపేట మండలంలోని కొత్తపేట, పలివెల, బిళ్లకుర్రు గ్రామాల్లో సాస్కి నిధులతో రూ.4.44 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఐదు బీటీ రోడ్ల నిర్మాణ పనులకు గురువారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ రెడ్డి అనంతకుమారి, కొత్తపేట మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ పల్లి మంగాదేవి భీమారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలూరి సత్యానందం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన రహదారుల నిర్మాణం ద్వారా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. రోడ్ల నిర్మాణం పూర్తయితే రైతులు, విద్యార్థులు, మహిళలు, వ్యాపారులు సహా అన్ని వర్గాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు.చేపట్టనున్న రోడ్ల పనులు కొత్తపేట: తాళమ్మరావి నుంచి పనసలదొడ్డి వరకు బీటీ రోడ్డు - రూ.50 లక్షలు, పలివెల: పీపీ రోడ్డు నుంచి పెదపేట వరకు బీటీ రోడ్డు - రూ.1.16 కోట్లు, పలివెల: ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి పలివెల మార్కెట్, పంచాయతీ వరకు బీటీ రోడ్డు - రూ.62 లక్షలు, బిళ్లకుర్రు: నక్కవారిపేట నుంచి మసాయిపేట-యెలిశెట్టివారి పాలెం వరకు బీటీ రోడ్డు - రూ.1.40 కోట్లు, బిళ్లకుర్రు: దేగలవారిపాలెం బ్రిడ్జి నుంచి శ్రీరాం నగర్ వరకు బీటీ రోడ్డు - రూ.76 లక్షలు. మొత్తంగా మూడు గ్రామాల్లో రూ.4.44 కోట్లతో అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం కట్టుబడి ఉందని, మండలంలో మరిన్ని అభివృద్ధి పనులు కూడా చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏలూరు జిల్లాలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. తమ వాట్సాప్ డీపీగా “జవీ సార్, మా డబ్బులు మాకివ్వండి” అనే నినాదాన్ని పెట్టుకున్నారు.మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఏలూరు కలెక్టర్ కార్యాలయం, జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయం,నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయాల వద్ద ఉద్యోగులు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఏపీజేఏసీ అమరావతి ఏలూరు జిల్లా చైర్మన్ కే. రమేష్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు. 12వ పీఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించి కనీసం 30 శాతం ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను విడుదల చేయాలని, ఉద్యోగుల బకాయిల చెల్లింపునకు స్పష్టమైన రూట్‌మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈహెచ్ఎస్ కార్డులు ప్రైవేట్ ఆసుపత్రుల్లో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, సీపీఎస్ రద్దు హామీని అమలు చేయాలని కోరారు.కార్యక్రమంలో ఏపీజేఏసీ నాయకులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, పెన్షనర్లు పాల్గొన్నారు.



# రూ.1.09 కోట్ల నిధులతో
# ఇలపకుర్రు, కట్టుపాలెం, దొడ్డిపట్లలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పాలకొల్లు నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత, ప్రజల మనిషి, అపర భగీరథుడు మన మంత్రి నిమ్మల రామానాయుడు అని పలువురు కూటమి నాయకులు తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి నిమ్మల రామానాయుడు చేస్తున్న కృషిలో భాగంగా యలమంచిలి మండలం కట్టు పాలెం, ఇలపకుర్రు, దొడ్డిపట్ల గ్రామాల్లో రూ.1.09 కోట్ల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను కూటమి నాయకులు మంగళవారం ప్రారంభించారు. మంత్రి నిమ్మల రామానాయుడు నిధులు మంజూరు చేయడంతో నిర్మాణం పూర్తయిన ఈ పనులు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. ఇలపకుర్రు గ్రామంలో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు, రూ.19 లక్షలతో గ్రావెల్



రోడ్డు, మరో రూ.20 లక్షలతో సీసీ రోడ్లు, రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కట్టుపాలెంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. దొడ్డిపట్ల గ్రామంలో రూ.15 లక్షలతో సీసీ రోడ్డు, రూ.10 లక్షలతో సీసీ రోడ్డు, మరో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు మంత్రి నిమ్మల రామానాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రహదారులు, కమ్యూనిటీ భవనాలు, ప్రజా అవసరాల మౌలిక వసతుల కోసం భారీగా నిధులు మంజూరు చేస్తున్నారని కొనియాడారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయించడం మంత్రి నిమ్మల ప్రత్యేకత అని పేర్కొన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పాలకొల్లు నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు మామిడిశెట్టి పెద్దిరాజు, బోనం నాని, ఆరిమిల్లి చిన్ని, చేగొండి రవిశంకర్, ఉన్నమట్ల కబర్ది, కడలి గోపాలరావు, పూరిల్ల మనీ, వలవల బాబి, గుబ్బల మోహన్, రుద్రరాజు సత్యనారాయణ రాజు, బాలాజీ, మోహన్, హైటెక్ శ్రీను, జీవరత్నం, కృష్ణ, ప్రసాదు, అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడు మున్సిపాలిటీలో ఓటర్ల జాబితా సిద్ధం

ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నూజివీడు పురపాలక సంఘంలోని 36 వార్డులకు సంబంధించిన ఫొటో ఓటర్ల జాబితాలను సిద్ధం చేసినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఓటర్ల జాబితాలను ప్రజల పరిశీలనార్థం నూజివీడు మున్సిపల్ కార్యాలయం, మండల రెవెన్యూ అధికారి కార్యాలయం, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాల నోటీసు బోర్డుల్లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నూజివీడు మున్సిపాలిటీ ఓటర్ల వివరాల పురుషులు 20,519మహిళలు: 22,427 ఇతరులు 6 మొత్తం ఓటర్లు: 42,952

## ఎస్ఐఆర్ క్లైములుపై అందిన దరఖాస్తులు పరిష్కారానికి శ్రద్ధ చూపాలి

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లాలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)– 2026 లో ముసాయిదా జాబితాలో క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాలపై అందిన దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఎలెక్టోరల్ అధికారి వివేక్ యాదవ్‌కు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)– 2026 ముసాయిదా జాబితాలో అందిన క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల పరిష్కారం, తుది జాబితా తయారీపై గురువారం రాష్ట్ర సచివాలయంలోని ఎన్నికల విభాగ కార్యాలయం నుండి సీఈఓ వివేక్ యాదవ్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఈఓ వివేక్ యాదవ్ మాట్లాడుతూ ప్రత్యేక



ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)– 2026 లో ముసాయిదా జాబితాలో క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాలపై అందిన దరఖాస్తుల కు సంబంధించి అర్జీదారులకు నోటీసులు అందించాలని, నోటీసులు అందుకున్న అర్జీదారుల వద్ద విచారణ చేసి, వారి నుండి వివరాలు తీసుకోవాలన్నారు. వాటిని నిర్దేశించిన సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకొని, తుది జాబితా రూపొందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)– 2026 ముసాయిదా జాబితాలో అందిన క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాలపై అందిన అర్జీలకు సంబంధించి 74086 అర్జీదారులకు నోటీసులు అందించామని, వాటిలో 65, 959 నోటీసులపై క్షేత్రస్థాయిలో అర్జీదారులను కలిసి విచారణ చేసి, వారి నుండి వివరాలు తీసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకున్నామన్నారు. ఫారం –6, 7, 8 లపై అందిన దరఖాస్తులను పరిశీలించి నిర్దేశించిన సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని, అనంతరం తుది జాబితా తయారీకి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలియజేసారు. ఈఆర్ఓ లు, ఏఈఆర్ఓ లు, ప్రభృతులు పాల్గొన్నారు

# విజయవాడ ధర్నా చౌక్‌లో జరుగు మహాధర్నాను జయప్రదం చేయండి

ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు

నూజివీడు డివిజన్ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐసి సిటీయు అనుబంధ అఖిలభారత స్కీమ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పాఠశాల శానిటేషన్ (ఆయాలు) 3 నెలల వేతనాలు, మిడ్డే మిల్ 3 నెలల వేతనాలు, బకాయిలు వెంటనే చెల్లించాలని ధర్నా చేయడం జరిగింది. ఏఐసీసీ టు యు జిల్లా కార్యదర్శి వేముల బక్కయ్య మాట్లాడుతూ 23 సంవత్సరాల పైగా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు సాలీచాలని వేతనాలు, అతి తక్కువ మెనూ చార్జీలతో తీవ్ర ఇబ్బందులకు గురి అగుచున్నారు. నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతున్న పాలకులకు కనీసం ఇసుమంతైన కనికరం లేకుండా పోయింది. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు అమలు చేయడం లేదు. మండలానికి ఒక స్మార్ట్ కిచెన్ సెంటర్ల





ఏర్పాటుచేసి కార్మికుల జీవనోపాధిపై దెబ్బ కొడుతున్నారు. స్మార్ట్ కిచెన్ సెంటర్ల లను వెంటనే రద్దు చేయాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 42 వేల రూపాయల వేతనాలు చెల్లించాలి .నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి. స్కీం వర్కర్లందర్నీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. 5 లక్షలు ఆరోగ్య భీమా వర్తింప చేయాలి. ప్రతినెల 1వ తేదీన జీతం చెల్లించాలి. 12వ నెలలకు జీతం ఇవ్వాలి. గ్రాడ్యుటీ ఇవ్వాలి. నెలకు 2 సెలవులు మంజూరు చేయాలి. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు ఆపాలి. కార్మికుల నియామక పరిధి నుండి పేరెంట్స్ కమిటీలను తొలగించాలి .పరిశ్రమ అనే నిర్వచనం కార్పొరేట్లకు అనుకూలంగా చేసిన సుప్రీంకోర్టు వ్యాఖ్యలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న వినతి పత్రాలు అందించారు. పై సమస్యలు పరిష్కారం కోరుతూ ఏఐసి సిటీయు ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన విజయవాడ ధర్నా చౌక్ లో మహాధర్నా నిర్వహిస్తామని తెలిపారు. కార్మికులు మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఏఐసీసీ టు యు సభ్యులు పల్లెపాము భవాని, మేకల కుమారి స్కీం వర్కర్ల ఫెడరేషన్ అధ్యక్షులు కలపాల రాణి, పాముల దేవ మాత, రంగు పద్మావతి , చించిలి గంగమ్మ, చౌటపల్లి అరుణ, బత్తిన అరుణ కుమారి, పిల్లి లక్ష్మీ,రాణి మేకల రాములమ్మ, జలసూత్రం అనసూర్య, పి కిరణ్ కుమారి జే రాధామణి, బొకిరాల వజ్రం, కే, రాణి, కూరపాటి గంగ,నల్ల పోతు మేరమ్మ, టి సక్కుబాయమ్మ, పత్తిపాటి సారమ్మ,పి రమా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్ట్

## టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు

ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం

రాష్ట్ర ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్టని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి వరకు జలహారతి ఇచ్చి నీటిని విడుదల చేసిన సందర్భంగా గురువారం జంగారెడ్డిగూడెం, సౌభాగ్య థియేటర్ వద్ద టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టిన రామయ్యపేట పైడిపాక నిర్వాసితులను తరలించడానికి ముఖ్య భూమిక పోషించి 120 ఎకరాలను ప్రాజెక్ట్ కోసం ఇచ్చిన మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబును సత్కరించారు. ఈ కార్యక్రమంలో దాసరి శేషు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు జీవనాడి, గొప్ప వరమన్నారు. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసి, నిర్వాసితులకు పరిహారం చెల్లించకుండా అనేక ఇబ్బందులకు గురి చేసిందని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రూ.1800 కోట్లతో ఎడమ కాలువ నిర్మాణం చేశారని వివరిం ఓచారు. రెండు రోజుల క్రితం ఈ కాలువ ద్వారా అనకాపల్లి వరకు నీటిని అందించడం అద్భుతమైన ఆవిష్కరణగా అభివర్ణించారు. రూ. 2500 కోట్లను నిర్వాసితులకు అందించారని అన్నారు. 2027 పుష్కరాల నాటికి ప్రాజెక్టుకు పూర్తి చేసి గ్రావిటీ ద్వారా విశాఖకు కూడా నీరు అందిస్తారని తెలిపారు.



సన్మానం అందుకున్న కరాటం రాంబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశేష కృషి వల్లనే ఇది సాధ్యం అయ్యిందని కొనియాడారు. 2005 లో ప్రాజెక్ట్ నిర్మాణం కోసం పైడిపాక, రామయ్య పేట గ్రామాల ప్రజలను తరలించి ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కృషి చేశామని, 120 ఎకరాలను కూడా ఇచ్చామని చెప్పారు. ఎంతో మంది ముఖ్యమంత్రులు వచ్చి శంకుస్థాపన చేయడం తప్ప పని జరగలేదని, కానీ చంద్రబాబు నాయుడు పోలవరంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అద్భుతంగా పని చేసి దాన్ని పూర్తి చేస్తున్నారని అన్నారు. పోలవరం ప్రాజెక్టు కోసం కృషి చేసిన మా తరానికి పోలవరం నిర్మాణ ఘట్టాలు ఎంతోఆనందం కలిగిస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో జనసేన మండల అధ్యక్షుడు ఆకుల రాకేష్, చింతల నాని, కసుగుర్తి ఉమా తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడులో ఘనంగా హిందూ ధర్మ ప్రచారకుల సమావేశం

### –వైభవంగా నగర సంకీర్తన

ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు

సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవాడ విభాగ్ హిందూ ధర్మ ప్రచారకుల సమావేశం నూజివీడు లో ఘనంగా నిర్వహించారు. హిందూ ధర్మ పరిరక్షణ, సమాజంలో సమరసత భావన పెంపొందించడమే లక్ష్యంగా కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా పట్టణ పురవీధుల్లో భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన నిర్వహించారు. భజ నలు, నామసంకీర్తనలతో నూజివీడు ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. కార్యక్రమంలో ధర్మ ప్రచారకులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.




## ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్‌లో ఆకట్టుకున్న ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు.

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం.

రామచంద్రాపురం పట్టణం ముచ్చుమిల్లిలో ఉన్న ఏబీసీ మోడరన్ ప్రైమరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు గురువారం ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అకాడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారులు చిన్ని కృష్ణ,గోపికల వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. శ్రీకృష్ణుని కీర్తిస్తూ ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు హైలెట్ గా నిలిచాయి. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు మాట్లాడుతూ శ్రీకృష్ణతత్వం విశ్వవ్యాప్తమైనదని, శ్రీకృష్ణ భగవానుడు ప్రపంచానికి అందజేసిన అత్యుత్తమ ఆధ్యాత్మిక గ్రంథం భగవద్గీత అని కొనియాడారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ నేత్ర వైద్యుడు డాక్టర్ శ్రీనివాసరావు చేతులమీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ రమాదేవి మాట్లాడుతూ భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలను, పండుగలను విద్యార్థి దశ నుంచే




పరిచయం చేయాలనే సత్సంకల్పంతో ప్రతి పండుగను వినూత్నంగా తమ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీకృష్ణ పరమాత్ముని బోధనలకు విదేశీయులు సైతం స్ఫూర్తి పొందుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాన్స్ మాస్టారు చెవ్వూరి తులసీరామ్,ఏబిసి ప్రైమరీ స్టాఫ్,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాంటిస్సోరి హైస్కూల్లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

మండల కేంద్రమైన తాళ్లపూడిలోని మాంటిస్సోరి హైస్కూల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు రాధాకృష్ణుల వేషధారణలో సందడి చేశారు. చిన్నారుల ఆకట్టుకునే వేషధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. పాఠశాల కరస్పాండెంట్ వీవీ అనీష్ మాట్లాడుతూ బాల్యదశ నుంచే విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల్లో నైతిక విలువలు, సాంస్కృతిక చైతన్యం పెంపొందించేలా పాఠశాలలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం పిల్లలు ఉట్టి కొట్టి అలరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం



ప్రజాభూమి ప్రతినిధి–చాట్రాయి

సంక్షేమ అభివృద్ధి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల లక్ష్యం అని చనుబండ పీ ఏ సీ ఎస్ చైర్మన్ మోరంపూడి శ్రీనివాస రావు అన్నారు. గురువారం మధ్యాహ్నం ఇటీవల మరణించిన చనుబండ సహకార సంఘం సభ్యుడు, కృష్ణారావు పాలెం గ్రామ వాస్తవ్యుడు నర్సింగు రాఘవులు భార్య జమలమ్మ కు మట్టిఖర్చుల నిమిత్తం సంఘం నుండి రూ:10,000/లు సంఘం చైర్మన్ మోరంపూడి శ్రీనివాస రావు మృతుని ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చనుబండ పీ ఏ సీ ఎస్ పరిధిలోని రైతులకు సకాలంలో అన్ని రకాల ఋణాలు ఇస్తున్నామని, రసాయన ఎరువులు ఇస్తున్నామని చెప్పారు. సంఘం రైతుల శ్రేయస్సు కొరకు నిరంతరం పని చేస్తోందని మోరంపూడి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావుపాలెం మాజీ సర్పంచ్ చిమటబోయిన పుల్లారావు, సంఘం సీ ఈ ఓ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## కాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు




ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పాలకొల్లు యునైటెడ్ కాపు వనిత క్లబ్ ఆధ్వర్యం లో కృష్ణాష్టమి వేడుకలు ఉల్లంపర్రు మాంటిసోరి స్కూల్ నందు ఘనంగా నిర్వహించడం జరిగిం ది. చిన్నారులందరు శ్రీకృష్ణుని వేషధారణలోను రాధమ్మ వేషధారణలో వచ్చి అందరిని అలరిం చారు. ఆ చిన్నారులలో ఉత్తమ వేషధారణలో ఉన్న విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరి గింది. అనంతరం స్కూల్ లో పనిచేస్తున్న ఆయాలకు వనిత క్లబ్ తరపున చీరలు బహూకరిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ దేవరపు కాంచనమాల, ఖఖూజ ట్రైనర్ మద్దాల వాసు, మాంటిసోరిస్ ప్రిన్సిపల్ వసంత లక్ష్మి , సెక్రెటరీ సిద్దిరెడ్డి శైలజ రాణి, ట్రెజరర్ తోట గాయత్రి, రీజనల్ చైర్ పర్సన్ మంగిన అరుణ , వర్ధినిడి సుజాత , మల్లిపూడి లక్ష్మి , అడబాల జ్యోతి , కొత్తపల్లి పద్మ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## వరి దిగుబడికి నీటి యాజమాన్యమే కీలకం

### –మండల వ్యవసాయాధికారి జె. భవాని




ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

వరి పంటలో నీటి యాజమాన్యంపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల వ్యవసాయాధికారి జె. భవాని సూచించారు. అమ్మవారిగూడెం గ్రామంలో గురువారం ఆమె ఆధ్వర్యంలో ఐదో వారం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. వరి పంట పెరిగే ఏ దశలోనైనా నీటి లోపం ఏర్పడితే గింజ దిగుబడి తగ్గే అవకాశం ఉందని తెలిపారు. నీటి కొరత ఉన్నప్పుడు ఆకులు చుట్టుకుపోవడం, మాడిపోవడం, మొక్కలు వాలిపోవడం, ఈనిక ఆలస్యం కావడం, గింజ ఏర్పడకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని వివరించారు. దుబ్బు చేసే దశలో సుమారు ఒక అంగుళం నీరు మాత్రమే ఉంచాలని, చిరుపొట్ట దశలో రెండు అంగుళాల లోతు తగ్గకుండా నీరు ఉండేలా చూడాలని సూచించారు. అలాగే వరి పొలంలో ఆకుల కత్తిరింపు ప్రయోగాన్ని రైతులకు ప్రత్యక్షంగా వివరించారు. 25 శాతం, 50 శాతం మేర ఆకులను కత్తిరించడం వల్ల కొత్త ఆకులు త్వరగా పెరిగే అవకాశం ఉండటంతో పాటు ఆకు చివర ఆశించే పురుగుల ఉధృతి తగ్గుతుందని తెలిపారు. పంటలో పురుగులు కనిపించిన వెంటనే పురుగు మందులు పిచికారీ చేయకుండా, నష్టపరిమితి స్థాయిని దాటినప్పుడు మాత్రమే మందులు వినియోగించాలని రైతులకు సూచించారు. వరి పంట పూర్తయ్యే వరకు ప్రతి వారం పొలంబడి కార్యక్రమం కొనసాగుతుందని, మొత్తం 14 వారాల పాటు జరిగే ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొని వరి పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులను తెలుసుకోవాలని భవాని కోరారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# జల్ జీవన్ మిషన్ కింద త్రాగునీటి సరఫరా పనులను రెండు నెలల్లో వేగవంతంగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

**- : జల్ జీవన్ మిషన్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి త్రాగునీరు అందించాలి**



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం రాప్తాడు నియోజకవర్గంలో త్రాగునీటి సరఫరా కోసం చేపట్టిన జల్ జీవన్ మిషన్ పనులపై ఆర్.డబ్ల్యు.ఎస్ ఎస్ఈ, అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్లతో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాల్లో చేపట్టిన పనుల పురోగతి, ఎంతవరకు పనులు పూర్తయ్యాయి, ఎక్కడెక్కడ పనులు చేపట్టాలి, తదితర అంశాలపై ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి వీలైనంత త్వరగా గ్రామాలకు త్రాగునీరు అందించాలన్నారు. జల జీవన్ పథకం కింద అనంతపురము రూరల్ మండలంలో సాయి పావని కంపెనీ 40 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించగా, ఇప్పటివరకు రూ.18 కోట్ల పనులు చేశారని, అందులో ఇప్పటివరకు 15 కోట్ల 50 లక్షల రూపాయల బిల్స్ ఇచ్చారని, 2 కోట్ల 50 లక్షలు బిల్స్ ఇవ్వాల్సి ఉందన్నారు. ఇందులో ఇంకా 22 కోట్ల రూపాయల పనులు చేయాలన్నారు. ఆత్మకూరు మండలంలో సరస్వతి కంపెనీ 50 కోట్ల 43 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించగా, రూ.38 కోట్ల పనులు చేశారని, వారికి 34 కోట్ల బిల్స్ ఇచ్చారని, ఇంకా 12 కోట్ల 43 లక్షల రూపాయల పనులు చేయాలన్నారు. వారు ఆత్మకూరులో 10 గ్రామాలు, అనంతపురము రూరల్ పరిధిలో 4 గ్రామాలు, రాప్తాడులో 6 గ్రామాలలో పనులు చేస్తున్నారని, 50 శాతం పనులు చేసి మిగిలిన పనులు కాంట్రాక్టర్ పూర్తి చేయలేదన్నారు. సాయి పావని కాంట్రాక్టర్ వారు 31 గ్రామాలలో (కక్కలపల్లి కాలనీ, పాపంపేట, సజ్జల కాలువ, చిన్నంపల్లి, ఆలమూరు, కాటిగానికాలువ, రాచానపల్లి, rా.ఖ.యూనివర్సిటీ చుట్టూ గ్రామాలు వీటితో పాటు 19 గ్రామాలు) పనులు చేస్తున్నారని, ఇందులో 50 శాతం పనులు చేశారని, మిగిలిన పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. త్రాగునీటి సమస్యలు లేకుండా చిన్న చిన్న రిపేర్ ఏమైనా ఉంటే వెంటనే పరిష్కరించి గ్రామాలకు నీటి సరఫరా చేయాలని సూచించారు. పీఏబీఆర్ డ్యాం దగ్గర మెయిన్ పైప్ లైన్ 600 మీటర్లు పెండింగ్ లో ఉందన్నారు. పీఏబీఆర్ డ్యాం దగ్గర ఫిల్టర్ బెడ్స్ పనులు ఇప్పటివరకు మొదలు కాలేదని, డ్యాం దగ్గర క్లియర్ వాటర్ సంపు నుండి ఆత్మకూరుకు పంపింగ్ చేసే మోటర్లు ఇప్పటివరకు ఆర్డర్ పెట్టలేదని, పి.నారాయణపురం మరియు పి.యాలేరు మధ్య హెచ్.ఎన్.ఎస్.ఎస్ కెనాల్ బ్రిడ్జి పనులు పూర్తికాలేదని, 50 శాతం పనులు జరిగాయని, ఆత్మకూరు గ్రామంలో ఓ.హెచ్.ఎస్.ఆర్ ట్యాంక్ పనులు, సంపు పనులు ఇంకా పూర్తి కాలేదని, పంపురూము మరియు మోటర్ల పనులు కూడా పూర్తి కాలేదని, పంపనూరు మరియు చిన్నంపల్లి దగ్గర కట్టాల్సిన మినీ ట్యాంకుల పనులు కూడా పూర్తి కాలేదని, సత్యసాయి కార్మికులు జీతాలు రావట్లేదని, జీతాలు చెల్లించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. త్రాగునీటి సరఫరా పనులు వేగవంతంగా చేపట్టినందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ కింద త్రాగునీటి సరఫరా పనులను రెండు నెలల్లో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ప్రస్తుతం నెలకొన్న ఎల్.నినో విపత్కర పరిస్థితుల్లో జల్ జీవన్ మిషన్ పనులను రెండు నెలలలోగా వేగవంతంగా పూర్తి చేసి 30 గ్రామాలకు త్రాగునీరు అందించాలని ఆదేశించారు. మౌలిక వసతుల పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ప్రధానంగా పంపింగ్ హౌస్ వద్ద 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో పంపింగ్ హౌస్ వద్ద కొత్త సాండ్ ఫిల్టర్లను అమర్చేందుకు చర్యలు చేపట్టాలని, దీనికి సంబంధించిన ఆర్డర్లను వెంటనే పూర్తి చేసి, రాబోయే 2 నెలల్లో పనులను చేపట్టాలనే లక్ష్యంగా పెట్టుకుని పూర్తి చేయాలన్నారు. సబ్‌కాంట్రాక్టర్ ద్వారా కిర్లోస్కర్ కంపెనీ పంప్ సెట్ల కోసం ఆర్డర్ ప్రక్రియ వేగవంతం చేయాలని, రాబోయే 3-4 రోజుల్లో పేమెంట్లు పూర్తి చేసి, అధికారికంగా ఆర్డర్ ఖరారు చేయాలన్నారు. సాండ్ ఫిల్టర్లు, పైప్‌లైన్ల డయామీటర్ పెంపు మరియు ఇతర సాంకేతిక మార్పులకు సంబంధించిన రివైజ్డ్ వర్కింగ్ ఎస్టిమేట్లకు వారంలోగా ఎస్ఈ / సీఈ స్థాయి అధికారుల నుండి ఆమోదం లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కురుగుంట, సిండికేట్ నగర్ పరిధిలోని మిగిలి ఉన్న 350 మీటర్ల చొప్పున పైప్‌లైన్ పనులను నెల రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఇబ్బందులు ఏవైనా ఉంటే స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారుల సమన్వయంతో వెంటనే పరిష్కరించాలన్నారు. తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నందున, పిఏఆర్‌బి డ్యామ్ నుండే మనకు ప్రధాన నీటి సరఫరా ఆధారపడి ఉందన్నారు. ప్రతినెల ఈ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. ప్రజలకు త్రాగునీటి ఎద్దడి కలగకుండా ఈ పనులన్నింటినీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడమే ప్రాథమిక లక్ష్యంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ పనులకు సంబంధించి పీఏబిఆర్ దగ్గర 2.5 ఎకరాల భూమి కావలసి ఉండగా, అందులో 75 సెంట్లు ఇవ్వడం జరగగా, ఇంకా 1.75 ఎకరాలు ఇవ్వాల్సి ఉండగా, వెంటనే త్వరగా ఇవ్వాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. దానితో పాటు ఒడ్డుపల్లి సబ్ స్టేషన్ వెనుకాల పిపిటి కట్టేందుకు 10 సెంట్లు కావలసి ఉండగా వెంటనే ఇవ్వాలని రెవెన్యూ అధికారులని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ కె.శ్రీనివాసులు, రాప్తాడు డిఈ శ్రీధర్, ఏఈలు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## నంద్యాల మెడికల్ కళాశాలలో సీటు కైవసం చేసుకున్న: రాప్తాడు మనుకృష్ణ



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

సాధారణ వ్యవసాయ కుటుంబానికి చెందిన విద్యార్థి పంపు మనుకృష్ణ పట్టుదలనే ఆయుధంగా చేసుకుని, ప్రతిభ చాటి ప్రతిష్టాత్మక నీట్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకు సాధించి, నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ (బ్యాచిలర్ ఆఫ్ మెడిసిన్ అండ్ బ్యాచిలర్ ఆఫ్ సర్జరీ) సీటు కైవసం చేసుకున్నాడు. అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గ మండల కేంద్రం వ్యవసాయ కుటుంబానికి చెందిన పంపు ఇంద్రశేఖర్, జ్యోతి దంపతుల కుమారుడైన పంపు మనుకృష్ణ, చిన్నప్పటి నుంచి ఏకాగ్రతతో చదువుతూ ప్రతి పరీక్షలోనూ విశేషమైన ఉత్తమ ప్రతిభ కనపరిచేవాడు. మనుకృష్ణ 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు రాప్తాడు మండలం చిన్మయనగర్ లోని ఎల్.ఆర్.జి పాఠశాలలో చదివి ప్రాథమిక విద్యను పూర్తి చేసుకున్నాడు. అనంతరం విజయవాడలోని గోశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి 958 మార్కులతో అత్యుత్తమ ఫలితాలు సాధించాడు. ఆపై నీట్ పరీక్షలో 490 మార్కులు సాధించి, బీసీ-బీ కేటగిరీలో 3,196 ర్యాంకును కైవసం చేసుకుని, నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు పొందాడు. సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చి, చిన్నతనం నుంచే చదువుపై ప్రత్యేక శ్రద్ధతో శ్రమించి డాక్టర్ సీటు సాధించడం పట్ల స్థానికులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ మనుకృష్ణకు, అతని తల్లిదండ్రులు ఇంద్రశేఖర్, జ్యోతిలకు అభినందనలు తెలియజేశారు.

## హిందూపురం మున్సిపాలిటీలో 52 వార్డులు

**-1,31,427 మంది ఓటర్లు**

**-మున్సిపల్ ఎన్నికల జాబితాను విడుదల చేసిన కమిషనర్ మల్లికార్జున**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి వార్డుల వారీగా ఓటర్ల జాబితాను గురువారం మున్సిపల్ కార్యాలయంలో ప్రచురించారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఓటర్ల జాబితాను విడుదల చేసి వివరాలను వెల్లడించారు. గతంలో హిందూపురం మున్సిపాలిటీలో 38 వార్డులు ఉండగా, వార్డుల పునర్విభజన అనంతరం ప్రస్తుతం 52 వార్డులకు పెరిగాయి. ఈ 52 వార్డుల పరిధిలో మొత్తం 1,31,427 మంది ఓటర్లు ఉన్నట్లు కమిషనర్ మల్లికార్జున తెలిపారు. వార్డుల పునర్విభజనతో పట్టణ పరిధిలోని వివిధ ప్రాంతాలను కొత్త వార్డులుగా విభజించి ఓటర్ల జాబితాను రూపొందించినట్లు పేర్కొన్నారు. ప్రచురించిన జాబితా ప్రకారం 52 వార్డుల్లో ఓటర్ల సంఖ్యలో వ్యత్యాసాలు ఉన్నాయి. 10వ వార్డు జేవీఎస్ స్ట్రీట్‌లో అత్యధికంగా 3,158 మంది ఓటర్లు ఉండగా, 19వ వార్డు ఆటోనగర్‌లో అత్యల్పంగా 2,125 మంది ఓటర్లు ఉన్నారు. 36వ వార్డు ఆజాద్‌నగర్‌లో 3,110 మంది, 9వ వార్డు అబాద్ పేటలో 3,089 మంది, 42వ వార్డు అహ్మద్‌నగర్‌లో 3,009 మంది ఓటర్లు ఉన్నారు. అదే విధంగా 11వ వార్డు ఆర్‌ఎఫ్ రోడ్‌లో 2,988 మంది, 16వ వార్డు నానెప్పనగర్ డీఆర్ కాలనీలో 2,996 మంది, 17వ వార్డు మోడల్ కాలనీ--1లో 2,938 మంది, 27వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీ--టీచర్స్ కాలనీలో 2,908 మంది, 12వ వార్డు ధర్మపురం, గుడ్డం ఏరియా, శ్రీనివాసనగర్‌లో 2,892 మంది ఓటర్లు ఉన్నట్లు జాబితాలో నమోదైంది. మున్సిపల్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల వివరాలను ప్రచురించి ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచారు. ఓటర్లు తమ పేర్లు, వార్డు వివరాలు, ఓటర్ల జాబితాలో నమోదైన ఇతర వివరాలను పరిశీలించుకోవాలని అధికారులు సూచించారు. జాబితాలో ఏమైనా అభ్యంతరాలు, తప్పులు ఉంటే ఎన్నికల నిబంధనల ప్రకారం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ క్రాంతి కుమార్, టీపీఓ అబ్దుల్ సత్తార్‌తో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పాంచజన్యలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు -కృష్ణుడి వేషధారణలో చిన్నారుల కనువిందు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురంలోని పాంచజన్య పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కులమతాలకు అతీతంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ వేడుకలు ఆహ్లాదకర వాతావరణంలో సాగాయి. పాఠశాల అధ్యక్షులు డాక్టర్ పి.ఎస్. శ్రీనివాసులు, కరస్పాండెంట్ డి.ఎస్. నందకుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎల్‌కేజీ, యూకేజీ, ఒకటి, రెండు తరగతులకు చెందిన చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రంగురంగుల వస్త్రధారణలో చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అలరించాయి. చిన్నారులకు కృష్ణుడు, గోపికల వేషధారణలు వేయించి తల్లిదండ్రులే వారిని పాఠశాలకు తీసుకురావడం వేడుకలకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు డాక్టర్ పి.ఎస్. శ్రీనివాసులు మాట్లాడుతూ, శ్రీకృష్ణ జన్మాష్టమి కేవలం ఒక మతానికి సంబంధించిన పండుగగా కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రజలను ఆకట్టుకునే ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్వదినంగా నిలిచిందన్నారు. శ్రీకృష్ణుడి బాల్య లీలల నుంచి భగవద్గీత బోధనల వరకు ప్రతి అంశం మానవాళికి సన్మార్గాన్ని చూపుతుందని తెలిపారు. కృష్ణం వందే జగద్గురుమ్ అనే భావనను గుర్తు చేస్తూ శ్రీకృష్ణుడు సమస్త జగత్తుకు గురువని, ఆయన బోధనలు ప్రపంచశాంతికి మార్గదర్శకమని పేర్కొన్నారు. మంచిని నేర్చుకోవడం, అలవర్చుకోవడం, ఆచరించడం, అనుసరించడం వంటి విలువలను శ్రీకృష్ణుడి జీవిత విశేషాల నుంచి విద్యార్థులు నేర్చుకోవాలని సూచించారు. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాల్లో అన్ని మతాల పండుగలకు గౌరవం ఇవ్వడం, ప్రజలంతా కలిసి మెలిసి పండుగలను జరుపుకోవడం ప్రత్యేకతగా పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా విద్యార్థులు, తల్లిదండ్రులు జన్మాష్టమి వేడుకల్లో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. పాఠశాలలో ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఐక్యత, సోదరభావం, మానవతా విలువలను పెంపొందించవచ్చన్నారు. జన్మాష్టమి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ఉట్టి కార్యక్రమానికి ఎ.డి. స్మిత, నందిత భరతవాక్యం పలికారు. చిన్నారుల కృష్ణ, గోపికల వేషధారణలు, నృత్య ప్రదర్శనలు, ఉట్టి కార్యక్రమంతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, ఏ.ఓ. భాస్కర్, సూపరింటెండెంట్ విజయాంధ్ర, ఏ.హెచ్.ఎం.లు శశికళ, సతీష్‌కుమార్, షేక్ అబ్దుల్ రజాక్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మొబైల్ రికవరీలో అనంతపురం జిల్లా పోలీసులు మరో ఘనవిజయం



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

మొబైల్ రికవరీలో అనంతపురం జిల్లా పోలీసులు మరో ఘనవిజయం జిల్లా పి జగదీష్ ప్రత్యేక ఫోకస్‌తో 15 వేల మొబైల్ ఫోన్ల రికవరీ మైలు రాయి మీ మొబైల్ -- మీ ఇంటికి" కార్యక్రమం ద్వారా ఈరోజు బాధితుల ఇళ్ల వద్దే అందజేసిన 583 ఫోన్లతో కలిపి ఇప్పటి వరకు 15,004 మొబైల్ ఫోన్లు రికవరీ వీటి విలువ రూ.30.49 కోట్లు జిల్లా ఎస్పీ ఆదేశాలతో రూ. 1.22 కోట్ల విలువ చేసే 583 ఫోన్లను అందజేసిన సి.ఐ లు, ఎస్సైలు, విపిఓ సంతోషంతో కృతజ్ఞతలు తెలియజేసిన బాధిత ప్రజలు జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పోగొట్టు కున్న మొబైల్ ఫోన్లపై ప్రజలు చాట్ బాట్ లేదా సి ఈ ఐ ఆర్ ల ద్వారా వచ్చిన ఫిర్యాదుల మేరకు ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేసి, ఐ ఎం ఈ ఐ ఆధారిత ట్రాకింగ్, టెక్నికల్ పరిశోధన, సైబర్ విభాగం సహకారంతో మొబైల్ ఫోన్లను గుర్తించి తిరిగి స్వాధీనం చేస్తున్నామని ప్రజల ఆస్తి రక్షణ, భద్రత సమకూర్చడం పోలీసుల అత్యున్నత బాధ్యత అన్నారు. ఇటీవల ప్రారంభించిన "మీ మొబైల్ -- మీ ఇంటికి" కార్యక్రమం ప్రజలకు మరింత పారదర్శకంగా, వేగవంతంగా, నమ్మకంగా సేవలను అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సేవ, భద్రత, చట్టవ్యవస్థ పరిరక్షణలో ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలను కొనసాగిస్తామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఇప్పటి వరకు మొత్తం రూ.30.49 కోట్లు విలువైన 15004 మొబైల్ ఫోన్లు అందజేసిన జిల్లా పోలీస్ ప్రజలు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ కోసం 26-06-22 న ప్రత్యేకంగా చాట్‌బాట్ సేవలను ప్రారంభించారు. ఈ సేవలు ప్రారంభం నుంచి జిల్లాలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల స్వాధీనం పంపిణీ వేగవంతమైంది. ముఖ్య విజయాలు దేశంలోని ఇతర 20 రాష్ట్రాల నుంచి 1,203 మొబైల్ ఫోన్లు రికవరీ చేశారు. రాష్ట్రంలోని ఇతర 18 జిల్లాల నుంచి 2,863 మొబైల్ ఫోన్లు రికవరీ చేశారు. రికవరీ చేసిన మొబైల్ ఫోన్ల విలువ రూ.499 నుంచి రూ.1,41,000 వరకు ఉంది. మొబైల్ దొంగతనం కేసులకు సంబంధించి అనంతపురం టౌన్ పోలీస్ స్టేషన్, కళ్యాణదుర్గం అర్బన్ పోలీస్ స్టేషన్, గుంతకల్లు పోలీస్ స్టేషన్‌ల లో నమోదైన కేసుల్లో ముగ్గురు మొబైల్ దొంగలను అరెస్ట్ చేశారు. మొబైల్ ఫోన్లు కొనే సమయంలో ఈ జాగ్రత్తలు పాటించండి. ఆర్టిసి బస్ స్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, ఆసుపత్రులు వంటి ప్రదేశాల్లో తెలియని వ్యక్తుల నుండి మొబైల్ ఫోన్లు కొనుగోలు చేయకండి. బిల్ మరియు బాక్స్ లేకుండా ఉపయోగించిన మొబైల్ ఫోన్లను కొనుగోలు చేయకుండా ఉండండి. ఉపయోగించిన మొబైల్ ఫోన్లు కొనుగోలుచేసే ముందు వాటిలో కార్డ్ స్లాట్లను ఉపయోగించి ఫోన్ పనితీరును చెక్ చేయండి. మొబైల్ షాప్ యజమానులు, తెలియని లేదా అనుమానాస్పద వ్యక్తులు సరైన డాక్యుమెంట్స్ లేకుండా మొబైల్ ఫోన్లు అమ్మేందుకు ప్రయత్నిస్తే, స్థానిక పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వాల అన్నారు.

# కుల వివక్షను తొలగించాలి

**-కులం కాలమ్ తొలగింపు నిర్ణయాన్ని రద్దు చేయాలి -రిజర్వేషన్లు, సామాజిక న్యాయాన్ని పరిరక్షించాలి**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కులం పేరును తొలగించడం ద్వారా సమాజంలో సమానత్వం సాధ్యం కాదని, కుల వివక్షను నిర్మూలించడమే నిజమైన సామాజిక సమానత్వానికి మార్గమని ప్రోగ్రెసివ్ స్టూడెంట్ యూనియన్ (పీఎస్‌యూ) ఆధ్వర్యంలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు పేర్కొన్నారు. విద్యాసంస్థల ప్రవేశ దరఖాస్తుల్లో కుల వివరాలను నమోదు చేసే కాలమ్‌ను తొలగించే నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు, సామాజిక న్యాయం, అట్టడుగు వర్గాల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. పట్టణంలోని ఎన్.జి.ఓ హోమ్ లో గురువారం పీఎస్‌యూ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరంలో విద్యాసంస్థల ప్రవేశ దరఖాస్తుల్లో కుల వివరాల నమోదు కాలమ్‌ను తొలగించే దిశగా తీసుకున్న నిర్ణయంపై సమావేశంలో చర్చించారు. ఈ నిర్ణయం అమలైతే సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. కుల వివరాలను నమోదు చేసే ప్రక్రియను తొలగించడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ, మైనార్టీ తదితర సామాజికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులు రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని నాయకులు పేర్కొన్నారు. విద్యా అవకాశాలతో పాటు ఉద్యోగ నియామకాలు, పదోన్నతులు, వివిధ సంక్షేమ పథకాలు, రుణాలు తదితర ప్రయోజనాల్లోనూ వెనుకబడిన వర్గాల ప్రజలు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. రాజ్యాంగం కల్పించినడ రిజర్వేషన్ హక్కులు సామాజిక అసమానతలను తగ్గించేందుకు ఉద్దేశించినవని, వాటి అమలుకు అవసరమైన సామాజిక సమాచారాన్ని తొలగించడం సరికాదని అన్నారు. కుల వివక్ష, సామాజిక అసమానతలు పూర్తిగా తొలగే వరకు రిజర్వేషన్లను కొనసాగించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కేవలం దరఖాస్తుల్లో కులం పేరును తొలగించినంత మాత్రాన సమాజంలో అసమానతలు తొలగిపోవని వక్తలు అన్నారు. కులం ఆధారంగా కొనసాగుతున్న వివక్ష, సామాజిక అణచివేత, ఆర్థిక అసమానతలను నిర్మూలించేందుకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని కోరారు. దేశంలో సంపద, భూమి, సహజ వనరులు కొద్దిమంది పెట్టుబడిదారులు, బడా భూస్వాములు, పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ శక్తుల వద్ద కేంద్రీకృతమై ఉన్నాయని సమావేశంలో పలువురు పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు సమాన అవకాశాలు, వనరులు అందుబాటులోకి వచ్చినప్పుడే వాస్తవ సమానత్వం సాధ్యమవుతుందన్నారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలకు విద్య, ఉపాధి, ఆర్థిక రంగాల్లో సమాన అవకాశాలు కల్పించడంతో పాటు రాజ్యాంగ హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. ఒక రాష్ట్రంలో ఇలాంటి విధానం ప్రారంభమై దేశవ్యాప్తంగా అమలయ్యే పరిస్థితి వస్తే అట్టడుగు వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం

రౌండ్‌టేబుల్ సమావేశం అనంతరం నాయకులు హిందూపురం తహసీల్దార్ వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం సమర్పించారు. కుల వివరాల నమోదు కాలమ్ తొలగింపుపై తమ అభ్యంతరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. సామాజిక న్యాయాన్ని పరిరక్షించే విధంగా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌పీ జిల్లా కార్యదర్శి ఏ.శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సిద్ధారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమానుల్లా, ఎరుకుల హక్కుల పోరాట సమితి నాయకులు కేవీ శంకరయ్య, దళిత సమైక్య నాయకులు ఎస్.నారాయణ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్, ఏఐఎస్‌బీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఆల్ ఇండియా బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు హరికుమార్, దళిత హక్కుల పోరాట సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.హనుమంతు, ఎమ్మార్పీఎస్ నాయకులు శివశంకర, పీఎస్‌యూ నాయకులు ఎం.నరసింహులు, ఎంకే గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి..

**కుటుంబాన్ని పరామర్శించిన... బొమ్మన శ్రీరాంరెడ్డి**



ప్రజా భూమి శింగనమల

శింగనమల మండలం పెరవలి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త దాసరి నారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర రైతు విభాగ జనరల్ సెక్రెటరీ శ్రీరామ్ రెడ్డి గారు. జెడ్పిటిసి భాస్కర్ రెడ్డి. శింగనమల యూత్ కన్వీనర్ దిద్దుకుంటా భాస్కర్ రెడ్డి కలిసి పెరవలి గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. దాసరి నారాయణ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దాసరి నారాయణ మృతి పార్టీకి తీరనిలోటని పేర్కొంటూ, ఆయన కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పెరవల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు వీర. మాజీ మండల కన్వీన బాలకృష్ణ. మాజీ సర్పంచ్ ఏరి నాగప్ప. మాజీ డీలర్ రామాంజనేయులు. మాజీ డీలర్ వీరాంజనేయులు. బొబ్బిలి పులి తదితరులు పాల్గొన్నారు..

## ఇంటింటా ఓటర్ల జాబితా పరిశీలన అధికారులు వెరిఫికేషన్



ప్రజా భూమి శింగనమల

మండలం లోని నాగలగుండం తండాలో ఓటర్ల జాబితా వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల వివరాలను పరిశీలించి, జాబితాలో పేర్లు, ఇతర వివరాలు సక్రమంగా ఉన్నాయా అనే అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సాయి చరణ్, స్పెషల్ ఆఫీసర్ అక్బర్ వలి, బీఎల్ఏ , ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ నాయక్ గట్టు నాయక్ నాగలగుండం తాండ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో నిర్వహించారు.

ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమయ్య 7

శుక్రవారం 04 సెప్టెంబరు 2026

# కర్తవ్యనిష్ఠకు ప్రతిరూపం- శ్రీకృష్ణ అవతారం !!

ప్రజాభూమి పోరుమామిళ్ల :
భారతీయ ఆధ్యాత్మిక, పురాణ సాహిత్య చరిత్రలో శ్రీకృష్ణ అవతారం అత్యంత విశిష్టమైనది, పరిపూర్ణమైనది. సమాజంలో అధర్మం పెరిగిపోయినప్పుడల్లా ధర్మాన్ని పరిరక్షించడానికి, మానవాళికి జ్ఞానమార్గాన్ని చూపించడానికి పరమాత్మ శ్రీకృష్ణుడిగా అవతరించాడని శ్రీమద్భగవద్గీత స్పష్టం చేస్తోంది. ఆయన జీవితం బాల్య లీలల నుంచి ధర్మస్థాపన వరకు సమగ్ర మానవ జీవన విధానానికి ఆదర్శంగా నిలుస్తుంది.

అవతరణ -- బాల్య లీలలు

దుష్టుడైన కంసుని అరాచకాలను అంతమొందించడానికి మహావిష్ణువు శ్రావణ బహుళ అష్టమి, రోహిణీ నక్షత్ర యుక్త పుణ్యఘడియల్లో దేవకీ వసుదేవులకు చెరసాలలో జన్మించాడు. జన్మించిన వెంటనే తండ్రి వసుదేవుని ద్వారా గోకులానికి చేరి, నందయశోదల వాత్సల్యంలో పెరిగాడు. బాలకృష్ణుని చిలిపి చేష్టలు, వెన్న దొంగతనాలు, గోపబాలురతో సఖ్యత, గోపికల అమాయక భక్తికి ఆధారాంశాలుగా నిలిచాయి. ఇవి కేవలం లీలలు మాత్రమే కావు; పరమాత్మపై ఉండాల్సిన నిశ్చలమైన ప్రేమకు, భక్తితత్వానికి ప్రాణస్వరూపాలు.

ధర్మసంస్థాపన -- భగవద్గీతా బోధన

శ్రీకృష్ణుని అవతారంలో అత్యంత కీలకమైనది ధర్మసంస్థాపన. కంసుడు, శిశుపాలుడు వంటి





అధార్మికులను సంహరించి లోకకల్యాణానికి బాటలువేశాడు. కురుక్షేత్ర సంగ్రామంలో ధర్మపక్షాన నిలిచి, విషాదంలో మునిగిన అర్జునునికి మార్గదర్శకుడిగా మారి భగవద్గీతను అమృతవాణిగా అందించాడు. "ఫలాపేక్ష లేకుండా కర్తవ్యాన్ని నిర్వహించాలి'' అనే నిష్కామ కర్మయోగాన్ని, ఆత్మతత్వాన్ని, భక్తి-జ్ఞాన మార్గాలను మానవాళికి దిశా నిర్దేశం చేశాడు.

జగద్గురువుగా శ్రీకృష్ణుడు

శ్రీకృష్ణుడు కేవలం రణరంగంలో వీరుడే కాదు; అద్భుత సమయస్ఫూర్తి, చతుర రాజనీతి, నిష్కల్మష మైత్రి, అపార కరుణ, వివేకం కలబోసిన ఆదర్శమూర్తి. పరిస్థితులకు అనుగుణంగా ధర్మబద్ధమైన నిర్ణయాలు తీసుకుంటూ విజయాన్ని చేకూర్చిన విధానం ఆయనను 'జగద్గురువు'గా నిలబెట్టింది.

నిజమైన కృష్ణారాధన

శ్రీకృష్ణ జన్మాష్టమి వేళ ఆ భగవానుని పూజించడమే కాక, ఆయన అందించిన జీవన సందేశాన్ని స్మరించుకోవడం ముఖ్యం. మన నిత్య జీవితంలో ధర్మం, ప్రేమ, కర్తవ్యనిష్ఠ, సత్యం, మానవతా విలువలను ఆచరించడమే శ్రీకృష్ణునికి మనం ఇచ్చే నిజమైన నివాళి. యుగాలు మారినా శ్రీకృష్ణుని బోధనలు నిత్యనూతనంగా మానవాళికి వెలుగుబాట చూపిస్తూనే ఉంటాయి.

**వ్యాసకర్త :బొల్లు. రామమోహన్, రచయిత, పోరుమామిళ్ల.**

# మట్టి వినాయకుడినే పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం

## ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలపై నిషేధం - ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆదేశాలు



ప్రజాభూమి, పులివెందుల
ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆదేశాల మేరకు పులివెందుల పురపాలక సంఘం పరిధిలో వినాయక చవితి, దుర్గాష్టమి పండుగలకు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ( పిఓపి )తో తయారు చేసిన విగ్రహాలను, పర్యావరణానికి హానికర పదార్థాలతో తయారు చేసిన విగ్రహాలను నిషేధించారని, మట్టి విగ్రహాలనే వాడాలని ఆర్టీఓ. చిన్నయ్య,మున్సిపల్ కమిషనర్ తమరు ప్రజలను కోరారు.పులివెందులలో విగ్రహాలు ఏర్పాటు చేసే ఉత్సవ కమిటీలు తప్పనిసరిగా మట్టి తో, సహజ పదార్థాలతో తయారు చేసిన పర్యావరణహిత విగ్రహాలను మాత్రమే వినియోగించాలని సూచించారు.అలాగే పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అయిన ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు, స్పూన్లను వినియోగించరాదని, వాటికి బదులుగా పేపర్ / బయోడిగ్రేడబుల్ గ్లాసులు, ప్లేట్లు వాడాలని తెలిపారు.పూజలో వచ్చే పూలు, ఆకులు లాంటి తడి చెత్తను ఒకచోట, కాగితం లాంటి పొడి చెత్తను మరోచోట వేర్వేరుగా సేకరించాలని, మండపాలు, నిమజ్జన ప్రాంతాల్లో చెత్తను బహిరంగంగా వేయరాదని, ప్లాస్టిక్ వ్యర్థాలను నీటిలో వేయరాదని సూచించారు. నిమజ్జనం తర్వాత వచ్చే విగ్రహ అవశేషాలను మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి అప్పగించాలన్నారు.

# అఖిలభారత మానవహక్కుల పరిరక్షణ సంస్థ 7వ వార్షికోత్సవం - దివ్యాంగులకు అన్నదానం



ప్రజాభూమి, పులివెందుల
అఖిలభారత మానవహక్కుల పరిరక్షణ సంస్థ 7వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పులివెందులలో దివ్యాంగులకు మాంసాహార పౌష్టికాహారం (బిర్యానీ) పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో, అలాగే చిన్నప్ప రూముల రోడ్డులోని భవిత స్కూల్ మానసిక దివ్యాంగుల పిల్లలకు ఈ కార్యక్రమం నిర్వహించారు.సంస్థ జాతీయ డైరెక్టర్ షేక్ మహబూబ్ పీరా ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి దివ్యాంగులకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దివ్యాంగుల హక్కులు కూడా మానవ హక్కులేనని, అణగారిన వర్గాలు, దళితులు, మహిళలు, దివ్యాంగుల పక్షాన రాజీలేని పోరాటం చేస్తామన్నారు. ముఖ్యంగా రీ-వెరిఫికేషన్ పేరుతో అర్హులైన దివ్యాంగుల పెన్షన్లు, సదరం సర్టిఫికెట్లు రద్దు చేస్తే సహించబోమని హెచ్చరించారు.కార్యక్రమంలో ఏపీ కౌన్సిల్ చైర్మన్ మహమ్మద్ అక్రమ్, వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డా. రఘునాథరెడ్డి, జిల్లా అధ్యక్షులు మహమ్మద్ నాసిర్, పులివెందుల శాఖ అధ్యక్షులు భాష, రాజా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నేడు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**- శ్రీకృష్ణ అవతారంలో స్వామివారి దర్శనం.. ప్రత్యేక పూజలు, ఉట్టి కొట్టే కార్యక్రమం**



ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక పట్టణంలోని కడప రోడ్డులో ఉన్న శ్రీ వృషభాలేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నేడు శుక్రవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ పాలకమండలి చైర్మన్ పి. వెంకట రమణ, కార్యనిర్వాహణాధికారి కె. సుభాష్ తెలిపారు. వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను వారి పర్యవేక్షణలో పూర్తి చేశారు. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారు శ్రీకృష్ణ అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. సాయంత్రం 4 గంటల నుంచి ఆలయ అర్చకులు హరి ప్రవీణ్, తిరుమల వేణుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, ఆరాధనా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించనున్నారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో సాంప్రదాయబద్ధంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని ఆలయ పాలకమండలి చైర్మన్ పి. వెంకట రమణ, ఈఓ సుభాష్ లు కోరారు.

# గ్రామ సమస్యల పరిష్కారమే లక్ష్యం..

## గ్రామ సభలో తాసిల్దార్ శేషారెడ్డి



మండల పరిధి ఆకులేడు గ్రామంలో గ్రామ సభ కార్యక్రమం లో గ్రామ ప్రజలతో మమేకమైన తాసిల్దార్ సమస్యలను అడిగి తెలుసుకున్నరూ గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో తాసిల్దార్ శేషారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు.
ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. రెవెన్యూ సంబంధిత సమస్యలతో పాటు గ్రామంలో ఉన్న ఇతర ప్రజా సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ శేషారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ మండల సర్వేయర్ మరియు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వీఆర్వో గ్రామ సర్వేర్ పంచాయతీ సెక్రటరీ స్వర్ణ గ్రామం సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ప్రవేశాలు


## - బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభం

## - ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ



ప్రజాభూమి, వేంపల్లె
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వేంపల్లె స్టడీ సెంటర్లో 2026-27 విద్యా సంవత్సరానికి బీఏ, బీకాం, బీఎస్సీ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభమైనట్లు స్థానిక పట్టణంలోని వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఉషశ్రీ మాట్లాడుతూ ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ లేదా మూడేళ్ల డిప్లొమా పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని, వయోపరిమితి లేదని తెలిపారు. బీఏలో హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, పొలిటిక్స్, సోషియాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్; బీఎస్సీలో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్, బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ; బీకాంలో కంప్యూటర్ అప్లికేషన్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఆసక్తి గల విద్యార్థులు, ఉద్యోగస్థులు, గృహిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రవేశాలకు సెప్టెంబర్ 15 చివరి తేదీ అని తెలిపారు. మరిన్ని వివరాలకు 94945 54324, 94940 81882 నంబర్లలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

# హోలీ రోసరి పాఠశాలలో ముందస్తుగా ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



ప్రజాభూమి పోరుమామిళ్ల 3 :
వైఎస్ఆర్ కడప జిల్లా పోరుమామిళ్ల మండల కేంద్రంలోని ప్రముఖ విద్యాసంస్థ 'హోలీ రోసరి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్'లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ముందస్తుగా అత్యంత వైభవంగా, కన్నులపండువగా నిర్వహించారు. నిజానికి మరుసటి రోజు పండుగ కావడంతో ఆ రోజు పాఠశాలకు ప్రభుత్వ హాలిడే (సెలవు) ఉన్నందున, విద్యార్థులందరూ కలిసి పండుగను ఆనందించేలా ఒక రోజు ముందే ఈ సంబరాలను ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ సునీల్ ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.
చిన్నారుల రాధాకృష్ణుల వేషధారణలు: ఈ సందర్భంగా పాఠశాల చిన్నారి విద్యార్థిని, విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలతో అలరించారు. సాంప్రదాయ దుస్తుల ధరించి, తలపై నెమలి పించాలు, చేతిలో పిల్లనగ్రోవులతో చిరునవ్వులు చిందిస్తున్న చిన్నారుల రూపాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సంస్కృతిని చాటిచెప్పేలా వేడుకలు: కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ సునీల్ మాట్లాడుతూ.. చదువుతో పాటు విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలపై గౌరవాన్ని, భక్తిభావాన్ని పెంపొందించడానికే ఇలాంటి పండుగలను పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పండుగ రోజు సెలవు ఉన్నప్పటికీ, విద్యార్థులలో పండుగ వాతావరణం మిస్ కాకూడదనే ఉద్దేశంతోనే ఈ ముందస్తు వేడుకలు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. చిన్నారులందరికీ ఆయన ముందస్తు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు.
అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, కృష్ణుడి భక్తి గీతాలకు చేసిన నృత్యాలు వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల మరియు సిబ్బంది పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలపై విచారణ జరపాలి

**ఆల్ ఇండియా స్టూడెంట్స్ పవర్ అధ్యక్షుడు దినేష్ కుమార్**



ప్రజాభూమి, పులివెందుల
ఏపీ డీఎస్సీలో అక్రమాలు జరిగాయని, స్పోర్ట్స్ కోటాలో ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన వారిపై విచారణ జరపాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ పవర్ జిల్లా అధ్యక్షుడు దినేష్ కుమార్ డిమాండ్ చేశారు.కర్నూలు జిల్లాలో బెట్ ఫ్లాక్ఫై కాకుండానే ప్రభాకర్ అనే వ్యక్తి ఎస్జీటీ ఉద్యోగం పొందడంపై ఫిర్యాదులు వచ్చాయని, కడప జిల్లాలోనూ ఇలాంటివి జరిగి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి అర్హులకు ఉద్యోగాలు ఇవ్వాలని, లేకుంటే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

# శ్రీ చైతన్య హైస్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

## - రాధాకృష్ణుల వేషధారణలో విద్యార్థుల సందడి

## - కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం ముందస్తుగా ఘనంగా నిర్వహించామని పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాధాకృష్ణుల వేషధారణలో పాల్గొని సందడి చేశారు. శ్రీకృష్ణుడి బాల్య లీలలు, భక్తి, ధర్మ సందేశాలను ప్రతిబింబించేలా నృత్యాలు, నాటికలు, ప్రసంగాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా సంప్రదాయబద్ధంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బి. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణుడి జీవితం ధైర్యం, ధర్మం, కర్తవ్యనిష్ఠ, సత్య మార్గంలో నడిచేందుకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు. విద్యార్థులు పండుగల ప్రాముఖ్యతను తెలుసుకోవడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలని సూచించారు. ఉపాధ్యాయులు శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టతను, శ్రీకృష్ణుడి బోధనలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల నృత్యాలు, నాటికలు, ప్రసంగాలు, ఉట్టి కొట్టే కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు-సీఐ వెంకటేశ్వర్లు



సిద్ధవటం, ప్రజాభూమి: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజలు శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం సిద్ధవటం పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని, గొడవలు, వివాదాలు, అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లోకి అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా వచ్చినా, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సిద్ధవటం ఎస్ఐ హరిక పాల్గొన్నారు.

# కాలువలో గ్రావెల్.. డ్రైనేజీకి అంతరాయం

## మాధవరం-1లో పారిశుధ్య సమస్యపై గ్రామస్తుల ఆందోళన



సిద్ధవటం, ప్రజాభూమి : మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలో కడప--చెన్నై జాతీయ రహదారి పక్కన ఉన్న కాలువలో కొంతమంది దుకాణదారులు, గృహ యజమానులు గ్రావెల్ పోయడంతో మురుగునీటిపారుదలకు అంతరాయం ఏర్పడింది. కాలువలో గ్రావెల్ పేరుకుపోవడంతో మురుగునీరు నిలిచిపోయి పరిసర ప్రాంతాల్లో దుర్వాసన వెదజల్లుతోంది. కాలువలో నీరు నిల్వ ఉండటంతో దోమల వృద్ధి చెందే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురిస్తే పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారే ప్రమాదం ఉందన్నారు. సంబంధిత అధికారులు వెంటనే కాలువను పరిశీలించి, అందులో వేసిన గ్రావెల్‌ను తొలగించి మురుగునీరు సజావుగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఉపాధి హామీ పథకం ద్వారా పొలాలకు రోడ్లు వేయించాలి

**- పంట ఉత్పత్తుల మార్కెటింగ్‌కు రవాణా సౌకర్యం లేక రైతుల అవస్థలు బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్**



ప్రజాభూమి, వేంపల్లె
మండలంలోని బక్కన్నగారిపల్లె గ్రామంలో వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు రహదారి సౌకర్యం కల్పించాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్ కోరారు. ఈ మేరకు బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు రామచంద్రా రెడ్డి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్‌తో కలిసి పుష్పలత నాయక్ బక్కన్నగారిపల్లెలోని వ్యవసాయ పొలాలకు వెళ్లే దారులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన తండా రైతులు సాగు చేసుకుంటున్న వ్యవసాయ పొలాలకు సరైన రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతులు పండించిన పంట ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించేందుకు రవాణా సౌకర్యం లేక అవస్థలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వర్షం కురిసిన సమయంలో పొలాలకు వెళ్లేందుకు వీలు లేని పరిస్థితి నెలకొంటోందన్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితులను పరిశీలించాలని, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ పొలాలకు తక్షణం రహదారి సౌకర్యం కల్పించాలని పుష్పలత నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవియాదవ్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి యోగా పోటీలకు కడప జిల్లా క్రీడాకారుల ఎంపిక

## - రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ



ప్రజాభూమి, వేంపల్లె
విశాఖపట్నం ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఆగస్టు 29, 30 తేదీల్లో నిర్వహించిన 51వ ఆంధ్రప్రదేశ్ యోగా స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్-- 2026లో కడప జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబరిచినట్లు జిల్లా సెక్రటరీ తేజ తెలిపారు. 21--25 సంవత్సరాల మహిళల విభాగంలో ప్రొద్దుటూరుకు చెందిన బి. కృష్ణవేణి నాలుగో స్థానంలో నిలిచి కన్సోలేషన్ పతకంతో పాటు ప్రశంసాపత్రం సాధించారు. 45 సంవత్సరాలు పైబడిన పురుషుల విభాగంలో కడపకు చెందిన ఎల్. శ్రీరాములు రెడ్డి నాలుగో స్థానంలో నిలిచి కన్సోలేషన్ పతకం, ప్రశంసాపత్రం అందుకున్నారు. వీరిద్దరూ ఈ నెల 29న బీహార్ రాష్ట్రం పాట్నాలో నిర్వహించనున్న జాతీయస్థాయి యోగా స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ అర్హత సాధించినట్లు జిల్లా సెక్రటరీ తేజ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మారం శ్రీకాంత్ రెడ్డి తన నివాసంలో క్రీడాకారులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రాచవేటి మారన్న, ఈసీ సభ్యులు రాజు, శ్రీరామ్ రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు అలవాటుతో భవిష్యత్తు నాశనం - నేత్రదానంతో మరో జీవికి చూపు

## సీఐ పురుషోత్తం రాజు, డీఈఈ జగదీశ్వర్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల
మత్తు పదార్థాలకు బానిసై ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పులివెందుల సీఐ పురుషోత్తం రాజు యువతకు సూచించారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా సాయి చైతన్య జూనియర్ డిగ్రీ కళాశాలలో డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలు వ్యక్తిగత జీవితాన్నే కాకుండా కుటుంబాన్ని, సమాజాన్ని నాశనం చేస్తాయని, విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆర్‌డబ్ల్యూ డీఈఈ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, మరణం తర్వాత కూడా ఈ ప్రపంచాన్ని చూడాలంటే నేత్రదానం ఒక్కటే మార్గమని, ఒకరి దానంతో ఇద్దరికి చూపు వస్తుందని అన్నారు.సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ, 2022లో పులివెందులలో ప్రారంభమైన నేత్ర సేకరణ కేంద్రం ద్వారా ఇప్పటివరకు అనేక నేత్రాలు సేకరించి అంధులకు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ మునీశ్వరయ్య, నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

శుక్రవారం 04 సెప్టెంబరు 2026


# కరువు జిల్లాలను గుర్తించాలి - కంకణాల ఆంజనేయులు

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

ఎల్నినో ప్రభావంతో రాష్ట్రంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, కేంద్రం కరువు జిల్లాలను గుర్తించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి కంకణాల ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. స్థానిక సుందరయ్య భవన్లో గురువారం వ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లా కమిటీ సమావేశం నలుగూరి రమణయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా కంకణాల ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ..ఎల్నినో ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా25 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ సాగు జరగలేదన్నారు. రానున్న రబీలో కూడా ఆశాజనక పరిస్థితులు దారిదాపుల్లో కానరావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పనుల్లేక వ్యవసాయ కూలీలు వలస బాట పడుతున్నారని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం




స్పందించి కరువు బృందాలను పంపి రైతులను ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా వ్యవసాయ కూలీలకు రెండు నెలల పాటు కరువు భత్యం రూ. 10 వేలు ఇవ్వాలనీ, నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ వథకాలను అమలు చేస్తున్నట్లు ప్రకటించి రెండు న్నరేళ్ల దాటినా కూడా అన్ని హామీలను అమలు పరచలేదని తెలిపారు. ముఖ్యంగా ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి ఊసేలేద న్నారు. కేవలం పింఛన్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి సూపర్ సిక్స్ పథకాలు సూపర్ సక్సెస్ అని ప్రచారం చేసుకోవడం దారుణం అన్నారు. సామాజిక శంఖారావం పేరుతో తిరుపతి జిల్లాలో చేసిన సర్వేలో అనేక సమస్యలు వెల్లడైనట్లు ఆయన తెలిపారు. దళితులకు ఇప్పటికీ ఆలయ ప్రవేశం కల్పించక పోవడం దారుణం అన్నారు. సత్యవేడు, శ్రీకాళహస్తి, వెంకటగిరి, పుత్తూరు ప్రాంతాలలో దళితులు గిరిజనులు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని నివాసం ఉన్నప్పటికీ ఇంటి పట్టాలు ఇవ్వడం లేదని జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ తెలిపారు. వెత్తల తడుకు, కుక్కం బాకం, కలపాడు, పెట్లూరు, గొట్టికాడు, గోపాల కృష్ణాపురం గ్రామాలలో దళితుల గిరిజనులు వందలాది ఎకరాలను అనుభవిస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టాలు ఇవ్వకుండా వేధిస్తున్నారని మండిపడ్డారు. పారిశ్రామికవేత్తలకు మాత్రం క్షణాల పైన భూసేకరణ చేసి భూములు అప్పగిస్తున్నారని పేదలకు మాత్రం పట్టాలు ఇవ్వడానికి మేనమేషాలు లెక్కిస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే అధికారులు స్పందించి ఇళ్ల స్థలాలు, సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజగోపాల్, వరలక్ష్మి, కృష్ణయ్య, ఎల్లయ్య , శంకరయ్య, తిరుపాలు, ముని శంకర్, వెంకటగిరి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాల నిర్వాహకులకు పోలీసుల హెచ్చరికలు !



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట డిఎస్పి ఆధ్వర్యంలో ప్రైవేటు ఫంక్షన్ హాల్లో అర్బన్ సీఐ జయచంద్ర, ఎస్సై శ్రీనివాస్ వినాయక మండపాల నిర్వహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు వినాయక మండపాల నిర్వాహకులతో మాట్లాడుతూ ఆన్లైన్లోనే ఉచిత అనుమతులు.. క్యూఆర్ కోడ్తో ఎన్ఓసీ డీజేలు, అసభ్య ప్రదర్శనలకు అనుమతి లేదు.. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి డీఎస్పీ వైశ్రీనివాసరావు అన్నారు. వినాయక చవితి సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ జయచంద్ర సూచించారు. రేణిగుంట ఫంక్షన్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.....మండపాల అనుమతుల కోసం స్త్రుఖఅవంస్త్రబ్ఖిజ.అవ్ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, విగ్రహం-మండపం ఎత్తు, కమిటీ సభ్యుల వివరాలు, నిమజ్జనం తేదీ, సమయం, ప్రదేశం తదితర వివరాలను దరఖాస్తులో నమోదు చేయాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా ఉన్న మండపాలకు క్యూఆర్ కోడ్తో కూడిన నిరభ్యంతర పత్రం జారీ చేస్తామని తెలిపారు. మండపాల వద్ద డీజేలు, అసభ్యకర ప్రదర్శనలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. నిమజ్జనం ఊరేగింపులు నిర్ణయించిన మార్గాల్లోనే నిర్వహించాలని, మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొనరాదని సూచించారు.గొడవలు, అల్లర్లు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు తావివ్వకుండా ఉత్సవ కమిటీలు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని డీఎస్పీ సూచించారు. దీంతో నిర్వాహకులు, కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలకు భద్రత కల్పించడంతో పాటు అవాంఛనీయ ఘటనలు జరిగితే గుర్తించేందుకు ఉపయోగపడుతుందని, శాంతిభద్రతలకు విఘాతం కలిగితే ఉత్సవ కమిటీ నిర్వాహకులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించి వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించాలని పోలీసులు కోరారు.

# ఆర్టిస్టులు ప్రమోషన్లకు వచ్చి సినిమాలను బ్రతికించాలి -సినీ హీరో కృష్ణసాయి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

కష్టపడి తీసిన సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఆర్టిస్ట్ ప్రమోషన్లలో భాగస్వామి కావాలని, చిన్న సినిమాలను బ్రతికించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సినీ నటుడు, హీరో కృష్ణసాయి అన్నారు. ఇటీవల విడుదలైన తన చిత్రం 'పోలీస్ కంప్లైంట్' ఘనవిజయం సాధించిన సందర్భంగా ఆయన గురువారం శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ ప్రాంగణంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, నటి వరలక్ష్మి శరత్ కుమార్ ప్రమోషన్ల వివాదంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఆమెకు పూర్తి పారితోషికంతో పాటు ప్రమోషన్లలో పాల్గొనడానికి ఐదు రోజుల అమౌంట్ కూడా కలిపి ఇచ్చేశామని తెలిపారు. అయినప్పటికీ ఆమె ప్రమోషన్స్కు హాజరు కాలేదని, ఈ విషయమై తమ టీమ్ చాలాసార్లు అభ్యర్థించినా ఫలితం లేకపోవడంతో దర్శకుడు తీవ్ర మనస్తాపానికి గురయ్యారని చెప్పారు. ఈ రోజుల్లో చాలామంది ఆర్టిస్టులు ప్రమోషన్లకు రాకుండా నిర్మాతలని ఇబ్బందులకు గురిచేస్తున్నారని, రామ్ చరణ్ వంటి పెద్ద స్టార్స్ కూడా తమ విలువైన సమయాన్ని కేటాయించి పబ్లిసిటీకి వస్తూ సినిమాలను నిలబెడుతున్న విషయాన్ని గుర్తుచేశారు. ప్రతి నటీనటుడు ఈ బాధ్యతను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. అయితే ప్రమోషన్లకు రాకపోవడానికి వరలక్ష్మికి ఉన్న వ్యక్తిగత కారణాలు ఆమెకు ఉండవచ్చని, దానిపై తానేమీ మాట్లాడబో



నని వ్యాఖ్యానించారు. ఇక సినిమా విశేషాలను పంచుకుంటూ, ఎం.ఎస్.కె. ప్రమదశ్రీ ఫిలింస్ బ్యానర్లో బాలకృష్ణ మహానంది నిర్మాణంలో, సంజీవ్ మేగోటి దర్శకత్వంలో తెరకెక్కిన 'పోలీస్ కంప్లైంట్' చిత్రం థియేటర్లలోనే కాకుండా ప్రస్తుతం 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లోనూ విజయవంతంగా ప్రదర్శితమవుతోందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రేక్షకుల ఆశీస్సులతో అతిత్వరలోనే ఇదే బ్యానర్, దర్శకుడి కలయికలో మరో కొత్త చిత్రాన్ని ప్రారంభించబోతున్నట్లు ప్రకటించారు. కాగా, శ్రీకాళహస్తి ఆలయానికి విచ్చేసిన హీరో కృష్ణసాయికి ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి, అమ్మవార్ల దర్శనం అనంతరం ఆలయ మండపంలో ఆయనను శాలువాతో సత్కరించి, తీర్థప్రసాదాలను అందజేశారు. నటుడిగానే కాకుండా 'కృష్ణసాయి ఛారిటబుల్ ట్రస్ట్' ఛైర్మన్గా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆయనకు అభిమానులు, స్థానికులు శుభాకాంక్షలు తెలిపారు.

# టీటీడీ డిప్యూటీ ఈవో లోకనాథం అరెస్ట్

## టీటీడీ డిప్యూటీ ఈవో లోకనాథాన్ని ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు.



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

బుధవారం ఉదయం నుంచి ఆయన నివాసంతో పాటు కార్యాలయాల్లో అధికారులు సుదీర్ఘంగా తనిఖీలు నిర్వహించారు.అనంతరం ఆయనను అదుపులోకి తీసుకున్నారు. నెల్లూరులోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**రూ.5 కోట్ల విలువైన అక్రమాస్తులను గుర్తింపు**

ఏసీబీ సోదాల్లో లోకనాథంకు సంబంధించి సుమారు రూ.5 కోట్ల విలువైన అక్రమాస్తులను గుర్తించారు. మొత్తం 2 కిలోల బంగారం, 6.5 కిలోల వెండితో పాటు రూ.12 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు.లోకనాథం, కుమారుడి పేరిట ఉన్న 4 ఫిక్స్డ్ డిపాజిట్లను కూడా గుర్తించారు.తిరుపతిలోని శ్రీనివాసనగర్లో ఒక ఫ్లాట్, గొల్లవానిగుంట ప్రాంతంలో రెండు ఇళ్లు, వడమాలపేట మండలం పాదిరేడు గ్రామంలో మరో ఇల్లు కొనుగోలు చేసినట్లు తనిఖీల్లో స్పష్టమైంది.టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంలో... టీటీడీలో చోటుచేసుకున్న కల్తీ నెయ్యి వ్యవహారంలో గతంలో నమోదైన కేసు ఆధారంగానే ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి వ్యక్తిగత సహాయకుడు చిన్నఅప్పన్నను గతంలో అధికారులు సుదీర్ఘంగా విచారించారు. ఆ విచారణ సందర్భంగా వెల్లడైన పలు కీలక అంశాలు, సేకరించిన ప్రాథమిక ఆధారాల ఆధారంగానే డిప్యూటీ ఈవో లోకనాథంపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి, ఈ దాడులు నిర్వహించి అరెస్ట్ చేశారు

# ఆటో డ్రైవర్ను బెదిరించి దోపిడీకి పాల్పడిన ఇద్దరు నిందితుల అరెస్ట్



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట. (రూరల్)

ఆటో డ్రైవర్ను అడ్డగించి బెదిరించి, అతనిపై దాడి చేసి నగదు , సెల్ఫోన్ను దోపిడీ చేసిన కేసులో ఇద్దరు నిందితులను గాజులమండ్యం పోలీసులు అరెస్ట్ చేశారు. గాజులమండ్యం పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులో నిందితులుగా ఉన్న పి. గుణశేఖర్ (20), గుండూరు లోకేష్ (21)లను 02-09-2026న యోగానంద కాలేజీ సర్కిల్ సమీపంలో పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, 31-08-2026 రాత్రి సంత గేటు వద్ద నిందితులు తమ సహచరులతో కలిసి ఆటో డ్రైవర్ను అడ్డగించి, బెదిరించి, దాడి చేశారు. అనంతరం బాధితుడి వద్ద ఉన్న వివో వై 20 సెల్ఫోన్ రూ.2,200 నగదును బలవంతంగా దోచుకెళ్లినట్లు పోలీసులు వెల్లడించారు. దోపిడీ చేసిన నగదును నిందితులు తమ మధ్య పంచుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. అరెస్ట్ చేసిన నిందితుల వద్ద నుండి రూ.500 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇంకా మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉండగా, వారి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. అరెస్ట్ చేసిన నిందితులను చట్టపరమైన చర్యల నిమిత్తం కోర్టులో హాజరుపరచనున్నారు. కేసులో దోపిడీకి గురైన సొత్తు, మిగిలిన నిందితుల అరెస్ట్ ఇతర అంశాలపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. గాజులమండ్యం పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలు గమనించినప్పుడు వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# అలిపిరి చెక్పాయింట్ వద్ద 9 మద్యం బాటిళ్లు స్వాధీనం



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుమలకు వెళ్లే యాత్రికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అలిపిరి చెక్పాయింట్ వద్ద పోలీసులు, భద్రతా సిబ్బంది నిర్వహిస్తున్న తనిఖీల్లో మద్యం బాటిళ్లు పట్టుబడ్డాయి. గురువారం అలిపిరి చెక్పా యింట్ వద్ద యాత్రికుల బ్యాగులు, వస్తువులను స్కానింగ్ చేస్తుండగా ఓ వ్యక్తి వద్ద అనుమానాస్పదంగా ఉన్న మద్యం బాటిళ్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. వెంటనే అతని సామగ్రిని క్షుణ్ణంగా తనిఖీ చేయగా 250 ఎంఎల్ పరిమాణం కలిగిన మొత్తం 9 మద్యం బాటిళ్లు బయటపడ్డాయి. పట్టుబడిన వ్యక్తిని లీలామహల్ సెంటర్కు చెందిన కె. బాబిగా పోలీసులు గుర్తించారు. తిరుమలలోకి మద్యం వంటి నిషేధిత వస్తువులను తీసుకెళ్లేందుకు ప్రయత్నించినట్లు గుర్తించిన పోలీసులు బాటిళ్లను స్వాధీనం చేసుకుని, సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అలిపిరి చెక్పాయింట్ వద్ద నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ తిరుమలకు నిషేధిత వస్తువులు తరలించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. యాత్రికులు తిరుమల పవిత్రతను దృష్టిలో ఉంచుకుని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, నిషేధిత వస్తువులను వెంట తీసుకురావద్దని సూచించారు. ఈ ఘటనపై పోలీసులు తదుపరి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

# శ్రీ చైతన్య స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

స్థానికంగా జయరాం రావు వీధిలోని శ్రీ చైతన్య పాఠశాల నందు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భముగా ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు జరుపుకున్నారు, ఈ సందర్భంగా ఈజీఎం సురేష్ మాట్లాడుతూ పిల్లలకు ఇతిహాస భాగవతాలు గురించి అవగాహన కల్పించి పెద్దల పట్ల గౌరవం, స్నేహభావంతో మెలగడం వంటి విషయాలను ఈ కృష్ణాష్టమి పండుగ ద్వారా తెలుసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుకన్య, వైస్ ప్రిన్సిపల్ సుధాకర్, డీన్ సురేంద్ర, ప్రైమరీ ప్రీ ప్రైమరీ ఇన్చార్జెస్ మాధవి, గౌరీ పాల్గొన్నారు.

# నాయుడుపేట నారాయణ హైస్కూల్ లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి(నాయుడుపేట)

నాయుడుపేటలోని నారాయణ హైస్కూల్లో గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నారాయణ విద్యాసంస్థల ఎజీఎ మ్ నూర్ రియాజ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలో ఆకట్టుకున్నారు.విద్యార్థులు ప్రదర్శించిన కృష్ణుడి బాల్యలీలలు,భక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా నూర్ రియాజ్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు,నైతిక విలువలను విద్యార్థులు తెలుసుకోవడంలో ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.శ్రీకృష్ణుడి జీవితంలోని ధర్మం,సత్యం,కర్తవ్యనిష్ఠ,ప్రేమ, మానవతా విలువలను విద్యార్థులు తమ జీవితంలో అలవర్చుకోవాలని సూచించారు.పాఠశాల ప్రిన్సిపాల్ పి.మల్లికార్జున మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించేందుకు పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా 185 మంది రైతులకు పాసుపుస్తకాల పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట మండలంలోని ఎస్యూ పురం గ్రామంలో 185 మంది రైతులకు నూతన పట్టాదారు పాస్పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా తాగునీటి సమస్య పరిష్కారానికి ఏర్పాటు చేసిన బోరును ప్రారంభించారు. రెండు నెలల క్రితం గ్రామ ప్రజలు తాగునీటి సమస్యను తన దృష్టికి తీసుకురావడంతో వెంటనే అధికారులతో మాట్లాడి బోరు ఏర్పాటు చేయించినట్లు కార్యక్రమంలో పాల్గొన్న నాయకుడు తెలిపారు. బోరు పనులు పూర్తవడంతో గ్రామస్తుల తాగునీటి అవసరాలను తీర్చేందుకు దానిని ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. అనంతరం గ్రామానికి చెందిన 185 మంది రైతులకు నూతన పట్టాదారు పాస్పుస్తకాలను అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల పట్టాదారు పాస్పుస్తకాలపై అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఫొటోలు ముద్రించడంతో రైతుల ఆత్మగౌరవం దెబ్బతిన్నదని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీసుకున్న నిర్ణయంతో ఆ ఫొటోలను తొలగించి అధికారిక రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్పుస్తకాలను రైతులకు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ప్రస్తావించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, కూటమి నాయకులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు తప్పనిసరిగా సమావేశానికి హాజరు కావాలి: ఎస్సై హరిప్రసాద్



ప్రజా భూమి ప్రతినిధి:- బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలో వినాయక చవితి పండుగ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు కానున్న గణేష్ ఉత్సవ కమిటీలు, ప్రతిష్ఠాపన చేయనున్న విగ్రహాల వివరాలను పూర్తిస్థాయిలో సేకరించాలని బుచ్చినాయుడుకండ్రిగ ఎస్సై హరిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల వారీగా, అరుంధతివాడలు, హరిజనవాడలు మరియు ఇతర ప్రాంతాల్లో ఎన్ని గణేష్ విగ్రహాలు ప్రతిష్ఠాపన చేస్తున్నారో సంబంధిత నిర్వాహకులు వివరాలు అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ముందస్తు చర్యలలో భాగంగా సెప్టెంబర్ 4వ తేదీ (శుక్రవారం) సాయంత్రం 5 గంటలకు బుచ్చినాయుడుకండ్రిగ పోలీస్ స్టేషన్లో అధికారుల సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు మరియు విగ్రహాల ప్రతిష్ఠాపన బాధ్యతలు చేపట్టిన వారు ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. సమావేశంలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా పాటించాల్సిన నియమ నిబంధనలు, భద్రతా చర్యలు, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణతో పాటు పోలీసు శాఖ సూచనలను వివరించడం జరుగుతుందని తెలిపారు. అందువల్ల అన్ని ఉత్సవ కమిటీలు సమావేశానికి హాజరై పోలీసు శాఖకు సహకరించాలని ఎస్సై హరిప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

# ఈ కేవైసీ చేయించుకున్న రైతులకే పీఎం కిసాన్ నిధులు



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

ఈకేవైసి చేసుకున్న రైతులకే పీఎం కిసాన్ నిధులు మంజూరు చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి,గూడూరు వి రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం కిసాన్ 2026 వ సంవత్సరానికి సంబంధించి 24 వ విడత నిధులు త్వరలోనే విడుదల కాబోతున్నాయని , ఈ కేవైసి చేసుకున్న రైతులుకు మాత్రమే ఇందులో లబ్ధి చేకూరడం జరుగుతుందని తెలిపారు. పీఎం కిసాన్ లబ్ధిదారులందరూ రైతు సేవా కేంద్రాలలో గ్రామ వ్యవసాయ / ఉద్యాన సహాయకులను సంప్రదించి ఈ కేవైసి చేసుకోవాలని తెలిపారు..

# మాజీమంత్రి కాకానిని కలిసిన గూడూరు వైసీపీ ఇన్చార్జ్



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

మాజీ మంత్రి వర్యులు, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షు లు,సర్వేపల్లి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ కాకాణి గోవర్ధన్ రెడ్డి ని బుధవారం నెల్లూరులోని పొదలకూరు రోడ్డు నందుగల ఆయన నివాసం నందు భేటీ అయిన గూడూరు నియోజకవర్గ వైసీపీ నాయకులు శ్రీ యద్దల నరేంద్ర రెడ్డి గారు మరియు గూడూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ బూదూరు గురవయ్య ఈ భేటీలో లో గూడూరు నియోజకవర్గ ఉన్న రాజకీయ పరిస్థితులపై చర్చించడం జరిగింది. బూదురు గురవయ్య ని ప్రత్యేక అభినందించిన కాకాణి గోవర్ధన్ రెడ్డి. నియోజకవర్గ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాలను బాధ్యతగా సక్సెస్ చేయడంలో గురవయ్య ముందున్నారు అని అభినందించడం జరిగింది నియోజకవర్గంలో ఉన్న ప్రతి నాయకులను ,కార్యకర్తలను కలుపుకొని కష్టపడి పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ కేతనం ఎగరయాలని గోవర్ధన్ రెడ్డి సూచించడం జరిగింది.

# ఎంజీఎం స్కూల్ నందు ముందస్తుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు




ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు శ్రీకృష్ణ వేషధారణలో వచ్చి ఆటలు పాటలతో అలరించి మరియు ఉట్టి కొట్టి వారి ఆనందాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎంజీఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ మన సనాతన ధర్మాన్ని వాటిపట్ల ప్రతి ఒక్కరూ గౌరవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ప్రతి ఒక విద్యార్థిని, విద్యార్థులకు ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంజిఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్, ఎంజీఎం స్కూల్ హెడ్మాస్టర్ మునిరత్నం నాయుడు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు నిర్వహించాలి

## -చంద్రగిరి సీఐ సురేష్ కుమార్



ప్రజా భూమి ప్రతినిధిలి చంద్రగిరి,

మండల ప్రజలందరికీ చంద్రగిరి సీఐ సురేష్ కుమార్ ముందుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. సెప్టెంబర్ 14న జరగనున్న వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన ప్రజలకు, మండపాల నిర్వాహకులకు పిలుపునిచ్చారు. పండుగ సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. మండపాల ఏర్పాటు సమయంలో రాకపోకలకు, ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్యుత్ వైర్ల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలు జరగకుండా నాణ్యమైన కరెంట్ బోర్డులను అమర్చుకోవాలని సూచించారు. పరిసరాల ప్రజలకు అసౌకర్యం కలిగించేలా అధిక శబ్దంతో డీజేలు పెట్టవద్దని, ఆహ్లాదకరమైన వాతావరణంలో పూజలు నిర్వహించాలని పేర్కొన్నారు. యువత అత్యుత్సాహానికి దూరంగా ఉంటూ నిబంధనలు పాటించాలని, నిర్వాహకులు భక్తుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల బందోబస్తు విధుల్లో సిబ్బంది పాల్గొనాల్సి ఉన్నందున, స్థానిక బందోబస్తు మరియు నిమజ్జన కార్యక్రమాలకు సమన్వయం ఎంతో అవసరమని సీఐ తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు, భద్రతా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు విగ్రహాల నిమజ్జనాన్ని వీలైనంత వరకు పండుగ అనంతరం మూడో రోజునే పూర్తి చేసుకునేలా నిర్వాహకులు సహకరించాలని కోరారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలందరూ ఐకమత్యంతో పండుగను ఆనందంగా జరుపుకుంటూనే, ఇతరులకు ఇబ్బంది కలగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ -- ట్రాఫిక్ నియంత్రణ

## ట్రాఫిక్ నిబంధనల అమలు, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి.



ప్రజా భూమి ప్రతినిధితిరుపతి

తిరుపతి లిజిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్.ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు విజిబుల్ పోలీసింగ్ మరియు ట్రాఫిక్ నియంత్రణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, ముఖ్య



రహదారులపై పోలీసు అధికారులు మరియు సిబ్బంది విస్తృతంగా విధులు నిర్వహిస్తూ ట్రాఫిక్ రాకపోకలను క్రమబద్ధీకరించారు. ఈ సందర్భంగా వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తున్నారా లేదా అనే అంశంపై ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, ట్రిపుల్ రైడింగ్, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం, వాహనాల క్రమబద్ధమైన రాకపోకలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై నిబంధనల మేరకు చట్టపరమైన చర్యలు చేపట్టడంతో పాటు, రోడ్డు ప్రమాదాల నివారణకు పాటించాల్సిన భద్రతా చర్యలపై వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా లిజిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు. అదేవిధంగా, వాహనం నడిపే సమయంలో సెల్‌ఫోన్ వినియోగించడం, అతివేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణ మరియు నిబంధనల సమర్థవంతమైన అమలులో భాగంగా జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ మరియు ప్రత్యేక తనిఖీలను నిరంతరం కొనసాగిస్తామని జిల్లా పోలీస్ శాఖ వెల్లడించారు.

# రేషన్ దుకాణాలు సమయపాలన పాటించాలి



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

గూడూరు పట్టణంలో రేషన్ డీలర్లు సమయాపాలన సక్రమంగా పాటించడం లేదని పలు ఫిర్యాదులు రావడంతో ఏఎస్ఓ లక్ష్మీనారాయణ రెడ్డి రేషన్ షాపులను ఆకస్మిక తనిఖీ చేశారు నిబంధనలు పాటించని 11, 12 నెంబరు రేషన్ షాపుల డీలర్ల



గురించి ఉన్నతాధికారులకు తెలియజేస్తామని ఏఎస్ఓ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని పలు రేషన్ దుకాణాలను ఏఎస్ఓ లక్ష్మీనారాయణ రెడ్డి ఆకస్మిక తనకి చేశారు ఏ ఎస్ ఓ మాట్లాడుతూ ప్రజల నుండి రేషన్ డీలర్లు సక్రమంగా టైం పాటించడం లేదని ఫిర్యాదులు వచ్చాయని దీంతో తనిఖీ నిర్వహించడం జరిగిందని అన్నారు 11వ నెంబరు దుకాణం రేషన్ దుకాణం మోసి ఉందని 12వ నెంబర్ రేషన్ దుకాణం వద్ద ఏటువంటి బోర్డు లేదని స్టాక్ వివరాలు కూడా సక్రమంగా పొందుపరచలేదని వీరిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తున్నామని డీలర్లు అందరూ ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 8:00 నుండి 12 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు రేషన్ సరుకులు ప్రజలకు అందజేయాలని నిబంధనలు పాటించకపోతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# 10 వరకు ఓటర్ వెరిఫికేషన్

## -ఆర్ డి ఓ అరుణ కుమారి వెల్లడి



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

ఓటరు వెరిఫికేషన్ సర్ అను ఎన్నికల సంఘం సెప్టెంబర్ 10వ తేదీ వరకు పొడిగించిందని ఓటు తొలగించిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తొమ్మిదో తేదీ సాయంత్రం లోపు సంబంధిత బి ఎల్ ఓ లను సంప్రదించి సరైన పత్రాలు అందజేయాలని గూడూరు ఆర్డీవో అరుణకుమారి సూచించారు. గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డిఓ అరుణకుమారి మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల సంఘం సర్ ను సెప్టెంబర్ 10వ తేదీ వరకు పొడిగించిందని గతంలో నోటీసులు అందుకున్న వారు ఈనెల 5వ తేదీలోపు వివరణ ఇవ్వాలని అన్నారు నూతనంగా ఓటర్ల చేర్పు అడ్రస్ మార్పుల కొరకు ఈ నెల 9వ తేదీ సాయంత్రం లోపు సంబంధిత పోలింగ్ స్టేషన్ లేదా సచివాలయంలో బిఎల్ఓ లను సంప్రదించాలని కోరారు ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# క్షేత్రస్థాయిలో బిజెపి పార్టీమండల సమావేశం నిర్వహణ



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

మోదీ పుట్టినరోజు సందర్భంగా సేవా సంకల్ప ఉత్సవాలు నిర్ణయించాలని భారతీయ జనతా పార్టీ రేణిగుంట మండల సమావేశం, మండల అధ్యక్షులు పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి అధ్యక్షత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ పాల్గొన్ని సమావేశంలో పలు అంశాలుపై చర్చించారు. ఈ సందర్బంగా జిల్లా ఉపాధ్యక్షులు రేణిగుంట మండల ఇంచార్జ్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి మాట్లాడుతూ మండలంలో పార్టీని సంస్థాగతంగా క్షేత్ర స్థాయి నుంచి అభివృధి చెందాలని తెలిపారు. మన ప్రియతమా ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు 30రోజులు పాటు జాతీయ పార్టీ సూచనలు మేరకు "సేవా సంకల్ప ఉత్సవాలు" ను మండలంలో ఘనంగా నిర్వహించాలని కేంద్ర సంక్షేమ పథకాలు అట్టడుగు ప్రజలకు చేరే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని మండల ఇంచార్జి మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ. వన్నెకుల క్షత్రియ డైరెక్టర్. తేజోవతి. జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు వేణు ముదిరాజ్ మండల ఉపాధ్యక్షులు రాజారాయల్.. హరీష్ ప్రధాన కార్యదర్శి. సోశీ గా పురుషోత్తం. భాస్కర్. యువమోర్చ అధ్యక్షులు బొమ్మి శ్రీకాంత్. కిసాన్ మోక్ష వెంకటరమణ రెడ్డి. జిల్లా సభ్యులు. రమణ రెడ్డి. ఏతేంద్ర రెడ్డి. ఓబీసీ మండలం అధ్యక్షులు ఆనంద్. నాయకులు అశోక్. మునివేలు మస్తాన్ కేసువుల. పాల్గున్నారు

# విద్యా రుణాలు ప్రాధాన్యతగా తీసుకొని బ్యాంకర్స్ రుణాలను సకాలంలో మంజూరు చేయాలి

## -జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

గురువారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు (ఐజజ ) జిల్లా స్థాయి బ్యాంకర్స్ కమిటీ సమావేశం జూన్ త్రైమాసికం ఆర్థిక సంవత్సరం 2026-27, చైర్మన్ హోదాలో జిల్లా జాయింట్ , ఆర్బిఐ ఎల్డీఓ పల్లెర్ల యల్లమంద ,నాబార్డ్ డీడీఎం చంద్రశేఖర్, ఎల్డీఎం గుంటూరు రవి కుమార్, యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ సామంచి శర్మ , వివిధ బ్యాంకు అధికారులుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు మాట్లాడుతూ ..అన్ని బ్యాంకులను రివ్యూ చేశారు . సూక్ష్మ, చిన్న, మధ్య పరిశ్రమల రుణాలు బాగా ఇవ్వాలని ఆదేశించారు.తిరుపతి జిల్లాలో పలు విశ్వవిద్యాలయాలు ఉన్నాయని, విద్యకు సంబంధించిన రుణాల విషయంలో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. అన్ని విద్యాలయాల్లో విద్యా రుణాలకు సంబంధించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని. రుణాల మంజూరు శాతం పెంచాలన్నారు. క్రాప్ ఇన్సూరెన్సు కంపల్సరీ చెయ్యాలని ఆదేశించారు .పి ఎం ఈ జి పి పథకం రుణాలు మంజూరైన యూనిట్లు అన్ని గ్రౌండింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని ప్రైవేటు బ్యాంకులు రుణాల మంజూరు విషయంలో వెనకబడి ఉన్నాయని ఎలాంటి జాప్యం చేయకుండా రుణాలు మంజూరు చేయాలన్నారు. బ్యాంకర్లందరూ రుణాల మంజూరు లో నిర్దేశించబడిన లక్ష్యాలను అందిపుచ్చు కోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వము ఎన్టీఆర్ భరోసా పథకమును ప్రాధాన్యతగా తీసుకుంటుందని,జిల్లాలో ఫైనాన్సియల్ లిటరసీ కార్యక్రమంలో భాగంగా డిజిటల్ లావాదేవీల పై ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రత్యేక శిబిరాలను నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# అనకాపల్లికి గోదావరి జలాల పేరుతో చంద్రబాబు డ్రామా

## పోలవరం ఎడమ కాలువ ద్వారా నీరిచ్చామంటూ ఆర్భాటం :అనకాపల్లి జిల్లా వైయస్సార్‌సీపీ నేతల ధ్వజం

ప్రజాభూమి ప్రతినిధి,అనకాపల్లి.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనకాపల్లి జిల్లా పర్యటనలో భాగంగా పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల చేశామని చెప్పడం పచ్చి బూటకమని, ఇది ప్రజలను నిలువునా మోసం చేయడమేనని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు మండిపడ్డారు. అనకాపల్లికి గోదావరి జలాలు అంటూ, సీఎం చంద్రబాబు నానా హంగామాతో పెద్ద డ్రామా చేశారని అనకాపల్లిలోని వైయస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో మాట్లాడిన పార్టీ నేతలు ఆక్షేపించారు. అసలు పోలవరం డ్యామ్ నిర్మాణం పూర్తి కాకుండా, రిజర్వాయర్‌లో అసలు నీటి నిల్వలే లేకుండా నీటిని విడుదల చేశామంటూ జలహారతులు ఇవ్వడం కేవలం ప్రచార ఆర్భాటం, ఈవెంట్ మేనేజ్‌మెంట్ తప్ప మరొకటి కాదని వారు స్పష్టం చేశారు. పోలవరం కాలువల తవ్వకం నుంచి భూసేకరణ, అనుమతుల వరకు 80 శాతం పనులను పూర్తి చేసిన ఘనత దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కుతుందని, ఆ తర్వాత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలోనే ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లారని తెలిపారు. చంద్రబాబు చేసిన చారిత్రక తప్పిదాల వల్ల ప్రాజెక్టు ఆలస్యమైందని, ఇప్పుడు పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా తెచ్చిన గోదావరి జలాలను పోలవరం నీళ్లుగా చూపిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని దుయ్యబట్టారు. ప్రెస్‌మీట్‌లో ఇంకా ఎవరెవరు ఏం మాట్లాడారంటే..:

-- గడిచిన రెండున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో నడుస్తున్నది పాలన కాదు, కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఈవెంట్ మేనేజ్‌మెంట్ మాత్రమే. పోలవరంలో 2014--19 మధ్య చంద్రబాబు చేసిన డిజైన్ లోపాలు, డయాఫ్రమ్ వాల్ వైఫల్యాలను సరిదిద్దడానికే జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వానికి ఐదేళ్లు పట్టింది. నాడు సాక్షాత్తూ ప్రధాని మోదీ గారే పోలవరాన్ని చంద్రబాబు ఏటీఎంలా వాడుకున్నారని ఆరోపించారు. ఎడమ కాలువ కోసం 6200 ఎకరాలు, కుడి కాలువ కోసం 6000 ఎకరాల భూసేకరణ జరిపి, 80 శాతం కాలువ పనులు పూర్తి చేసింది దివంగత నేత వైఎస్సార్. 193 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో 38 లక్షల ఎకరాలకు నీరివ్వాలన్నది వైఎస్సార్ లక్ష్యం. కానీ చంద్రబాబు 2024లో కేంద్రం వద్ద మోకరిల్లి ప్రాజెక్టు ఎత్తును 45.72 మీటర్ల నుంచి 41.15 మీటర్లకు కుదించడానికి అంగీకరించి ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును నిలువునా సమాధి చేశారు.-

- విభజన చట్టం ప్రకారం పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా కేంద్ర ప్రభుత్వమే 100 శాతం నిధులతో నిర్మించాల్సి ఉండగా, గతంలో కమీషన్ల కక్కుర్తితో చంద్రబాబు రాష్ట్ర పరిధిలోకి తెచ్చుకుని సర్వనాశనం చేశారు.వైయస్. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎన్నోసార్లు ఢిల్లీ వెళ్లి రివైజ్డ్ కాస్ట్ ఎస్టిమేట్స్ ఆమోదింపజేసి ప్రాజెక్టును నిలబెట్టారు. ఈరోజు పోలవరం నీళ్లు తెచ్చామని చెబుతూ ఎవరిని మభ్యపెట్టడానికి జలహారతులు ఇస్తున్నారు? గూగుల్ లాంటి బహుళజాతి సంస్థల డేటా సెంటర్లకు నీరివ్వడం కోసం ఒప్పందాలు చేసుకుంటూ, రైతుల కోసమే నీళ్లు తెచ్చామని బూటకపు ప్రచారం చేస్తున్నారు. ఎల్--నినో ప్రభావంతో జిల్లాలో కరువు తాండవిస్తుంటే రైతులకు కనీస ఆర్థిక సాయం గానీ, వారిని అదుకునే ప్రయత్నాలు చేయకపోవడం దారుణం. జగన్ మోహన్ రెడ్డి గారి హయాంలో పేదలకు సెంటు స్థలాలిచ్చి ఆదుకుంటే, కూటమి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు వేల ఎకరాల భూములను ధారాదత్తం చేస్తోంది. చంద్రబాబు కల్పిత ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారు, రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడం ఖాయం. పోలవరం ప్రాజెక్టుకు అసలైన పునాది వేసి, నిధులు కేటాయించి, పనులు పరుగులు పెట్టించింది మహానేత రాజశేఖరరెడ్డి గారైతే, ఇవాళ చంద్రబాబు క్రెడిట్ చోరీ చేస్తున్నారు. 2014--19 మధ్య బస్సులు పెట్టి జనాన్ని తీసుకెళ్లి 'జయం జయం చంద్రబాబు' అని భజన చేయించుకున్నారే తప్ప ప్రాజెక్టును ఏనాడైనా పూర్తి చేశారా? వైఎస్సార్ హయాంలోనే కాలువలు, ప్రధాన పనులు పూర్తయ్యాయి. పోలవరం నుంచి వేల ఎకరాలకు నీరిచ్చామని ప్రచారం చేసుకుంటున్నారు కానీ, పొలాలకు నీరందక రైతులు వర్షాభావ పరిస్థితుల్లో అల్లాడుతున్నారు. కెనాల్ నుంచి నీళ్లు తీసుకోవాలంటే రైతులు సొంతంగా మోటార్లు పెట్టుకుని తోడుకోవాలని అధికారులు చెబుతున్నారు. ఇది ఇక్కడి కరవు పరిస్థితి తీవ్రత చూపుతోందన్నారు.

# రేపు వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యుల సమావేశం- ఎస్సై భక్తవత్సలం



ప్రజా భూమి ప్రతినిధిరామచంద్రాపురం.

శ్రీ వినాయక చవితి వేడుకలు, నిమజ్జనం కార్యక్రమాలపై 5వ తేదీ ( శనివారం) ఉదయం 11 గంటలకు స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించ నున్నట్లు ఎస్సై భక్తవత్సలం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాలలో 14వ తేదీన వినాయక చవితి వేడుకలు, నిమజ్జనం కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు మండల స్థాయి అధికారులతో కూడిన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. గ్రామాలలో చవితి వేడుకలు నిర్వహించదలచుకున్న గ్రామస్తులు ఉత్సవ కమిటీలుగా ఏర్పాటు చేసుకుని చవితి వేడుకలు ఎక్కడ నిర్వహిస్తారు, ఎప్పుడు....? ఎక్కడ...? వినాయక విగ్రహా నిమజ్జనం చేస్తారో......కమిటీ సభ్యులు పోలీసులకు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలన్నారు. తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు నేపథ్యంలో పోలీసులు బందోబస్తు వెళ్లాల్సి ఉంటుంది. కాబట్టి 16 తేదీన నిమజ్జనం కార్యక్రమం నిర్వహించుకునేలా ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు నిర్ణయం తీసుకుని పోలీసులకు సహకరించాలని కోరారు. చవితి వేడుకలలో డాన్సులు, డీజే కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు. వినాయక చవితి వేడుకలు నిమజ్జనం కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునేందుకు పోలీసులు సంపూర్ణ సహకారం అందజేసి, పోలీస్ బందోబస్తు, ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సమావేశానికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు అందరూ హాజరుకావాలని కోరారు.

# రాయల చెరువు కట్ట దగ్గర పామాయిల్ ట్యాంకర్ బోల్తా



ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

రామచంద్రాపురం మండలంలోని రాయలచెరువు కట్ట దిగువ మలుపు వద్ద పామాయిల్ ట్యాంకర్ అదుపుతప్పి బోల్తాపడిందిలి నెల్లూరు నుంచి పచ్చికాపల్లంకు పామాయిల్ లోడ్‌తో వెళ్తున్న ట్యాంకర్ రాయలచెరువు కట్ట ఎక్కే సమయంలో ప్రమాదానికి గురైంది.కట్ట ఎక్కుతున్న సమయంలో ట్యాంకర్ స్టీరింగ్ ఊడిపోవడంతో వాహనం అదుపుతప్పి వెనుకకు జారుతూ సుమారు పది అడుగుల లోతులోకి దూసుకెళ్లి బోల్తా పడింది .ప్రమాద సమయంలో ట్యాంకర్‌లో ఉన్న డ్రైవర్ సురక్షితంగా బయటపడినట్లు తెలిసింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ట్యాంకర్ బోల్తాపడినప్పటికీ పామాయిల్ పెద్ద మొత్తంలో లీకేజీ కాకపోవడంతో ప్రమాదం మరింత తీవ్రతరం కాలేదు. సమాచారం అందుకున్న రామచంద్రాపురం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదంపై వివరాలు సేకరించారు. అనంతరం స్థానికంగా అందుబాటులో ఉన్న జేసీబీల సహాయంతో ట్యాంకర్‌ను గోతిలో నుంచి బయటకు తీసి రోడ్డుపైకి తీసుకువచ్చారు. ట్యాంకర్ తొలగింపు చర్యల అనంతరం రహదారిపై వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు.

# టీబీ రోగులకు పోషకాహారం పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

టిబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రకాశం రోడ్డు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.బాలకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి తాతయ్యగుంట గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్ 20 మంది పేద టిబి రోగులకు ఒక్కొక్కరికి 800 రూపాయల విలువ చేసే కందిపప్పు, వంటనూనె, వేరుశన గింజలు, రాగి



పిండి, గోధుమపిండి ,శనగ బేడలు, హార్లిక్స్ వంటి పోషకాహారాలను ఉచితంగా పంపిణీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ మహేష్ యాదవ్ లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని మరింత మంది దాతలు ముందుకు వచ్చి పేద టీ బి రోగులకు పోషకాహారం సరఫరా చేయాలని కోరారు. జిల్లా లెప్రసీ మరియు టిబి అధికారి డాక్టర్ శైలజ మాట్లాడుతూ టీబీ రోగులకు మందులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందజేస్తారని ,వారు ఆరు నెలల పాటు క్రమం తప్పకుండా మందులు వాడినట్లయితే టీబీ వ్యాధి పూర్తిగా నయమవుతుందని, నిశ్చయపోషణ్ కింద టిబి మందులు వాడుతున్న ఆరు నెలల కాలానికి పోషకాహారం కొరకు ప్రతినెల 1000 రూపాయలు వారి అకౌంట్లో జమ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీధర్ , రుయా హాస్పిటల్ పల్మనాలజీ ప్రొఫెసర్ డాక్టర్ సుబ్బారావు ,ప్రకాశం రోడ్డు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ క్రాంతి కుమార్, టిబి విభాగం సిబ్బంది లోకేష్, మురళి ,మోహిద్దిన్, ఆరోగ్య సిబ్బంది, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# నాయుడుపేట సీనియర్ టిడిపి నేత గుంటూరు లక్ష్మయ్యకు ఘన నివాళి

ప్రజా భూమి ప్రతినిధి(నాయుడుపేట)

మాజీ ఎంపీటీసీ సభ్యులు గుంటూరు లక్ష్మయ్యకు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించారు.ఇటీవల ఆయన అనారోగ్యంతో కన్నుమూసిన విషయం తెలిసిందే. గురువారం వారి నివాసంలో జరిగిన ఉత్తర క్రియలు కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు దేశం పార్టీ నాయుడుపేట పట్టణ అధ్యక్షుడు 786 రఫీ,ప్రధాన కార్యదర్శి అవధానం సుధీర్, మాజీ కౌన్సిలర్ చిట్టేటి రేవతి, శ్రీ పోలేరమ్మ కమిటీ సభ్యురాలు హైమవతి,భభిత,నాయకులు అరిగొండ జయరామ్,యచ్చ శ్రీనివాసులు,పెద్దగారి గిరి, శ్రావణ్ కుమార్ రెడ్డి,షరీఫ్, మహమ్మద్,అమీర్ తదితరులు గుంటూరు లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు లక్ష్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.



ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు

శుక్రవారం 04 సెప్టెంబరు 2026

# 39వ రోజూ విజయవంతంగా కొనసాగుతున్న 'ఇంటింటికీ తెలుగుదేశం-2026'

**-99.85 లక్షల ఇళ్లను సందర్శించిన టీడీపీ నేతలు, కార్యకర్తలు**
**- 1.30 లక్షల ఇళ్లను సందర్శించిన టీడీపీ శ్రేణులు**
**- రాష్ట్రవ్యాప్తంగా 1,32,987 లక్షల ఇళ్లను టీడీపీ నాయకులు, కార్యకర్తలు**

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:-లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు.. వారి సమస్యలు, అభిప్రాయాలను నేరుగా తెలుసుకునేందుకు తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న "ఇంటింటికీ తెలుగుదేశం-2026" కార్యక్రమం 39వ రోజూ విజయవంతంగా కొనసాగింది. నేడు రాష్ట్రవ్యాప్తంగా 1,32,987 లక్షల ఇళ్లను టీడీపీ నాయకులు, కార్యకర్తలు సందర్శించడంతో మొత్తం సందర్శనలు 99.85 లక్షలకు చేరుకున్నాయి. దీంతో కార్యక్రమం కోటి ఇళ్ల మైలురాయికి చేరువైంది. ఇంటింటి పర్యటనల్లో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ప్రజలకు వివరిస్తున్నారు. అదే సమయంలో ఆయా కుటుంబాల సమస్యలు, స్థానిక అవసరాలు, ప్రభుత్వ పథకాలపై వారి అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. ప్రజల నుంచి వచ్చే సూచనలు, సమస్యలను సంబంధిత ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లేలా పార్టీ శ్రేణులు పనిచేస్తున్నాయి. ప్రజలతో నేరుగా మమేకమవుతూ ప్రభుత్వం--ప్రజల మధ్య వారధిగా 'ఇంటింటికీ తెలుగుదేశం-2026' కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.

# శ్రీపురం చెరువులో పశు గ్రాసం సాగుకు శ్రీకారం..

### కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా పశు సంవర్ధక అధికారి ప్రేమ్ చంద్



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం గుత్తి మండలం శ్రీపురం ( కొజ్జేపల్లి) గ్రామ చెరువులో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సూపర్ ఎల్.నినో పరిస్థితుల్లో చెరువు గర్భంలో పశుగ్రాసం సాగు ప్రక్రియను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా పశు సంవర్ధక అధికారి ప్రేమ్ చంద్, తదితరులు పాల్గొన్నారు. కొద్దిగా కురిసిన వర్షాలకు చెరువు గర్భంలో ఉన్న తేమను ఉపయోగించుకొని పశుగ్రాసం అద్భుతంగా పండుతుందనే ఉద్దేశంతో



ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శ్రీపురం చెరువు గర్భంలో 25 ఎకరాల్లో పశుగ్రాసం సాగు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ సూపర్ ఎల్.నినో పరిస్థితుల్లో చెరువు గర్భంలో పశుగ్రాసం సాగు ఎంతో ముఖ్యమైనదన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 297 ఎకరాల్లో పశుగ్రాస సాగుకు అనుమతి ఇవ్వగా, ఇప్పటివరకు 249 ఎకరాల్లో విత్తనాలు చల్లడం పూర్తయిందని, మిగిలిన విస్తీర్ణంలో కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. పశుగ్రాసం సాగు వల్ల పశువులకు ఆహారం అందించేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ పద్ధతిలో ఘనజీవామృతం, బీజామృతం ద్వారా విత్తనాలను శుద్ధి చేసి నాటుకున్నట్లయితే, చిన్న చినుకులకు కూడా మొలక వస్తుందని, తదనంతరం భూమి గర్భంలో ఉండే తేమను ఉపయోగించుకొని ఈ కార్యక్రమం విజయవంతం అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పశుసంవర్ధక అధికారి ప్రేమ్ చంద్ మాట్లాడుతూ పశు గ్రాసం విత్తుకోవడానికి దున్నుకోవడానికి ఆర్డీటీ సంస్థ వారు ఎకరానికి 3,000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. పశుసంవర్ధక శాఖ తరఫున ప్రతి ఎకరానికి 1,840 రూపాయల విలువ చేసే 20 కేజీల ఉచిత విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు. ఇక్కడి చెరువులో 25 ఎకరాల్లో పండే పశుగ్రాసం ద్వారా రాబోయే 6 నెలల పాటు సుమారు 200 పశువులకు సరిపడా గ్రాసాన్ని అందించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది, పశుసంవర్ధక శాఖ డిడి రమేష్ రెడ్డి, తహసీల్దార్ పుణ్యవతి, పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రియేటివ్ కంటెంట్‌తో 'ఆరెంజ్ ఎకానమీ'కి బాటలు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ

సృజనాత్మకత, డిజిటల్ మీడియా, సాంస్కృతిక రంగాలను ఆర్థికాభివృద్ధితో అనుసంధానిస్తూ 'ఆరెంజ్ ఎకానమీ' అభివృద్ధికి ఎన్‌టీఆర్ జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సమీక్షించారు. గురువారం విజయవాడలోని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశా సంబంధిత అధికారులతో మంత్రి సమావేశమై కంటెంట్ క్రియేషన్ స్టూడియో, కంటెంట్ క్రియేషన్ అకాడమీ, కంటెంట్ ల్యాబ్ ఏర్పాటుపై చర్చించారు.సృజనాత్మకత, సాంకేతికతను పర్యాటకం, సంస్కృతి, ఉపాధితో అనుసంధానించడం ద్వారా యువతకు కొత్త అవకాశాలు కల్పించడంతో పాటు రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలకు విస్తృత డిజిటల్ ప్రచారం కల్పించవచ్చని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.మీడియా, డిజైన్, కథనం, కళలు, సంస్కృతి, వారసత్వం, డిజిటల్ కంటెంట్ వంటి సృజనాత్మక రంగాలకు ఆర్థిక విలువను జోడించడమే ఆరెంజ్ ఎకానమీ ప్రధాన ఉద్దేశమని మంత్రి తెలిపారు. ఈ రంగంలో యువతలో ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలుగా మలచాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్‌టీఆర్ జిల్లాలో ఏర్పాటు చేసిన కంటెంట్ క్రియేషన్ స్టూడియో, అకాడమీ ఈ దిశగా కీలక వేదికగా నిలుస్తాయని తెలిపారు. ప్రొఫెషనల్ స్థాయిలో వీడియో రికార్డింగ్, ఎడిటింగ్, లైవ్ స్ట్రీమింగ్ తదితర సదుపాయాలతో స్టూడియోను వినియోగించుకోవచ్చని, అకాడమీ ద్వారా కంటెంట్ తయారీ, వీడియో చిత్రీకరణ, ఎడిటింగ్, కథనం, బాధ్యతాయుతమైన సోషల్ మీడియా వినియోగం వంటి అంశాల్లో శిక్షణ అందించవచ్చని చెప్పారు.విజయవాడతో పాటు ఎన్‌టీఆర్ జిల్లాలోని పర్యాటక, చారిత్రక, సాంస్కృతిక, వారసత్వ ప్రదేశాలను వీడియోలు, రీల్స్, డాక్యుమెంటరీలు, ఇతర డిజిటల్ కంటెంట్ రూపంలో విస్తృతంగా ప్రచారం చేయాలని మంత్రి సూచించారు. కృష్ణానది పరివాహక ప్రాంతం, నదీతీరం, దేవాలయాలు, చారిత్రక ప్రదేశాలు, స్థానిక సంస్కృతి తదితర ప్రత్యేకతలను ఆధునిక డిజిటల్ వేదికల ద్వారా దేశ, విదేశీ పర్యాటకులకు చేరువ చేయడం ద్వారా పర్యాటక రంగానికి మరింత ఊతమివ్వవచ్చున్నారు.జిల్లాలోని జానపద కళలు, సంప్రదాయాలు, పండుగలు, స్థానిక వంటకాలు, కళాకారుల ప్రతిభను డిజిటల్ రూపంలో డాక్యుమెంట్ చేసి భద్రపరచాలని మంత్రి తెలిపారు. దీనివల్ల భవిష్యత్ తరాలకు ఉపయోగపడే డిజిటల్ సాంస్కృతిక ఆర్కైవ్స్ రూపొందించే అవకాశం ఉంటుందన్నారు.కంటెంట్ క్రియేషన్ స్టూడియో, అకాడమీ, ల్యాబ్‌లను సమర్థవంతంగా వినియోగిస్తూ సాంకేతికత, సృజనాత్మకత, పర్యాటకం, సంస్కృతి, ఉపాధిని ఒకే వేదికపైకి తీసుకురావాలని మంత్రి సూచించారు. ఎన్‌టీఆర్ జిల్లాలో చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని భవిష్యత్‌లో ఇతర జిల్లాల్లోనూ అమలు చేయగలిగే రిప్లికబుల్ మోడల్‌గా అభివృద్ధి చేయాలని అన్నారు.

# నారాయణపురంలో నూతన ఆసుపత్రికి భూమి పూజ

- రూ.42 లక్షలతో గ్రామీణ ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన
- భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ
- రెండేళ్ల పాలన గురించి 80వేల ఇళ్లకు వెళ్లి వివరించామన్న ఎమ్మెల్యే
- ఎల్. నినో నేపథ్యంలో ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్న ఎంపీ అంబికా





ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చొరవతో నారాయణపురంలో నూతన ఆసుపత్రి నిర్మాణం కాబోతోంది. ప్రధాన్ మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ పథకం కింద రూ.42 లక్షలతో గ్రామీణ ఆరోగ్య కేంద్రానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. భూమి పూజ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ నారాయణపురం ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్థకు చేరుకొని ఇక్కడ సిబ్బంది, వైద్యులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే వారన్నారు. ఏ అవసరం వచ్చినా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఈ సమస్యకు తాము పరిష్కారం చూపించామన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కృషితో ఈ ఆసుపత్రిని నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే ఈ ఆసుపత్రి నిర్మాణం పూర్తవుతుందన్నారు. రెండేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 80 వేల ఇళ్లకు వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాలను వివరించామన్నారు. అనంతపురం జిల్లా వంటి వెనుకబడిన ప్రాంతానికి లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయన్నారు. స్త్రీ శక్తి, తల్లికి వందనం, పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేశామన్నారు. దీనిపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. అర్బన్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 1296 కోట్ల రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేసినట్లు వివరించారు. 250కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక వసతులు కూడా కల్పించామన్నారు. త్వరలోనే 160 కోట్లతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తామని చెప్పారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనంతపురం జిల్లా పై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టితో అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఎల్.నినో ప్రభావంతో మన రాష్ట్రంలోనే కాకుండా పక్క రాష్ట్రంలోనూ, ఇతర దేశాల్లో కూడా తీవ్రమైన నీటి సమస్య వచ్చిందన్నారు. మరో ఏడాది పాటు ఈ సమస్య ఉంటుందని అంచనా వేసి ముందే స్పష్టమైన ప్రణాళికతో నీటిని సద్వినియోగం చేసుకునే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ ఏడాది వర్షాలు లేని కారణంగా ప్రజలు ఎవరు ఇబ్బంది పడకుండా తాగునీటిని ముందే తగినంతగా నిల్వ చేసుకుంటున్నట్లు చెప్పారు. రైతులెవరు వరి, మిర్చి లాంటి పంటలు వేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలంతా ప్రభుత్వానికి సహకరించాలన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారన్నారు. నారాయణపురంలో ఆసుపత్రి తీసుకొచ్చి ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించేలా చేశారని ఎంపీ అంబికా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి గ్యాంగ్‌పై అనకాపల్లి పోలీసుల ఉక్కుపాదం

- రూ.3 కోట్ల విలువైన 600 కేజీల గంజాయి పట్టివేత -- ముగ్గురు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్ట్
- పైలట్ కారుతో సహా వాహనాలు స్వాధీనం.. మరో ముగ్గురి కోసం ప్రత్యేక బృందాల గాలింపు
- సమర్థవంతంగా పనిచేసిన పోలీసు అధికారులకు ఎస్పీ తుహిన్ సిన్హా రివార్డులు








ప్రజా భూమి ప్రతినిధి:-అనకాపల్లి, అనకాపల్లి జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో పోలీసులు చేపడుతున్న విస్తృత తనిఖీలు, నిఘా చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఒడిశా నుంచి అనకాపల్లి మీదుగా తుని వైపు తరలిస్తున్న సుమారు రూ.3 కోట్ల విలువైన 600 కేజీల భారీ గంజాయిని అనకాపల్లి రూరల్ పోలీసులు పట్టుకున్నారు. గంజాయి రవాణాకు ఉపయోగించిన వ్యాన్‌తో పాటు ముందుగా దారి చూపేందుకు ఏర్పాటు చేసిన హోండా సివిక్ కారును కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేయగా, మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

జైలు పరిచయంతో గంజాయి నెట్‌వర్క్

పశ్చిమ గోదావరి జిల్లా ధర్మాజీగూడెంకు చెందిన ఇూ-1 షేక్ మస్తాన్ వలి గతంలో గంజాయి కేసులో విశాఖపట్నం సెంట్రల్ జైలులో ఉన్న సమయంలో నర్సీపట్నానికి చెందిన ఇూ-3తో పరిచయం ఏర్పడినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ పరిచయం ద్వారా భారీ స్థాయిలో గంజాయి రవాణాకు పథకం రచించినట్లు తెలిపారు.

ఒడిశాలోని మల్కన్‌గిరి జిల్లా చిత్రకొండ బ్లాక్ దగుడుపల్లికి చెందిన ఇూ-2 నుంచి 600 కేజీల గంజాయిని సేకరించి, తుని సమీపంలో అప్పగిస్తే సరుకు ధరకు అదనంగా రూ.3 లక్షల కమీషన్ ఇస్తామని ఇూ-3 ఒప్పందం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. చెక్‌పోస్టులు తప్పించుకునేందుకు పక్కా వ్యూహం.పోలీసుల తనిఖీలకు చిక్కకుండా గంజాయిని ఒడిశా సరిహద్దుల నుంచి నడక ద్వారా, అనంతరం మోటార్‌సైకిళ్లపై దఫదఫాలుగా తరలించినట్లు పోలీసులు తెలిపారు. చివరికి గంజాయిని ఇూ39 వాా 6786 నంబర్ గల వ్యాన్‌లోకి లోడ్ చేసి, దానికి ముందుగా దారి చూపేందుకు ఇూ16 దీజ 0018 నంబర్ గల హోండా సివిక్ కారును పైలట్ వాహనంగా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

సంపతిపురం జంక్షన్ వద్ద పోలీసుల మెరుపు దాడి. పక్కా ముందస్తు సమాచారంతో రంగంలోకి దిగిన అనకాపల్లి రూరల్ పోలీసులు అనకాపల్లి మండలం సంపతిపురం జంక్షన్ వద్ద మాటువేసి, గంజాయి లోడుతో వెళ్తున్న వ్యాన్‌ను, దానికి పైలట్‌గా వెళ్తున్న కారును అదుపులోకి తీసుకున్నారు. తనిఖీల్లో భారీగా గంజాయి బయటపడటంతో నిందితులను అరెస్ట్ చేశారు.

ముగ్గురు అరెస్ట్.. మరో ముగ్గురి కోసం గాలింపు

ఈ కేసులో

-1 షేక్ మస్తాన్ వలి -- ధర్మాజీగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా,

-4 షేక్ మదీనా,

-6 పాంగి రత్నాలు -- అల్లూరి సీతారామరాజు జిల్లా

నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

పరారీలో ఉన్నారని, వారిని పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దించినట్లు అధికారులు తెలిపారు.

నిందితులపై పాత కేసులు..ఇూ-3పై పీడీ యాక్ట్‌కు ప్రతిపాదనలు

ఇూ-1 షేక్ మస్తాన్ వలిపై గతంలో జి.మాడుగుల, కిర్లంపూడి పోలీస్ స్టేషన్ల పరిధిలో రెండు గంజాయి కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. నర్సీపట్నానికి చెందిన ఇూ-3పై గొలుగొండ, మార్టూరు, కిర్లంపూడి, జగ్గంపేట, టంగుటూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం ఐదు గంజాయి కేసులు ఉన్నట్లు వెల్లడించారు. ఇతనిపై ౖాుం-చీణూా చట్టం కింద పీడీ యాక్ట్ అమలు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

6 పాంగి రత్నాలుపై జి.మాడుగుల పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక గంజాయి కేసు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

పోలీసు సిబ్బందికి ఎస్పీ అభినందనలు.. నగదు రివార్డులు

ఈ ఆపరేషన్‌లో సమర్థవంతంగా పనిచేసిన ఎస్‌బీ సీఐ ఎస్. బాల సూర్యారావు, అనకాపల్లి టౌన్ సీఐ జి. ప్రేమకుమార్, రూరల్ సీఐ జి. అశోక్‌కుమార్, రూరల్ ఎస్సై జి. రవికుమార్, టౌన్ ఎస్సై షేక్ జిలాని, ఈగల్ టీం సీఐలు టీ. ధనుంజయ నాయుడు, వి. నాగరాజుతో పాటు సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం

జిల్లాలో మత్తు పదార్థాల విక్రయాలు, అక్రమ రవాణాపై మరింత కఠినంగా వ్యవహరిస్తామని ఎస్పీ తుహిన్ సిన్హా హెచ్చరించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ వ్యాపారాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్. మోహనరావు, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఈ. శ్రీనివాసులుతో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా పేరిట కార్యకర్తలకు పోస్టుల పందేరం

### వాటిపై ఆధారాలున్నాయి. అయినా బుకాయిస్తున్న ప్రభుత్వం- ప్రెస్‌మీట్‌లో లేళ్ల అప్పిరెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:

రాష్ట్రంలో డీఎస్సీ--2025 నిర్వహణలో జరిగిన భారీ కుంభకోణం, అక్రమాలపై అడ్డంగా దొరికిపోయినా సీఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిర్లజ్జగా బుకాయిస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ధ్వజమెత్తారు. మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను నిలువునా ముంచి, దాన్ని 'దగా డీఎస్సీ'గా మార్చారని, స్పోర్ట్స్ కోటా పేరుతో, కనీసం టెట్ క్వాలిఫై కాకపోయినా ఉద్యోగాలు ఇచ్చారని, అలా టీచర్ పోస్టులను టీడీపీ కార్యకర్తలకు, లోకేష్ పాదయాత్రలో నడిచిన వారికి రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు అమ్ముకున్నారని ఆయన ఆరోపించారు. వాటిని ఆధారాలతో సహా నిరూపించినా వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వానికి కనీస పశ్చాత్తాపం లేదని ఆక్షేపించారు. 3.30 లక్షల మంది నిరుద్యోగ యువత భవిష్యత్తుతో ఆడుకున్న ఈ వ్యవహారంపై మంత్రి నారా లోకేష్ బాధ్యత వహించి, తక్షణమే ఆయన తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ డీఎస్సీ నియామకాలపై దమ్ముంటే వెంటనే సీబీఐ విచారణకు ఆదేశించాలని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి సవాల్ చేశారు.

ప్రెస్‌మీట్‌లో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఇంకా ఏం మాట్లాడారంటే..:

కర్నూలులో ప్రభాకర్ అనే అభ్యర్థి టెట్ క్వాలిఫై కాకుండానే ఉద్యోగం పొందిన వైనం మీ గెజిట్ పత్రిక ఈనాడులోనే వచ్చింది. కర్నూలులోనే 14 ఏళ్ల క్రితం ఉపాధ్యాయుడిగా చేరిన అన్నది ఒక కులం, ఇప్పుడు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం పొందిన తమ్ముడిది మరో కులంగా నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పించారు. కనీస కటాఫ్ మార్కులు లేని వారికి కూడా పోస్టులు ఇచ్చేశారు.

తూర్పుగోదావరి జిల్లాలో తెలుగులో టెట్ రాస్తే సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ ఇచ్చారు. చిత్తూరులో టెట్ పరీక్షలో కనీస అర్హతగా.. 90 మార్కులు రావాల్సిన ఓసీ అభ్యర్థికి 79 మార్కులు వచ్చినా ఉద్యోగం కట్టబెట్టారు. 2005లో కబడ్డీ ఆడితే, 2024లో ఖోఖో ఆడినట్లు తప్పుడు పత్రాలు సమర్పించారు. అసోసియేషన్ సెక్రటరీ సంతకం ఉండాల్సిన చోట టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్ సంతకం పెట్టి సర్టిఫికెట్లు ఇచ్చారు. అలాంటి వారికి కూడా ఉద్యోగాలు కట్టబెట్టారు.

2012 నాటి జీవో నెం.74 ప్రకారం ఉన్న 2 శాతం స్పోర్ట్స్ కోటాను 3 శాతానికి పెంచారు. ఆ తర్వాత నియామకాల్లో పలు మార్పులు చేస్తూ కొత్తగా జీఓలు నెం:4, 47 తీసుకొచ్చారు. ఇది నిజమా? కాదా?

కనీసం టెట్ కూడా క్వాలిఫై కాకపోయినా, మీకు కావాల్సిన వారికి, మీ కార్యకర్తలకు డీఎస్సీ ఎగ్జామ్ రాయకుండానే దొడ్డిదారిన ఉద్యోగాలు కట్టబెట్టిన తర్వాత, మళ్లీ ఆ జీవోలను రద్దు చేస్తూ జీవో నెం:56 ఇచ్చి పాత పద్ధతి తెచ్చింది వాస్తవం కాదా? ఒక్కో టీచర్ ఉద్యోగాన్ని రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు అమ్ముకున్నారు. ప్రకాశం జిల్లాలో డబ్బులు ఇచ్చి ఉద్యోగం రాలేదని ఒక మహిళ స్వయంగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ప్రపంచ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన క్రీడాకారుడు దుర్గయ్యకు ఉద్యోగం ఇవ్వకుండా అర్హత లేని వారికి ఎలా కట్టబెట్టారు?

పరీక్ష పత్రాల తయారీకి సంబంధించి డీఎస్సీ కన్వీనర్‌ను పక్కన పెట్టి నిబంధనలకు విరుద్ధంగా ఎస్సీఈఆర్టీ డైరెక్టర్‌కు మొత్తం పెత్తనం అప్పగించిన మాట వాస్తవం కాదా? ఎస్సీఈఆర్టీలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పని చేసిన నవీన్ అనే వ్యక్తికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ వచ్చింది నిజం కాదా? ఆ తర్వాత ఉద్యోగం ఇవ్వకపోవడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించిన సంగతి నిజం కాదా? అధికారులు ఒక మాట, మంత్రి లోకేష్ మరో మాట మాట్లాడుతూ ప్రజలను ఎందుకు తప్పుదోవ పట్టిస్తున్నారు?

రాష్ట్రంలో ఎక్కడా ఆడని క్రీడల పేరిట బోగస్ సర్టిఫికెట్లు సృష్టించారు. ఐస్ బాస్కెట్‌బాల్, చిత్తూరులో బోట్ సెయిలింగ్ అంటూ లేని ఆటల పేరిట సర్టిఫికెట్లు ఇచ్చారు. చివరకు బ్రిడ్జ్ గేమ్ (పేకాట) కూడా చేర్చారు. నలుగురు కూర్చుని పేకలు ఆడే ఆటకు సర్టిఫికెట్ తెచ్చిన వ్యక్తి బడికి వెళ్లి విద్యార్థులకు ఏం పాఠాలు చెబుతాడు? పేకాట నేర్పిస్తాడా? పక్క రాష్ట్రాల ప్రజలు చూసి నవ్వుతుంటే ఈ ప్రభుత్వానికి సిగ్గు అనిపించడం లేదా?.

జగన్‌గారు తన హయాంలో నాడు--నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి అంతర్జాతీయ స్థాయి విద్యను అందిస్తే, ఈ వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వం పేదలు చదివే ప్రభుత్వ బడులను నిర్వీర్యం చేస్తోంది. కార్పొరేట్ విద్యా సంస్థల ప్రయోజనాల కోసం కనీసం క్వాలిఫై కూడా కాని వారిని టీచర్లుగా పంపుతూ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. గురు పూజోత్సవం వేళ ఉపాధ్యాయ వ్యవస్థ పవిత్రతను దెబ్బ తీస్తున్నారు.

రాష్ట్రంలో 3.30 లక్షల నిరుద్యోగుల జీవితాలకు సంబంధించిన డీఎస్సీ అక్రమాలపై చర్చించాలని నాలుగు రోజుల పాటు శాసన మండలిలో మేము పట్టుబడితే, విద్యాశాఖ మంత్రి లోకేష్ మండలికి వచ్చి కూడా సమాధానం చెప్పలేక పారిపోయారు. శాసనసభకు, శాసన మండలికి మధ్య కేవలం నాలుగు అడుగుల దూరమే ఉంది. శాసనసభలో ప్రతిపక్ష సభ్యులు లేరని, అడిగే వారు ఎవరూ ఉండరనే ధైర్యంతో అసెంబ్లీని వేదికగా చేసుకుని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ అబద్ధాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారు. బయట తాడేపల్లిలో సవాళు విసరడం కాదు, మండలిలో మేము ఉన్నాం. పరీక్ష పత్రాల తయారీ నుంచి మెరిట్ లిస్టులు, నియామకాల వరకు జరిగిన ప్రతీ అంశంపై చర్చించే దమ్ముందా అని అడిగితే తండ్రీకొడుకులిద్దరూ ముఖం చాటేశారు.

సీబీఐ విచారణ జరిపించాలి -- మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి:

దేశంలోనే అతిపెద్ద కుంభకోణమైన ఈ డీఎస్సీపై తక్షణమే సీబీఐ విచారణ జరిపించడంతో పాటు, ఈ పరీక్షలో అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలి. లేని పక్షంలో అన్యాయానికి గురైన నిరుద్యోగ అభ్యర్థుల పక్షాన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ న్యాయపోరాటం కొనసాగిస్తుందని లేళ్ల అప్పిరెడ్డి తేల్చి చెప్పారు.

# సత్వర న్యాయానికి లోక్ అదాలత్

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి - మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర్‌రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

ప్రజలకు సత్వర న్యాయం అందించడంతో పాటు కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను రాజీమార్గంలో పరిష్కరించేందుకు సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. బుధవారం జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించాలనే లక్ష్యంతో పులివెందుల కోర్టులో పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందించడం, చట్టాలపై అవగాహన కల్పించడం, సత్వర న్యాయం అందించడం లోక్ అదాలత్ ప్రధాన లక్ష్యమన్నారు. కోర్టుల్లో సాధారణ న్యాయ ప్రక్రియ ద్వారా కేసుల పరిష్కారానికి కొంత సమయం పట్టే అవకాశం ఉన్నందున, ప్రజలు ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సివిల్, క్రిమినల్, చెక్ బౌన్స్, రాజీకి వీలున్న ఇతర కేసులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాజీ మార్గమే రాజమార్గం అని, లోక్ అదాలత్‌లో ఒకసారి కేసు పరిష్కారమైతే ఆ తీర్పుకు సుప్రీంకోర్టు తీర్పుతో సమానమైన చట్టబద్ధత ఉంటుందని వివరించారు. ప్రజలు తమ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో పులివెందుల డీఎస్పీ మురళీనాయక్, వేంపల్లి సీఐ నరసింహులు, పులివెందుల రూరల్ ఎస్ఐ శాంతిలాల్, వేముల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ గంగాధర్‌రెడ్డి, తొండూరు ఎస్ఐ ఎం. నాగిరెడ్డి, సింహాద్రిపురం పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది అరుణ, సూపరింటెండెంట్ రాఘవేంద్రనాయక్, విజయ్ తదితరులు పాల్గొన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసులు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు జడ్జి సూచించారు.

# యువతకు 20 లక్షల ఉద్యో గాలు ఎక్కడ

## నెలకు రూ.3,000 నిరుద్యో గ భృతి ఎప్పుడు ఇస్తారు- కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి

ప్రజాభూమి, కడప సిటీ :

యువతకు 20 లక్షల ఉద్యో గాలు కల్పిస్తామని, ప్రతి నెల రూ.3,000 నిరుద్యోగ భృతి అందజేస్తామని ఎన్నికల స మయంలో హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఆ హా మీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి.విజయ జ్యోతి విమర్శించారు. 2024 ఎ న్నికల సందర్భంగా విడుదలచేసినప్రజాగళం,కూటమి ఉమ్మడి మేనిఫెస్టో, సూపర్ సిక్స్ హామీలలో భాగంగా యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, నిరుద్య గులకు నెలకు రూ.3,000 నిరుద్యోగభృతిఅందిస్తామని హామీ ఇచ్చారని ఆమె గుర్తు చేశారు.ప్రభుత్వం ఏర్పడి సుమారు 2 సంవత్సరాల 2 నెలల 22 రోజులు గడిచిన, 20 లక్షల ఉద్యోగాల హామీపై ప్రభుత్వం స్పష్టమైన కా ర్యాచరణ చూపలేదని ఆమె అన్నారు.మెగా డీఎస్సీ 20 25 ద్వారా 16,347 పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టినప్పటికీ,ఆ ప్రక్రియ వివాదాలు, గం దరగోళంతో కొనసాగుతుంది ని ఆమె పేర్కొన్నారు.2026 జాబ్ క్యాలెండర్లో 10,600 పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఉ త్తర్వులు జారీ చేసింది, ఈ 10,600 పోస్టులు ఇంకా భర్తీ చేయాల్సి ఉన్న నే ప థ్యంలో, ఇప్పటివరకు భర్తీ చేసిన పోస్టులను16,347గా మాత్రమే పరిగణిస్తే,20 ల క్షల ఉద్యోగాల హామీతో పో లిస్తే సుమారు 0.82 శాతం మాత్రమే అవుతుందని ఆ మె తెలిపారు. 10,600 పో స్టులు కూడా భర్తీ అయిన తరువాత మొత్తం 26,947 పోస్టులు, అంటే సుమారు 1.35 శాతం మాత్రమే 20 లక్షల హామీలో భాగంగా నె రవేరినట్లవుతుందని విజయ జ్యోతి స్పష్టం చేశారు. ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న లక్షలాది మంది యువతకు ప్రభుత్వం సమా ధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కూట మి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని,20 ల క్షల ఉద్యోగాల భర్తీకి స్పష్టమైన కాలపట్టిక ప్రకటించా లని,అర్హులైన నిరుద్యోగ యువతకు నెలకు 3000 నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తు న్నామని ఎన్ డి విజయ జ్యోతి తెలిపారు.



# కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## --నేత్ర ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన



ప్రజాభూమి, హిందూపురం టౌన్

సర్వేంద్రియాణాం నయనం ప్రధానం అన్నట్లుగా మనిషి జీవితంలో కళ్లకు ఎంతో ప్రాధాన్యత ఉందని నేత్ర వైద్యాధికారి ఎం.వి. సుబ్బారావు పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న నేత్ర ఆరోగ్య పక్షోత్సవాల్లో భాగంగా స్థానిక పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు మున్సిపల్ ఓరియంటల్ పాఠశాలలో గురువారం విద్యార్థులకు నేత్ర ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎం.వి. సుబ్బారావు మాట్లాడుతూ, రోజువారీ జీవితంలో కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేత్రాల ఆరోగ్యం, కంటి వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా ఎక్కువ సమయం దృశ్య తెరలను చూడటం వల్ల కళ్లపై పడే ప్రభావాన్ని తగ్గించేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. నేత్రదానం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. నేత్రదానం ద్వారాచూపు కోల్పోయిన వారికి వెలుగును ప్రసాదించవచ్చని, మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా మరొకరి జీవితంలో వెలుగులు నింపవచ్చని తెలిపారు. నేత్రదానంపై ప్రజల్లో మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. పెన్నోబులం, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# 35 మంది విద్యా వాలంటీర్ల నియామకం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధనను మరింత పటిష్టం చేసేందుకు 35 మంది అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల (విద్యా వాలంటీర్ల) నియామకానికి జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) అనుమతి మంజూరు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి గంగప్ప తెలిపారు. ఈ మేరకు గురువారం కొంతమంది అభ్యర్థులకు నియామక ఉత్తర్వుల ప్రతులను అందజేశారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను అధిగమించేందుకు అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల సేవలను వినియోగించనున్నట్లు తెలిపారు. నియామక ఉత్తర్వులు అందుకున్న వారు తమకు కేటాయించిన సంబంధిత పాఠశాలల్లో విధుల్లో చేరాల్సి ఉంటుందని పేర్కొన్నారు. శుక్రవారం కృష్ణాష్టమి సందర్భంగా పాఠశాలలకు సెలవు ఉన్నందున, శనివారం అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులను కలిసి విధుల్లో చేరాలని ఎంఈఓ గంగప్ప సూచించారు. పాఠశాలలో చేరిన అనంతరం ప్రధానోపాధ్యాయుల సూచనల మేరకు విద్యార్థులకు బోధనా కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు.

# విగ్రహం ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

## -ఎస్ ఐ కే ప్రసాద్



ప్రజా భూమి శింగనమల

మండలలో పరిధి గ్రామాల్లో వినాయక చవితి పురస్కరించుకొని ఏర్పాటు చేస్తున్న వినాయక విగ్రహాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని శింగనమల ఎస్ ఐ ప్రసాద్ తెలియజేశారు. ఈ మేరకు గురువారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల తో సమావేశంలో,మాట్లాడుతూవినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామాల్లో పలు వీధుల్లో భక్తులు వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీ. విగ్రహాలు ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా పోలీస్ శాఖ నుంచి అనుమతులు తీసుకోవాలన్నారు. అదేవిధంగా విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు మండపాలు వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కాకుండా విద్యుత్ శాఖ నుంచి అనుమతి తీసుకోవాలన్నారు. ముఖ్యంగా విగ్రహాలు ఏర్పాటు చేసేవారు బృందం కొన్ని విషయాలను పాటించాలన్నారు. విగ్రహం నిలబెట్టే వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా విగ్రహాల వద్ద సౌండ్ బాక్సులు పెద్ద లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. విగ్రహం నిలబెట్టే ప్రతి ఒక్కరూ మూడు రోజుల లోపల నిమజ్జనం చేయాలన్నారు. నిమజ్జనం రోజు సాయంత్రం 6 గంటల లోపల నిమజ్జనం చేసుకోవాలన్నారు. నిమజ్జనం రోజు ఎలాంటి డీజేలు టపాసులు లేకుండా శాంతియుతంగా నిమజ్జనం చేసే విధంగా కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నామని గ్రామాల్లో రోడ్లపై తాళ్లు పట్టుకొని బలవంత వసూళ్లు చేయరాదని తెలియజేశారు. రోడ్లపై తాళ్లు పట్టి వసూళ్లు చేయడం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని సూచించారు. వినాయక చవితి పండుగలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోకుండా ఫిగర్ కమిటీ సభ్యులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. వినాయక చవితి పండుగలు ఘర్షణలు చోటు చేసుకుంటే అందుకు కమిటీ సభ్యులే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని సూచించారు.

# ఆర్జీయూకేటీ ఆర్కే వ్యాలీ క్యాంపస్‌లో అధ్యాపకులకు అదనపు బాధ్యతలు



ప్రజాభూమి, వేంపల్లె

రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) ఆర్కే వ్యాలీ క్యాంపస్‌లో పలువురు అధ్యాపకులకు అదనపు బాధ్యతలు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. పలువురు అధ్యాపకులకు వివిధ విభాగాల బాధ్యతలు అప్పగించారు. ఫిజిక్స్ విభాగాధిపతి డాక్టర్ ఎం. భాస్కరయ్యను పరిశోధన, అభివృద్ధి విభాగంతో పాటు ఉన్నత విద్య, పోటీ పరీక్షల విభాగాలకు కోఆర్డినేటర్‌గా నియమించారు. బయాలజీ విభాగం అధ్యాపకుడు డాక్టర్ ఏ. జోబ్ రోజర్ బిన్నీని ఎస్టాబ్లిష్‌మెంట్ కోఆర్డినేటర్‌గా, కెమిస్ట్రీ విభాగాధిపతి ఏ.వి. దుర్గా కిషోర్ రెడ్డిని అసోసియేట్ ఎస్టాబ్లిష్‌మెంట్ కోఆర్డినేటర్‌గా నియమించారు. మ్యాథమెటిక్స్ విభాగం అధ్యాపకురాలు డాక్టర్ జె. దీప్తిని చీఫ్ మెస్ కోఆర్డినేటర్‌గా, లైబ్రరీ విభాగం అసిస్టెంట్ లైబ్రేరియన్ డాక్టర్ డి. కోనప్పను ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ కోఆర్డినేటర్‌గా నియమించారు. కంప్యూటర్ సైన్స్ విభాగం అధ్యాపకురాలు పి. ఉదయ్ శ్రీని పూర్వ విద్యార్థుల వ్యవహారాలు, విస్తరణ కార్యక్రమాల కోఆర్డినేటర్‌గా నియమించారు. మేనేజ్‌మెంట్ విభాగం అధ్యాపకుడు డాక్టర్ కే. కళ్యాణ్ చక్రవర్తిని సమాచార హక్కు చట్ట విభాగం కోఆర్డినేటర్‌గా, ఐటీ విభాగం మెంటార్ ఎస్. రామకృష్ణను డైరెక్టర్ పర్సనల్ అసిస్టెంట్‌గా నియమించారు. మహబూబ్ భాషాకు ప్రజా సంబంధాలు, ప్రచారం, మీడియా సమాచార మార్పిడిని సమన్వయం చేసే బాధ్యతలను అప్పగించారు. అధ్యాపకులు తమ బోధనా విధులతో పాటు అప్పగించిన అదనపు బాధ్యతలను నిర్వహిస్తారని అధికారులు తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన అధ్యాపకులను అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# ఆకట్టుకున్న కృష్ణాష్టమి వేడుకలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో ఏజీఎం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ ఇంచార్జి అనిత మాట్లాడుతూ, శ్రీ కృష్ణ పరమాత్మ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని తెలిపారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులు గోపిక, శ్రీ కృష్ణ వేషధారులు ఎంతగానో ఆకట్టుకున్నాయి, విద్యార్థులచే ఉట్టి కొట్టే కార్యక్రమం అందరిని ఆకట్టుకొన్నది .ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పరిపాలన అధికారి ప్రభాకర్ రెడ్డి, డీన్ నాగరాజు ప్రైమరీ ఇంచార్జి కాత్యాయిని, అరుణ, ప్రి ప్రైమరీ ఇంచార్జి శ్వేతా, నవతా, వ్యాయామ ఉపాధ్యాయురాలు మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకంతోనే మనుగడ

## -70 ఏళ్లు పూర్తి చేసుకున్న ఎల్ఐసి సంస్థ.




ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఏదైనా ఒక సంస్థ అభివృద్ధి చెందాలంటే ప్రజల నమ్మకం ఎంతో అవసరమని, ఆ నమ్మకాన్ని ఎల్ఐసి సంస్థ చూరగొందని వక్తలు పేర్కొన్నారు. ఇన్సూరెన్స్ రంగంలో ప్రభుత్వ 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక ఎల్ఐసి కార్యాలయం నుండి ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ, ప్రభుత్వ రంగ సంస్థ ఎల్ఐసి 70 సంవత్సరాలు దేశంలోని ప్రజలకి విశిష్ట సేవలు అందించిందని లక్షలాదిమంది ఖాతాదారులకు భీమా సౌకర్యం కల్పించే ప్రథమ స్థానంలో నిలిచిందని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలకు వినూత్నమైన పాలసీలను అమలు చేస్తూ ఎప్పటికప్పుడు ప్రీమియందారులకు విశిష్టమైన సేవలను అందిస్తోందని తెలిపారు. ప్రజల సొమ్ముకు ఎల్ఐసి సంస్థ భరోసా ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివోలు దుర్గాప్రసాద్, రామకృష్ణ, ఎల్ఐసి సిబ్బంది, ఎల్ఐసి ఆల్ ఇండియా ఆర్గనైజర్ కదిరప్ప ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈ పంట నమోదు కి ఈనెల 15 ఆఖరి తేదీ-ఏవో కాత్యాయని

ప్రజాభూమి, పుట్లూరు. పుట్లూరు మండలం నందు పంట సాగు చేసిన రైతులందరూ ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాల్సిందిగా ఏవో కాత్యాయనికోరడమైనది. పంట నమోదు కొరకు రైతు సేవ కేంద్రం సంప్రదించవలసినదిగా ఆమె కోరారు . పంట వేసిన రైతులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేసుకోవలసిందిగా తెలియజేయడమైనది.

# హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందిన పుట్లూరు కానిస్టేబుల్ బొగ్గు రమేష్



ప్రజాభూమి, పుట్లూరు

శింగనమల నియోజకవర్గం లోని పుట్లూరు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న బొగ్గు రమేష్ పి.సి నెంబర్ 1616 హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందాడు. ప్రమోషన్ పొందిన కానిస్టేబుల్ రమేష్ ను పుట్లూరు పోలీస్ స్టేషన్లో ఎస్సై, కానిస్టేబులు ఘనంగా గురువారం సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాజీమార్గంపై అవగాహన కల్పించండి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

న్యాయవాదులు రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకుంటే చేకూరే ప్రయోజనాలను కక్షదారులకు వివరించాలని అదనపు జిల్లా జడ్జి వెంకటేశ్వరరావు సూచించారు. గురువారం స్థానిక అదనపు జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహణపై న్యాయవాదులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఈ నెల 12వ తేదీన జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. వీలైనంత ఎక్కువ సంఖ్యలో న్యాయవాదులు కేసుల పరిష్కారానికి సహకారం అందించాలన్నారు. చెక్ బౌన్స్ కేసులు, భరణం, ప్రమాద బీమా, మున్సిపల్, బ్యాంకులు, బిఎస్ఎన్ఎల్, సివిల్ తగాదా కేసులు, రాజీ కాదగిన క్రిమినల్ కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. అనేకమంది కక్షిదారులకు లోక్ అదాలత్ పై అవగాహన ఉండదని, న్యాయవాదులు సమన్వయంతో అవగాహన కల్పించి కేసులను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు సుదర్శన్, కార్యదర్శి కృష్ణమూర్తి, ఏజీపీ రామచంద్రప్ప, న్యాయవాదులు కోదండ రామారావు, శ్రీనివాస్ రెడ్డి, సిద్దు, రాజశేఖర్, గోపాల్, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# శిరిడి సాయిబాబాకి విశేష పూజలు

## ప్రత్యేక అలంకరణలో సాయినాధుడు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. శ్రావణమాస సందర్భంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# కణంపల్లిలో పోలీసుల నాకాబందీ


## - చట్టవిరుద్ధ కార్యకలాపాలపై హెచ్చరిక



ప్రజాభూమి, పులివెందుల

గ్రామంలో ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అర్బన్ సీఐ పురుషోత్తం రాజు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, పులివెందుల డీఎస్పీ బి.మురళి పర్యవేక్షణలో గురువారం కణంపల్లి గ్రామంలో నాకాబందీ నిర్వహించారు. అర్బన్ సీఐ పురుషోత్తం రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో సరైన రికార్డులు లేని రెండు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అలాగే గ్రామంలోని సమస్యాత్మక వ్యక్తులు, రౌడీషీటర్లను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పనులకు ఆటంకం కలిగించి నా, నిర్మాణ సామగ్రిని దొంగిలించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.గ్రామస్తులకు సైబర్ నేరాలు, దొంగతనాలు, అక్రమ సారా, రోడ్డు ప్రమాదాలు, క్రికెట్ బెట్టింగ్, గంజాయి వంటి అంశాలపై అవగాహన కల్పించి, శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పులివెందుల రూరల్ సీఐ శాంతిలాల్, వేంపల్లి సీఐ నరసింహులు, ఆర్కేవ్యాలీ సీఐ శంకర్‌రెడ్డి, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు: వైఎస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా పలుచోట్ల నిర్వహించిన రక్తదాన శిబిరాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.గురువారం ఆయన మాట్లాడుతూ, రక్తదానం వల్ల మరొకరి ప్రాణాలు కాపాడిన వారమవుతామని అన్నారు. ఒక్క పిలుపుతో 223 మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని, రక్తదాతలందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలిపారు.

# ప్రజాభూమి

జనరల్

శుక్రవారం, సెప్టెంబర్ 04, 2026




# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను గడువులోగా పూర్తి చేసేలా చర్యలు

### సీఈఓ వీడియో కాన్ఫరెన్స్‌లో కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజి

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా పెండింగ్‌లో ఉన్న విచారణలను, ఇతర ప్రక్రియలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి తెలిపారు.గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) వివేక్ యాదవ్ జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కృష్ణాజిల్లా నుంచి జిల్లా కలెక్టర్ డీకే బాలాజి, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ తో కలిసి పాల్గొని జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల జాబితాకు సంబంధించి 16.49 శాతం విచారణలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. గన్నవరం ప్రాంతంలో 24 శాతం విచారణలు పెండింగ్‌లో ఉండగా, వాటిని వేగవంతం చేసేందుకు అదనంగా ఏఈఆర్ఓ లను నియమించినట్లు చెప్పారు. గన్నవరం మినహా మిగిలిన ప్రాంతాల్లో విచారణ ప్రక్రియను సెప్టెంబర్ 10 నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. గన్నవరం ప్రాంతానికి మాత్రం మరో ఐదు రోజుల అదనపు సమయం అవసరమవుతుందని వివరించారు.ఫారమ్‌లకు సంబంధించి ఫారమ్-8 వరకు ప్రక్రియను ప్రస్తుతం డ్రైరన్ తరహాలో నిర్వహిస్తున్నామని, జిల్లాలో అధిక సంఖ్యలో ఫారమ్‌లను ప్రాసెస్ చేస్తున్నందున వాటి సంఖ్య ఎక్కువగా కనిపిస్తోందని తెలిపారు. ఫారమ్-6, ఫారమ్-7 ప్రక్రియలు కూడా సజావుగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో మిగిలిన అన్ని పనులను సెప్టెంబర్ 15 నాటికి దాదాపుగా పూర్తి చేసేలా అధికారులు సమ న్వ యంతో పనిచేస్తున్నారని జిల్లా కలెక్టర్ తెలి పారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధి కారి కే శ్రీధర్ రెడ్డి, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.





## అన్నదానానికి లక్ష రూపాయలు విరాళం

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

అమ్మవారి అన్నదానం విభాగమునకు కోట సాంబశివరావు గ రూ.1,00,000/- విరాళము సమర్పణ : సిరి నగర్ విజయవాడ వాస్తవ్యులు ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గమ్మ అమ్మ వారికి భక్తిశ్రద్ధలతో విరాళము సమర్పించారు. ఈ విరాళమును ఆలయ అధికారులు మరియు ఆలయ అర్చక స్వాముల సమక్షంలో భక్తిపూర్వకంగా అందజేశారు.

## కానూరు గ్రామసభలో ఎస్సీ, ఎస్టి, బీసీ ఓటర్ల జాబితాకు ఆమోదం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణ జిల్లా మచిలీపట్నం నార్త్ మండలం కానూరు గ్రామంలోని 'స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డ్' కార్యాలయం వేదికగా ఓటర్ల విభజనపై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ప్రత్యేక అధికారి M. V. S. దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కృష్ణ జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ... ఎన్నికల సంఘం ఉత్తర్వుల ప్రకారం ప్రతి పంచాయతీలో SC, ST, BC ఓటర్లను గుర్తించి, గ్రామసభల ద్వారా ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.కానూరు ఓటర్ల అధికారిక గణాంకాలు:గ్రామసభలో ప్రకటించిన గణాంకాల ప్రకారం కానూరు పంచాయతీలో సామాజిక వర్గాల వారీగా ఓటర్ వివరాలు:BC ఓటర్లు: 1,233OC ఓటర్లు: 895SC ఓటర్లు: 54ST ఓటర్లు: 1 ప్రకటించిన ఈ ఓటర్ల జాబితాపై గ్రామస్థుల నుంచి ఎలాంటి అభ్యంతరాలు రాకపోవడంతో, జాబితాను గ్రామసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వర ప్రసాద్, VRO సుబ్బయ్య దాస్, పీత రాము, దివి మహేష్, బొమ్మిడి పెద్ద ఏడుకొండలు, గోపు వెంకట రమణ, మోకా రాజు, ఆముదలపల్లి వెంకటేశ్వరరావు, శేరు నర్సింహాస్వామి, కమ్మగట్టి బాబురావు, చీటికీనేటి సీతారామయ్య, జొన్నల నాగమల్లేశ్వర రావు, పట్టపు శివన్నారాయణ, సిద్దిరెడ్డి పాండురంగరావు, గోకపై విజయ్ లతో పాటు స్వర్ణ గ్రామ సిబ్బంది, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, బుక్ కీపర్లు పాల్గొన్నారు.

## ధాన్యం నిల్వ చేసిన రైతులకు రైతుబంధు రుణ సదుపాయం

### రూ.2 లక్షల రుణ చెక్కు అందజేసిన ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు

ప్రజాభూమి ప్రతినిధి / అవనిగడ్డ

దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని నాగాయలంక మార్కెట్ యార్డులో ధాన్యం నిల్వ చేసిన రైతులకు రైతుబంధు పథకం ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు తెలిపారు.ఈ సందర్భంగా అవనిగడ్డకు చెందిన రైతు అన్నపరెడ్డి వెంకటేశ్వరరావుకు రూ.2 లక్షల రుణాన్ని చెక్కు రూపంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు అందజేశారు. రుణం పొందిన రైతుకు ఆరు నెలల వరకు ఎటువంటి వడ్డీ చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు.ప్రస్తుతం నాగాయలంక మార్కెట్ యార్డులో ధాన్యం నిల్వ ఉంచిన రైతులు ఈ రుణ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని, ఇకపై ధాన్యం నిల్వ చేసే రైతులకు కూడా తక్కువ వ్యవధిలోనే రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.2026–27 ఆర్థిక సంవత్సరానికి దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో రైతులకు రైతుబంధు పథకం కింద రుణాలు మంజూరు చేసేందుకు రూ.2 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. మోపిదేవి, నాగాయలంక, అవనిగడ్డ, కోడూరు మండ లాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొల్లూరి వెంకటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, పాలకవర్గ సభ్యులు, కార్యదర్శి కె. శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.



## సబ్‌ఆర్డినేట్ లెజిస్లేషన్ కమిటీ తొలి సమావేశం

### అధ్యక్షత వహించిన ఎంపీ వల్లభనేని బాలశౌరి

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా



లోక్‌సభ సబ్‌ఆర్డినేట్ లెజిస్లేషన్ కమిటీ తొలి సమావేశం న్యూఢిల్లీలో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి కమిటీ ఛైర్మన్, పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి అధ్యక్షత వహించారు. ఇటీవల వరుసగా ఆరవసారి ఈ ప్రతిష్టాత్మక కమిటీ ఛైర్మన్‌గా ఆయన నియమితులైన సంగతి తెలిసిందే.ఈ ప్రారంభ సమావేశంలో కేంద్ర మత్స్యశాఖ ఉన్నతాధికారులు కమిటీ ఎదుట హాజరయ్యారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ పరిధిలోని వివిధ చట్టాలు, వాటి కింద రూపొందించిన అనుబంధ నిబంధనలు (సబ్‌ఆర్డినేట్ లెజిస్లేషన్), ప్రస్తుతం అమలవుతున్న తీరుపై ఛైర్మన్ బాలశౌరి అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. చట్టాల అమలు, నిబంధనల పారదర్శకతపై అధికారులకు పలు సూచనలు చేశారు.

## భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు





ప్రజాభూమి ప్రతినిధి ,ఇబ్రహీంపట్నం

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఇబ్ర హీంపట్నం సెయింట్ జేవియర్ విద్యా ర్థులు అంగరంగ వైభవంగా నిర్వ హించారు. విద్యార్థులు సాంప్ర దాయ దుస్తులు ధరించి తల్లిదండ్రులను , ఉపాధ్యాయులను,ఉత్సాహ పరిచారు. ప్రిన్సిపాల్ గంగాధర్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన వేడుకల్లో చిన్ని చిన్ని కృష్ణులు ఉట్టికొట్టి ఉత్సాహ పరిచారు. పూర్వికులు ఆన వా యితీగా ఆచరించే పండుగలతోనే ఆత్మీయత, ఆనందమని అన్నారు., చిన్నారులు పెద్ద సంఖ్య లో ఉట్టికొట్టడం, కోలాటం, మ్యూజికల్ నైట్‌లో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జనసేనాని జన్మదిన వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు

**బండి రామకృష్ణ, మచిలీపట్నం జనసేన ఇంచార్జ్ & కృష్ణా జిల్లా DCMS ఛైర్మన్**



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలను మచిలీపట్నం నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్, కృష్ణా జిల్లా DCMS ఛైర్మన్ బండి రామకృష్ణ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేడుకల విజయంలో కీలక పాత్ర పోషించిన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు మరియు అభిమానుల అంకితభావం, సమన్వయం అభినందనీయమని కొనియాడారు.ముఖ్యమైన పాయింట్లు: ఐక్యతకు ప్రతిరూపం: ఈ వేడుకలు కేవలం ఒక పుట్టినరోజు వేడుక మాత్రమే కాదని, జనసేన కుటుంబం యొక్క ఐక్యత, క్రమశిక్షణ మరియు అంకితభావానికి నిదర్శనమని బండి రామకృష్ణ పేర్కొన్నారు.ప్రజలే పార్టీ బలం: ప్రతి ప్రాంతంలో ప్రజల భాగస్వామ్యంతో ఈ వేడుకలు విజయవంతమయ్యాయని, ప్రజలతో కలిసి నడిచే ప్రతి కార్యకర్తే జనసేన అసలైన బలమని వ్యాఖ్యా నించారు. కార్యకర్తలకు పిలుపు: ఇదే ఉత్సాహంతో జనసేనాని పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను, సంక్షేమ ఆలోచనలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, మచిలీపట్నం నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అందరూ కలసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమాలను దిగ్విజయం చేసిన నాయకులకు, కార్యకర్తలకు, వీరమహిళలకు, అభిమానులకు మరియు మచిలీపట్నం ప్రజలకు ఆయన మరొకసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## విజ్ఞాన్ హై స్కూల్లో వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

జగ్గయ్యపేట, ప్రజాభూమి



దుష్ట శిక్షణ ,శిష్ట రక్షణ కోసం అవతరించిన మహానుభావుడు శ్రీకృష్ణుడని విజ్ఞాన్ హై స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి అన్నారు. శ్రీ కృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకొని విజ్ఞాన్ హై స్కూల్ నందు గురు వారం వేడుకలు కనుల పండుగగా జరిగాయి. స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి మాట్లాడుతూ భారతీ య సంప్ర దాయంలో అన్ని మతాల సారం ఒకటేనని , కనుకనే మన పాఠశాలలో అన్ని పండు గల విశిష్టతలను తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో అన్ని మతాల వేడుకలను జరుపుతామని, ఈ ప్రత్యేక వేడుకను పురస్కరించుకొని చిన్నారులు రాధా కృష్ణుల వేషధారణలో వచ్చి పండుగ వాతావరణంతో నింపారని తెలిపారు. పండుగ విశిష్టతను వివరిస్తూ దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కొరకు శ్రీ కృష్ణ భగవానుడు భూలోకంలో అవతరించారని, మహా భారత సంగ్రా మంలో నీతి , న్యాయం , ధర్మం వైపు పోరాడి పాండ వులను గెలిపించిన తీరు మనందరికీ ఆదర్శప్రాయమని, అష్టగర్భాంగా దేవకీ, వసు దేవులకు జన్మించి మేనమామ అయిన కంసుని శిక్షించటం , లోక కళ్యాణార్థం పాండ వులకు సహాయం చేయటం వంటి పనులతో మానవుల శ్రేయస్సు కోసం వెలుగొందిన దైవం శ్రీకృష్ణుడు అని తెలిపారు.



## పేద వర్గాలకు మెరుగైన వైద్యం అందించాలి

### ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందితే పేదలకు ఆర్థిక భారం తప్పుతుంది: కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశా

జగ్గయ్యపేట, ప్రజాభూమి :



జగ్గయ్యపేట ఏరియా ఆసుపత్రిలో పేదలు, సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించ డంతో పాటు ఆసుపత్రి పరిసరాలను ఎల్లప్పుడూ పరి శుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశా వైద్యాధికారులు, సిబ్బందిని ఆదేశించారు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశా జగ్గయ్యపేట ఏరియా ఆసుపత్రిని గురువారం ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని డయాలసిస్ సెంటర్, ల్యాబొరే టరీ, ఓపీ విభాగం, ఆబా జనరేషన్స్, వివిధ వార్డులు, ఇతర వైద్య విభాగాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి వారికి అందు తున్న వైద్య సేవలు, మందులు, పరీక్షలు, వైద్యుల అందుబాటు తదితర అంశాలపై ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన వైద్య సేవలను సకాలంలో అందించాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రి పనితీరులో క్యూఆర్ స్కాన్ వినియోగం తదితర అంశాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సేవలను సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశా వైద్యులతో మాట్లాడుతూ పేద, బలహీన వర్గాలకు నాణ్యమైన వైద్యం అందించినప్పుడే వారికి ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ, తగిన వైద్యం అందకపోతే పేదలు తప్పనిసరిగా ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని, తద్వారా వారు తీవ్ర ఆర్థిక భారాన్ని ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. అందువల్ల ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి సమర్థవంతమైన, నాణ్యమైన, మానవతా దృక్పథంతో కూడిన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు.

## కూనపురెడ్డి ప్రసాద్ కు మచిలీపట్నం బార్ అసోసియేషన్ ఘన నివాళులు

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా



మచిలీపట్నం బార్ అసోసియేషన్ సభ్యునిగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా 50 సంవత్సరాలు న్యాయ వ్యవస్థలో సేవలు అందించిన కూనపురెడ్డి వీర వెంకట సత్య ప్రసాద్ (నాని బాబు )కి గురువారం మచిలీపట్నం బార్ అసోసియేషన్ ఘనంగా నివాళులర్పించింది. బార్ అసోసియేషన్ అధ్యక్షులు తుంగల హరిబాబు ఉపాధ్యక్షులు శివకుమార్ ప్రధాన కార్యదర్శి సర్వా లలిత కుమారి ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ లో ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు న్యాయవాదులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాదు గురించి మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో అనేక ప్రాంతాలలో పబ్లిక్ ప్రాజెక్టు ఉండదు పనిచేసి పదవికి వన్నె తెచ్చారని అన్నారు. విజయవాడ ఏసీబీ కోర్టు మచిలీపట్నం ఎక్సైజ్ కోర్టులో పబ్లిక్ పాసిక్యూటర్ గా సమర్థవంతమైన ప్రతిభను చూపారని అన్నారు. 2011లో పదవీ విరమణ చేసిన తర్వాత 15 సంవత్సరాలు పాటు మచిలీపట్నం భార్ అసోసియేషన్ లో సభ్యునిగా కొనసాగుతూ అనేకమంది జూనియర్ న్యాయవాదులకు క్రిమినల్ కేసుల్లో మెలకువలను నేర్పించారని అన్నారు. కూనపరెడ్డి ప్రసాద్ ఆజాతశత్రువుగా అందరి మన్ననలు పొందారని అన్నారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పరసా మధుసూదనరావు,మట్ట రామదాసు, సీనియర్ న్యాయవాది పి.అమరేశ్వరరావు కూనపురెడ్డి గురించి ప్రసంగించారు. అనంతరం న్యాయవాదులు అందరు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జీ.వీ.ఎల్ నరసింహారావు సుధాబత్తుల మల్లేశ్వరరావు,వడ్డీ జితేంద్ర, కొట్టే రఘురాం, ఏ.సత్యనారాయణ, సిద్ధినేని సాయిబాబు, పుప్పాల కామేశ్వరరావు, అడపా మురళి తో పాటు మహిళా న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ బుద్ధాలపాలెం పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖాధికారి యు.వి. సుబ్బారావు

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి



మచిలీపట్నం మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ బుద్ధాల పాలెం పాఠశాలను జిల్లా విద్యా శాఖాధికారి యు.వి. సుబ్బా రావు గురువారం ఆకస్మి కంగా సందర్శించారు. పాఠ శాలలో బోధనా విధానాలు, విద్యార్థుల అభ్యసన స్థాయిని ఆయన నిశితంగా పరిశీలించారు.పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖిపదో తరగతి గదిని సందర్శించిన డీఈవో, విద్యార్థులతో నేరుగా ముచ్చటించారు. వివిధ సబ్జెక్టుల్లో వారి విషయ పరిజ్ఞానాన్ని, విద్యా పురోగతిని ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా విద్యార్థులు నిరంతరం సాధన చేయాలని దిశానిర్దేశం చేశారు.నోట్‌బుక్స్ పరిశీలన – ఉపాధ్యాయులకు ఆదేశాలువిద్యార్థుల నోట్‌బుక్స్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేసిన విద్యాశాఖాధికారి, పాఠ్యప్రణాళిక ప్రకారం బోధన సాగుతుందో లేదో సరిచూ శారు. ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా నోట్‌బుక్ కరెక్షన్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. విద్యా ర్థులు దొర్లించే తప్పులను గుర్తించి, వాటిని సరిదిద్దేలా సరైన సూచనలు ఇవ్వాలని, ప్రతి ఒక్కరి అభ్యసన పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.నాణ్యమైన భోజనమే లక్ష్యంపాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు, వంట గది పరిశుభ్రత, ఆహార తయారీ విధానాన్ని పరిశీలించారు. అనంతరం భోజనాన్ని స్వయంగా రుచి చూసి నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు రుచికరమైన, పరిశుభ్రమైన, పౌష్టికాహారాన్ని మాత్రమే అందించాలని, ఇందులో ఎలాంటి అలసత్వానికి తావులేదని స్పష్టం చేశారు. మిషన్ మార్చ్–2027 లక్ష్యాలపై సమీక్షఅనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో డీఈవో మాట్లాడారు:మిషన్ మార్చ్–2027: నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి పాఠశాల సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలి.100% హాజరు: పాఠశాలలో ప్రతి విద్యార్థి 100 శాతం హాజరు సాధించేలా చర్యలు చేపట్టాలి.తల్లిదండ్రులతో సమన్వయం: తరచూ బడికి రాని విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి, వారి తల్లిదండ్రులతో మాట్లాడి హాజరు శాతాన్ని పెంచాలి.

## రుద్రవరంలో హల్లెలూయ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా ఉచిత మంచినీటి పంపుల పంపిణీ

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి



మచిలీపట్నం మండలం రుద్రవరం గ్రామంలో మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో హల్లెలూయ మినిస్ట్రీస్, గుడివాడవారు గురువారం ఉచిత మంచినీటి పంపుల పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వ హిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హల్లెలూయ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు, ప్రముఖ సామాజిక సేవకులు వై. ఫిలిప్ విచ్చేశారు. వారి ఆధ్వర్యంలో గ్రామంలోని నిరుపేద, అర్హులైన కుటుంబాలకు ఉచితంగా మంచినీటి మోటార్ పంపులను అందజేశారు.

ఈ సందర్భంగా వై. ఫిలిప్ గారు మాట్లాడుతూ... "ఇటీవల కాలంలో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. పేద ప్రజలు త్రాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారి కష్టాలను గుర్తించి మా మినిస్ట్రీస్ తరపున ఈ చిన్న సహా యం చేస్తున్నాం. ఇది కేవలం పంపుల పంపిణీ మాత్రమే కాదు, ప్రజల దాహార్తిని తీర్చే ప్రయ త్నం" అని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరిన్ని గ్రామాల్లో విస్తరిస్తామని ఆయన హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా పాస్టర్ బి. రవి , చిన్నాపురం మరియు పాస్టర్ కె. నాని పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ హల్లెలూయ మినిస్ట్రీస్ వారు చేస్తున్న సేవలు అభినందనీయమని, కులమతాలకు అతీతంగా అందరికీ సహాయం చేయడం గొప్ప విషయమని కొనియాడారు. గ్రామస్తులకు దేవుని వాక్యాన్ని బోధించి, వారిని ఆశీర్వదించారు.ఉచితంగా నీటి పంపులు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. తమకున్న నీటి కష్టాలు తీరాయని, హల్లెలూయ మినిస్ట్రీస్ వారికి మరియు వై. ఫిలిప్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుమ్మడి అశ్వనికూమార్ గుమ్మడి జనార్దన గుమ్మడి కిరణ్ కూమార్ మరియు గ్రామస్తులు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, సంఘ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,oppsite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677.

## తాళ్లపూడి మండల వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా కొల్లి దుర్గారావు



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామ వైఎస్ఆర్సీపీ అధ్యక్షులుగా పార్టీ ఆవిర్భావం నుండి సీనియర్ నాయకులుగా కొనసాగుతూ, పార్టీకి విశిష్టమైన సేవలందిస్తూన్న కొల్లి దుర్గారావు ను మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగా కొవ్వూరు నియోజకవర్గం ఇంచార్జ్ తలారి వెంకట్రావు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భన తలారికి, పార్టీ అధిష్టానానికి ధన్యవాదములు తెలుపుతూ, పార్టీకి కట్టుబడి పని చేస్తానన్నారు.

# గిరిజన బిడ్డలపై చిన్నచూపు ప్రభుత్వ వైఖరి మారాలి

- అధికారుల పర్యవేక్షణ నిర్లక్ష్యం పిల్లల ప్రాణాలు...
- గిరిజన సంక్షేమ గురుకుల ఆశ్రమ పాఠశాలలో పిల్లలకు ఆరోగ్యం కరువు...
- కోతులగుట్ట గురుకుల పాఠశాలలో వరుస ఘటనలు
- ప్రిన్సిపల్, ఉపాధ్యాయుల తీరులో మార్పు రాకపోవడం దారుణం...
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి..
- ఆదివాసి గిరిజన సంఘం బాబు బొర్రయ్య డిమాండ్..







ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం

మండలంలోని కోతుల గుట్ట ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల కళాశాల పాఠశాలలో వరుసగా చోటుచేసుకుంటున్న ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆదివాసి గిరిజన సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. గతంలో ఇదే పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న తెల్లం జాహ్నవి ఆగస్టు 30వ తేదీన మృతి చెందిన ఘటన మరవక ముందే, మళ్లీ ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థినులు అస్వస్థతకు గురికావడం పాఠశాల నిర్వహణపై అనేక అనుమానాలకు తావిస్తోందని పేర్కొంది. సెప్టెంబర్ 2వ తేదీ సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో ఫుడ్ పాయిజన్ కారణంగా ఆరో తరగతి చదువుతున్న మడకం వైష్ణవి, సవలం దివ్య సహా ముగ్గురు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. పరిస్థితిని గమనించిన అనంతరం అర్ధరాత్రి సమయంలో తల్లిదండ్రులను పిలిపించి, కోతులగుట్ట వైద్యాధికారి తెలంగాణ రాష్ట్రం భద్రాచలం ఆసుపత్రికి రిఫర్ చేయడంతో అక్కడ విద్యార్థినులను చేర్పించినట్లు తెలిపారు. అయితే చికిత్స అనంతరం విద్యార్థినులు ఆసుపత్రిలో అబ్జర్వేషన్‌లో ఉన్న సమయంలో పాఠశాల ఉపాధ్యాయులు వారి పక్కన ఉండకుండా రాత్రికి రాత్రే తిరిగి వెళ్లడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ఆదివాసి గిరిజన సంఘం తీవ్రంగా విమర్శించింది. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత పట్ల కనీస బాధ్యత కూడా లేకుండా వ్యవహరించడం ఆందోళనకరమని పేర్కొంది. ఇప్పటికే ఆగస్టు 30న ఒక విద్యార్థిని మృతి చెందిన నేపథ్యంలో కూడా పాఠశాల ప్రిన్సిపల్, సంబంధిత ఉపాధ్యాయుల పనితీరులో మార్పు కనిపించకపోవడం తీవ్ర నిర్లక్ష్యమేనని ఆదివాసి గిరిజన సంఘం మండిపడింది. ఇకనైనా ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు తమ బాధ్యతను గుర్తించి వ్యవహరించాలి. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఆదివాసి గిరిజన సంఘం హెచ్చరించింది. పాఠశాలలో జరుగుతున్న వరుస ఘటనలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులుగా తేలిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్, పీవో అధికారులను ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేసింది.

# పవన్ కళ్యాణ్ ఆశయాలతో ముందుకు వెళదాం

- 12 కుటుంబాలకు జనసేన నేత నాగేంద్ర ఆర్థిక సహాయం.
- కాజులూరులో ఘనంగా పవన్ పుట్టినరోజు వేడుకలు.
- కాజులూరులో భారీ కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్న జనసేన శ్రేణులు.





ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు.

జనహృదయనేత ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టి ఓనరోజు వేడుకలు మండల కేంద్రమైన కాజులూరులో జనసేన యువనేత , డిఎన్ఎఫ్ వ్యవస్థాపకులు, దేగల నాగేంద్ర ఆధ్వర్యంలో అభిమానులు, జనసైనికుల మధ్య పండుగ వాతావరణంలో అత్యంత ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై పలుచోట్ల కేకులు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని తమ అభిమానాన్ని చాటుకున్నారు . ఈ వేడుకలలో భాగంగా తొలుత కాజులూరు మండల పరిధిలో కోలంక, కుయ్యేరు , దుగ్గుదద్రు , శీల, బంధనపూడి, గ్రామాల్లో జనసేన నాయకులు దేగల నాగేంద్ర,ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లు కలిసి ఆయా గ్రామాల్లో నాగేంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులతో కలిసి పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల కేంద్రమైన కాజులూరులో పార్టీ శ్రేణులతో భారీగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కాజులూరులో ఆసరాలేని 12 కుటుంబాలకు మూడు వేల రూపాయలు చొప్పున దేగల నాగేంద్ర ఫౌండేషన్ ద్వారా అందజేశారు. అలాగే ద్రాక్షారామం గ్రామంలో ఆసరాలేని ఇద్దరు పిల్లలను దత్తత తీసుకుని వారి బాధ్యత నాగేంద్ర తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ జనహృదయనేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకొని జనసేన నాయకులుగా పవన్ కళ్యాణ్ అభిమానగా నాగేంద్ర చేస్తున్న సేవలను చంద్రశేఖర్ ఈసందర్భంగా కొనియాడారు. నిరుపేదల పట్ల నాగేంద్రకు ఉన్న ఉదారస్వభావం ఎంతోమంది నిరుపేదలకు ప్రత్యక్షంగా సహాయపడడాన్ని చంద్రశేఖర్ ఈసందర్భంగా నాగేంద్రని అభినందించారు. అలాగే పవన్ కళ్యాణ్సమాజం పట్ల పూర్తి బాధ్యత, తీసుకున్న ప్రతి శాఖలోనూ తనదైన ముద్ర వేస్తూ, అభివృద్ధిని చేతల్లో చూపిస్తూ నేటి యువతకు ఆయన ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. అలాగే పార్టీలకతీతంగా ఆయన అభిమానులు ముందుకు వచ్చి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించడం తమకెంతో గర్వంగా ఉందని ఇన్చార్జి చంద్రశేఖర్ పేర్కొన్నారు. అభిమానులు, జనసైనికులు ఒకరికొకరు కేక్ తినిపించుకుని పవన్ కళ్యాణ్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన యువ నాయకుడు, ఎన్.ఆర్.ఐ దేగల నాగేంద్ర, బొండా వెంకన్న, జనసేన యువత అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణ, కొండ్రెడ్డి శ్రీనివాసరావు,కొండమూరి సత్యనారాయణ, బొండా వెంకట నరసింహనాయుడు, స్వరూప్, జగదీష్, అభిమానులు, జనసైనికులు, వీర మహిళలు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు .

# హత్య కేసులో నలుగురు నిందితులు అరెస్టు.

- కోర్టుకు తరలింపు రిమాండ్ విధించి జైలుకు తరలింపు.
- మిస్టరీ చేదించిన రామచంద్రపురం పోలీసులు





ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం.

రామచంద్రపురంలో భర్తను సందికాలుపొత్రంతో కొట్టి హత్య చేసిన భార్య ఘటన మిస్టరీ ఎట్టకేలకు పోలీసులు సేదించారు. వివాహేతర సంబంధం కారణంగా జరిగిన మర్డర్ గా ఈ కేసు ను గుర్తించిన రామచంద్రపురం పోలీసులు ఈ కేసులో నలుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు రామచంద్రపురం సి ఐ. ఎం. వెంకట నారాయణ వెల్లడించారు. ఈ మేరకు ఆయన గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి కొన్ని విషయాలు వెల్లడించారు. హత్యకు గురైన తంగేటి యల్లారావు భార్య ఉమాదేవితో చోడవరం గ్రామానికి చెందిన ప్రైవేట్ ఎలక్ట్రిషన్ రేవు పవన్ కళ్యాణ్ కు గత రెండేళ్లుగా పరిచయాలు ఉన్నాయిని దీంతో హత్య కు గురైన తంగేటి యల్లారావు తన భార్య ఉమాదేవి పై అనుమానం పెంచుకుని వేధిస్తుండడంతో, నాలుగు నెలల క్రితం రేవు పవన్ కళ్యాణ్ ఇద్దరినీ తీసుకుని వెళ్లి యల్లారావుకు వార్నింగ్ ఇచ్చాడని పేర్కొన్నారు అయినా యల్లారావు వేధింపులు తగ్గకపోవడంతో హత్య చేయడానికి ఒక పథకాన్ని రూపొందించారని ఇందులో భాగంగా గత నెల 24న రాత్రి రేవు పవన్ కళ్యాణ్ తన బంధువు రేవు వీరబాబు, కొమరపు తరుణ్ కుమార్ లను తన మోటార్ సైకిల్ పై తీసుకొని వచ్చి యల్లా రావును చంపమని ఉమాదేవి ఇంట్లో లోపలికి పంపించాడంతో అప్పటికే భర్తతో గొడవ పడడానికి సిద్ధంగా ఉన్న ఉమాదేవితో కలిసి యల్లా రావును కింద పడవేసి చేతులు, కాళ్లను వాళ్ళిద్దరూ గట్టిగా పట్టుకోవడంతో ఉమాదేవి మంచం కింద ఉన్న సందికాలు పొత్రం తీసుకుని భర్త యల్లారావు పై దాడి చేసి విచక్షరహితంగా బలం గా కొట్టేసినట్లు విచారణలో తేలినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా వారిద్దరూ కూడా అదే రాయితో బలంగా కొట్టడం తో యల్లారావు స్పృహ కోల్పోయి మృతి చెందినట్లు పేర్కొన్నారు. దీంతో తన భర్తది సహజ మరణం అని నమ్మించడానికి భార్య ఉమాదేవి ప్రయత్నించినప్పటికీ,యల్లారావు శరీరంపై ఉన్న గాయాలు,సీసీటీవీ ఫుటేజ్, కాల్ డేటా,ఇతర ఆధారాలు నిందితులను గుర్తించడానికి దోహదపడ్డాయని సిఐ వెంకటనారాయణ తెలిపారు ఈ కేసులో ఎ వన్ ముద్దాయి ఉమాదేవితో పాటు రేవు పవన్ కళ్యాణ్,రేవు వీరబాబు, కొమరపు తరుణ్ కుమార్ రిమాండ్ విధించి జైలుకు పంపినట్లు తెలిపారు.

## ఇంటికే వెళ్లి వృద్ధురాలికి పింఛన్ అందజేత



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

చిన్న ఆగిరిపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీకాంతమ్మ వణుకూరులోని బంధువుల ఇంటికి వెళ్లి అక్కడ అస్వస్థతకు గురై మంచానికే పరిమితమయ్యారు. దీంతో పింఛన్ తీసుకునేందుకు రాలేకపోవడంతో, గ్రామానికి చెందిన వెటర్నరీ అసిస్టెంట్ ధారం జ్యోతి గురువారం వణుకూరులోని ఆమె వద్దకు వెళ్లి వృద్ధాప్య పింఛన్ అందజేశారు. వృద్ధులు పింఛన్ కోసం ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో అబ్దుల్ సలాం తెలిపారు.

### గోదావరి పుష్కరాల నేపథ్యంలో

# పర్యాటక అభివృద్ధికి అనువైన ప్రాంతాల పరిశీలన

**– జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్**



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని కొవ్వూరు పరిసర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధికి గుర్తించిన భూములు, ప్రాంతాలను జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ గురువారం సాయంత్రం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ వెంట కొవ్వూరు ఆర్డీవో కె. ఆనందరావు, తహసీల్దార్ డి. దుర్గా ప్రసాద్, ఇతర అధికారులతో కలిసి హెవలాక్ బ్రిడ్జి పరిసరాలు, గోదావరి తీర ప్రాంతాలు, పుష్కరాల సందర్భంగా అభివృద్ధి చేయదగిన ఇతర ప్రదేశాలను సందర్శించారు. ఆయా ప్రాంతాల్లో ప్రస్తుతం ఉన్న వసతులు, భౌగోళిక పరిస్థితులు, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములు, రహదారి సౌకర్యం, భక్తులు, పర్యాటకుల రాకపోకలకు అనుకూలత వంటి అంశాలను క్షేత్రస్థాయిలో జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. 2027 గోదావరి పుష్కరాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న నేపథ్యంలో కొవ్వూరు ప్రాంతాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమగ్రంగా పరిశీలిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ తెలిపారు. పుష్కరాలకు వచ్చే భక్తులు, పర్యాటకులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేలా గోదావరి తీర ప్రాంతాల అభివృద్ధి, పర్యాటక మౌలిక వసతుల కల్పన, పార్కింగ్, రహదారులు, పారిశుద్ధ్యం తదితర అంశాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరాన్ని అధికారులకు సూచించామన్నారు. పర్యాటక అభివృద్ధికి అనువైన ప్రాంతాలను ఖచ్చితంగా గుర్తించి, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు.

## ఆదివాసి బిడ్డపై అత్యాచారం చేసి హత్యచేసిన నిందితుడ్ని కఠినంగా శిక్షించాలి




ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.

హైదరాబాదులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్నటువంటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలానికి చెందిన చౌటుగూడెం గ్రామస్తురాలు ఉకె శిరీష అను ఆదివాసి బిడ్డ అత్యాచారానికి గురై హత్య చేయబడిన పాసవిక ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, నిందితుడ్ని కఠినంగా శిక్షించాలని ఆదివాసీ సంఘాలు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు, విద్యార్థిని విద్యార్థులు మండల ప్రజానీకం డిమాండ్ చేశారు. ఆదివాసి బిడ్డ అత్యాచారానికి గురై హత్య చేయబడిన పాసవిక ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, గురువారం రేఖపల్లి గ్రామంలోని సెంటర్లో కొవ్వొత్తులు వెలిగించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మృతి చెందింన ఆదివాసి బిడ్డ ఉకె శిరీష పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని, ప్రభుత్వం వెంటనే నిందితుడిని కఠినంగా శిక్షించాలని, మృతురాలి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, తెలంగాణ ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ దేశీయ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ఆదివాసీ సంఘాలు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు, విద్యార్థిని విద్యార్థులు, మండల ప్రజానీకం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

రావులపాలెంలోని శ్రీ చైతన్య స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో ఆకట్టుకోగా, ఉట్టికొట్టే కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కోనసీమ రీజనల్ ఇన్‌చార్జ్ ఎం.వి.ఎల్. నరేష్ మాట్లాడుతూ, శ్రీకృష్ణుని బాల్యం ఎంతో అద్భుతమైనదని, భగవద్గీత ద్వారా మానవాళికి అమూల్యమైన జ్ఞానాన్ని అందించిన జగద్గురు శ్రీకృష్ణుడని పేర్కొన్నారు. ఆయన బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రిన్సిపాల్ జగదీష్ మాట్లాడుతూ, శ్రీకృష్ణుని ఉపదేశాలను జీవితంలో ఆచరిస్తూ ధర్మమార్గంలో నడిస్తే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. ఈ వేడుకల్లో డీన్ సతీష్, సీ ఇన్‌చార్జ్ మూర్తి, ప్రైమరీ ఇన్‌చార్జ్ కుమారి, ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జ్ లలిత, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కొత్తపేట పంచాయతీలో వార్డుల వారీ కుల విభజనకు గ్రామసభ ఆమోదం



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

కొత్తపేట గ్రామ పంచాయతీలో వార్డుల వారీ కుల విభజనకు సంబంధించిన వివరాలను గ్రామ సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. తహసీల్దార్ వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో ఎన్నికల అధికారులు సేకరించిన వార్డుల వారీ కులాల వివరాలను పంచాయతీ కార్యదర్శి నరసింహమూర్తి సభ ముందుంచగా, గ్రామసభ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ గ్రామ సభలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తపేట గ్రామ పంచాయతీలో వార్డుల సంఖ్యను పెంచాలని, ఓటరు జాబితాలో మరణించిన వారి పేర్లను వెంటనే తొలగించి జాబితాను సవరించాలని గ్రామసభ తీర్మానం ద్వారా ప్రభుత్వాన్ని కోరింది. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ప్రజలకు అనుకూలంగా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సభలో అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

## ఓటర్ల జాబితా కుల విభజన పై గ్రామ సభలు

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి




ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సూచనలతో కుల విభజన జరిగిన (రిజర్వేషన్లు) ఓటర్ జాభితల పై గ్రామాల వారి గ్రామ సభలు చేపట్టారు. ఆయా గ్రామాల ప్రత్యేకధికారులు ఆధ్వర్యంలో తాళ్లపూడి మండలం లోని మలకపల్లి, పెద్దేవం, గ్రామాల్లో డిప్యూటీ ఎంపీడీఓ కే.వీరన్న, అన్నదేవరపేట, బల్లిపాడు గ్రామాల్లో ఎంపీడీఓ ఎస్.వేణుగోపాలరెడ్డి గ్రామ సభలు నిర్వహించి అభ్యంతరాలు స్వీకరించారు. ఇదే కార్యక్రమాని కి డి.ఎల్.డి.వో శ్రీనివాస్ రావు, డి.ఎల్.పి.వో వీర రాఘవులు, కార్యదర్శులు రాజు, కామేశ్వరి, శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు. జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితాలు సిద్ధం చెయ్యటంలో భాగంగా ఎస్సి, ఎస్టీ, బి.సి ల ఓట్ల గుర్తింపు పై కసరత్తు పూర్తయిన జాబితాలను ,రిజర్వేషన్ వివరాలను గ్రామ సభలు లో చదివి అభిప్రాయాలను సేకరించారు.

# ప్రజాభూమి

జనరల్ 14

శుక్రవారం 4 సెప్టెంబరు 2026


## రేఖపల్లి కస్తూరిబా బాలికల పాఠశాలలో విద్యార్థినికి అస్వస్థత



**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.**

రేఖపల్లి కస్తూరిబా బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని పాయం దివ్య (ఆరవ తరగతి) జ్వరం, వాంతులతో అస్వస్థతకు గురికావడంతో, బుధవారం మధ్యాహ్నం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కె జి బి వి ఆశ్రమ పాఠశాలలోనీ విద్యార్థిని జ్వరం, వాంతులతో అశ్వస్తకు గురికావడంతో బుధవారం మధ్యాహ్నం రేఖపల్లి ప్రభుత్వ వైద్యశాలలో చూపించారు. వైద్యుడు పృధ్వీరాజ్ పరీక్షలు చేసి సాయంత్రం వరకు చికిత్సను అందించినప్పటికీ విద్యార్థినికి జ్వరం తగ్గకపోవడంతో పాప తల్లి తండ్రులను పిలిపించి పాపను మెరుగైన వైద్యం నిమిత్తం భద్రాచలం తీసుకువెళ్లాలని చెప్పి, పాపను రాత్రి భద్రాచలం పంపించారు. ప్రస్తుతం విద్యార్థిని భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నదని సమాచారం.

## పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం: బడేటి చంటి



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

పేదలకు నాణ్యమైన విద్య, వైద్యాన్ని చేరువ చేయడమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. ఏలూరు పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఏలూరు, పరిసర ప్రాంతాల ప్రజలు వైద్య సేవలు పొందారు.వైద్యులు ఉచితంగా వైద్య, రక్త పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందించారు.శిబిరాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే చంటి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు, ప్రజల ఆరోగ్య సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.పేదలపై విద్య, వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు.జంగారెడ్డిగూడెంకు చెందిన టీడీపీ నాయకులు పరిమి సత్తిపండు, కొయ్యలగూడెం మండల టీడీపీ అధ్యక్షులు పారేపల్లి రామారావు శిబిరానికి మందులు అందించగా ఎమ్మెల్యే వారిని అభినందించారు.కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి గ్రామ అధ్యక్షుడికి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ ఘన నివాళి



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

వడ్లమాను గ్రామ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు రెడ్డి కొండలరావు (చిన్నయ్య) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నూజివీడు మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు వడ్లమాను చేరుకుని కొండలరావు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా అభ్యంతరాలపై ప్రత్యేక గ్రామసభలు



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల ఓటర్ల జాబితా ప్రచురణపై వచ్చిన అభ్యంతరాల పరిశీలనకు గురువారం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. చిన్న ఆగిరిపల్లి గ్రామ పంచాయతీలో ఎంపీడీఓ, గ్రామ ప్రత్యేక అధికారి షేక్ అబ్దుల్ సలాం అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఓటర్ల జాబితాను పరిశీలించి ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలు, సూచనలను స్వీకరించారు. మండలంలోని మిగిలిన గ్రామాల్లో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించినట్లు ఎంపీడీఓ తెలిపారు. ఓటర్ల జాబితాలో తప్పులు, అభ్యంతరాలు ఉంటే గ్రామసభల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. శుక్రవారం కూడా మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి ఓటర్ల జాబితాపై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించనున్నట్లు ఎంపీడీఓ షేక్ అబ్దుల్ సలాం తెలిపారు. కార్యక్రమాల్లో పంచాయతీ అభివృద్ధి అధికారులు, స్వర్ణ సిబ్బంది, బీఎల్‌ఓలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పెండింగ్ బకాయిలపై సీఎం వెంటనే స్పందించాలి - చర్చలకు ఆహ్వానించాలి

**పోరాటానికి సిద్ధంగా ఉన్నామన్న ఏపీ ఎన్జీవోస్ పులివెందుల తాలూకా శాఖ**





**ప్రజాభూమి ప్రతినిధి-పులివెందుల**

ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బకాయిల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేస్తామని, ప్రభుత్వం వెంటనే చర్చలకు ఆహ్వానించి న్యాయం చేయాలని పులివెందుల ఏపీ ఎన్జీవోస్ తాలూకా అధ్యక్షులు గజ్జల జగన్నాథ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో ని ఎన్జీవోస్ భవనంలో గురువారం భారీగా ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు, పెన్షనర్లు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జగన్నాథ రెడ్డి మాట్లాడుతూ, ఏపీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డీవీ రమణ ఆదేశాల మేరకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వెంటనే పి అర్ సి కమిటీ నియామకం, మధ్యంతర భృతి ( ఐ ఆర్ ),పెండింగ్ డీఏల విడుదల సరెండర్ లీవుల బకాయిల చెల్లింపు, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారం,ముఖ్యమంత్రి ఉద్యోగ సంఘాలను చర్చలకు పిలిచి సత్వర నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశిస్తున్నామని, ఒకవేళ చర్చలు విఫలమైతే ఉద్యమ కార్యాచరణకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ట్రెజరర్ రామగంగాధర రెడ్డి యాదవ్, అసోసియేట్ సెక్రటరీ సుకుమార్, ఉపాధ్యక్షులు వై. ప్రభుకుమార్, జి. శంకరయ్య, పెన్షనర్ల అధ్యక్షులు గురుప్రసాద్ స్వర్ణ, సచివాలయ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దుకాణదారులు దారులు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలి.



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ఏలూరు ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రహదారుల వెంట ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా పోలీస్ లు చర్యలు చేపట్టారు, షాపింగ్ కాంప్లెక్స్ ల ఎదుట ఆక్రమణలను, రోడ్లపై నిబంధనలకు విరుద్ధం గా పార్కింగ్ చేసిన వాహనాలను వన్ టౌన్ సి ఐ రామ కృష్ణ,ఎస్ ఐ సుధాకర్ తమ సిబ్బందితో గురువారం సాయంత్రం ఖాళీ చేయించారు,పాత పెద్ద వంతెన నుండి పాండురంగ థియేటర్ వరకు రెడీమేడ్ బట్టల షాపు ల ఎదుట రోడ్ మార్జిన్ లు ఆక్రమణల ను పోలీస్ లు ఖాళీ చేయించారు.పార్కింగ్ స్థలాలలో కాకుండా ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగేలా రోడ్డు కు అడ్డంగా పార్కింగ్ చేసిన వాహనాలపై చాలానాలు విధించారు.

# మతాల సరిహద్దులు చెరిపేసిన పసిమనసు..

## కృష్ణుడిగా ముస్తాబైన ముస్లిం చిన్నారి ఆహిల్.!



**ప్రజా భూమి ప్రతినిధి-విజయవాడ**

విజయవాడలో మానవత్వాన్ని, మత సామరస్యాన్ని చాటిచెప్పే ఒక అద్భుతమైన సంఘటన వెలుగుచూసింది..పసి మనసులకు కులమతాల పట్టింపులు తెలియవని, వారికి తెలిసిందల్లా కేవలం నిష్కల్మషమైన ప్రేమేనని మరోసారి నిరూపితమైంది.విజయవాడలోని ప్రముఖ విద్యాసంస్థ చీమ్ పబ్లిక్ స్కూల్‌లో కృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు..ఈ వేడుకల కోసం పాఠశాలలోని చిన్నారి విద్యార్థులందరూ కృష్ణుడు, రాధా దేవి వేషధారణల్లో ఎంతో ముద్దుగా తయారై వచ్చారు.అదే స్కూల్లో చదువుతున్న ముస్లిం కుటుంబానికి చెందిన నాలుగేళ్ల చిన్నారి ఆహిల్, తన తోటి స్నేహితులను ఆ రూపాల్లో చూసి ఎంతగానో ముచ్చటపడ్డాడు. తన స్నేహితుల్లాగే తాను కూడా 'బాలకృష్ణుడి'లా అలంకరించుకుంటానని, తలపై నెమలి పింఛం పెట్టి, చేతికి పిల్లనగ్రోవి ఇవ్వాలని తన తల్లిదండ్రుల వద్ద గారాలు పోతూ పట్టుబట్టాడు..ఆ మురళీధరుడి అందమైన రూపం ఆ పసివాడి మనసును అంతగా ఆకర్షించింది. సాధారణంగా ఇలాంటి విషయాల్లో కొందరు సంకోచించినప్పటికీ, ఆహిల్ తల్లిదండ్రులు మాత్రం ఎంతో విశాల హృదయంతో ఆలోచించారు.పసివాడి అమాయకమైన కోరికను, ఆనందాన్ని కాదనలేకపోయారు. మతాల కంటే బిడ్డ ముఖంలో చూసే సంతోషం, సమాజంలో అందరితో కలిసిమెలిసి ఉండే సామరస్య భావనే ముఖ్యమని వారు నమ్మారు. వెంటనే ఆ తండ్రి మార్కెట్‌కు వెళ్లి చిన్ని కృష్ణుడికి కావలసిన పట్టు వస్త్రాలు, ముచ్చటైన కిరీటం, నెమలి పింఛం, వెదురు వేణువు, ఆభరణాలను కొనుగోలు చేశారు.పండగ ముందు రోజు ఉదయాన్నే ఆ తల్లి తన చేతులతో కొడుకును ఎంతో ముద్దుగా, మురిపెంగా 'చిన్ని కృష్ణుడి'లా ముస్తాబు చేసి పాఠశాలకు పంపింది.అలా చిరునవ్వులు చిందిస్తూ, చేతిలో పిల్లనగ్రోవి పట్టుకుని యశోదమ్మ లాలించిన బాలకృష్ణుడిలా ఆ చిన్నారి ఆహిల్ స్కూలుకు వెళ్తుంటే చూసిన వారంతా మురిసిపోయారు..ముస్లిం చిన్నారి కృష్ణుడి వేషంలో కనిపించడం, అందుకు ఆ తల్లిదండ్రులు చూపిన చొరవను ఉపాధ్యాయులు, తోటి విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతగానో అభినందించారు. .భేదభావాలు సృష్టిస్తున్న నేటి సమాజానికి, ఈ ముస్లిం దంపతులు తమ బిడ్డ ద్వారా ఒక గొప్ప సందేశాన్ని ఇచ్చారు.పండగలు, సంస్కృతులు మానవత్వాన్ని పెంచడానికే కానీ, గోడలు కట్టడానికి కాదని ఈ సంఘటన నిరూపించింది.ప్రస్తుతం ఈ వార్త స్థానికంగానే కాక, సామాజిక మాధ్యమాల్లోనూ వైరల్‌గా మారి అందరి హృదయాలను గెలుచుకుంటోంది.

## నిత్యావసరాల ధరల నియంత్రణకు మార్కెట్ ఇంటర్వెన్షన్ చర్యలు

- **రూ.35కే కిలో ఉల్లిపాయలు అందించేందుకు నిర్ణయం**
- **1.20 లక్షల మెట్రిక్ టన్నుల కందులు కేటాయించాలని కేంద్రానికి విజ్ఞప్తి**
- **పామాయిల్‌ను సబ్సిడీ ధరలకు అందించేలా చర్యలు**
- **10 వేల మెట్రిక్ టన్నుల ఖరీఫ్ రకం బియ్యం సేకరణకు ఆదేశం**
- **సామాన్యులపై ధరల భారం పడకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి -- మంత్రివర్గ ఉపసంఘం**

**ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి**

రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల నేపథ్యంలో వినియోగదారులపై భారం పడకుండా చేపట్టాల్సిన మార్కెట్ ఇంటర్వెన్షన్ చర్యలపై మంత్రివర్గ ఉపసంఘం గురువారం రాష్ట్ర సచివాలయంలో సమావేశమైంది. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఇటీవల నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ఇప్పటికే అమలు చేస్తున్న బియ్యం మార్కెట్ ఇంటర్వెన్షన్ కార్యక్రమానికి అదనంగా ఉల్లిపాయలు, కందిపప్పు, పామాయిల్‌పై తక్షణమే మార్కెట్ ఇంటర్వెన్షన్ చర్యలు చేపట్టాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. ధరల పెరుగుదల ప్రభావం సామాన్య ప్రజలపై పడకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది. రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్ ఇంటర్వెన్షన్ చర్యలను సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన కీలక నిత్యావసర వస్తువుల కేటాయింపుపై కేంద్ర ప్రభుత్వంతో పౌరసరఫరాల శాఖ నిరంతరం సమన్వయం చేసుకోవాలని మంత్రులు సూచించారు.

**కిలో ఉల్లిపాయలు రూ.35కే**

వినియోగదారులకు కిలో ఉల్లిపాయలను రూ.35కే అందించాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. ఇందుకు అవసరమైన ఉల్లిపాయల నిల్వలను రాష్ట్రానికి కేటాయించే అంశాన్ని చీజజఖీ దృష్టికి తీసుకెళ్లాలని సూచించింది. కేంద్రం నుంచి కేటాయించిన నిల్వలను రాష్ట్రవ్యాప్తంగా వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. 1.20 లక్షల మెట్రిక్ టన్నుల కందుల కేటాయింపునకు విజ్ఞప్తి, కందిపప్పు ధరల నియంత్రణకు కూడా మార్కెట్ ఇంటర్వెన్షన్ చేపట్టాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. ఇందులో భాగంగా 1.20 లక్షల మెట్రిక్ టన్నుల కందులను రాష్ట్రానికి కేటాయించాలని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖను కోరారు. వాటిని ప్రాసెసింగ్ చేసి రైతు బజార్లు, ప్రత్యేక కౌంటర్ల ద్వారా సరసమైన ధరలకు కందిపప్పుగా వినియోగదారులకు అందించేందుకు చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.

**పామాయిల్‌ను సబ్సిడీ ధరలకు అందించేలా చర్యలు**

పామాయిల్ ధరల పెరుగుదలను నియంత్రించేందుకు తక్షణ మార్కెట్ ఇంటర్వెన్షన్ చేపట్టాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. ద్వారా పామాయిల్ సేకరించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించింది. చీజజఖీతో సమన్వయం చేసుకుని అవసరమైన పామాయిల్‌ను సమకూర్చి వినియోగదారులకు సబ్సిడీ ధరలకు అందించేలా చర్యలు చేపట్టాలని సూచించింది.

**651 ప్రత్యేక కౌంటర్ల ద్వారా బియ్యం విక్రయాలు**

బియ్యం ధరల పెరుగుదలను కట్టడి చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 651 ప్రత్యేక కౌంటర్లు, రైతు బజార్ల ద్వారా మార్కెట్ ఇంటర్వెన్షన్ కార్యక్రమం అమలు చేస్తున్నారు. ఇప్పటివరకు సుమారు 10,163 క్వింటాళ్ల బియ్యాన్ని విక్రయించగా, దాదాపు లక్ష మంది వినియోగదారులు ప్రయోజనం పొందారు.

## విబిజి రాంజీ పథకం కింద చేపట్టే పనులు రైతులకు ప్రయోజనకరంగా ఉండాలి

- **ఉద్యానవన రైతులు అంతర పంటల సాగుతో అదనపు ఆదాయం పొందాలి**
- **జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ**





**ప్రజా భూమి ప్రతినిధి-జగ్గయ్యపేట**

విబిజి రాంజీ పథకం కింద చేపట్టే పనులు నాణ్యతా ప్రమాణాలతో, రైతులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరే విధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను, క్షేత్రసాయి సిబ్బందిని ఆదేశించారు.జగ్గయ్యపేట మండలం జయంతిపురంలో గురువారం జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ విబిజి రాంజీ పథకం కింద చేపట్టిన వివిధ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తొలుత రైతుల వ్యవసాయ క్షేత్రాల్లో చేపడుతున్న నీటి కుంటలు (ఫారం పాండ్స్) తవ్వకం పనులను పరిశీలించారు. పనుల పురోగతి, నాణ్యత, వాటి వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలపై సంబంధిత సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న విబిజి రాంజీ పథకం ద్వారా చేపడుతున్న పనులు కేవలం ఉపాధి కల్పనకే పరిమితం కాకుండా రైతులకు దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా ఉండాలన్నారు. పథకం ద్వారా చేపడుతున్న పనులు రైతుల వ్యవసాయ అవసరాలను తీర్చడంతో పాటు భూగర్భ జలాల పెంపునకు దోహదపడేలా ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా నీటి కుంటల నిర్మాణాలు వర్షపు నీటిని సమర్థవంతంగా ఒడిసి పట్టుకునే విధంగా ఉండాలని, తద్వారా భూగర్భ జలాల పెంపునకు అవకాశం కల్పించాలని సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వర్షపు నీటిని వృథా కాకుండా ఒడిసి పట్టుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. వ్యవసాయానికి నీటి లభ్యతను మెరుగుపరచడంతో పాటు భూగర్భ జలాలను రీచార్జ్ చేసే విధంగా నీటి కుంటలను శాస్త్రీయ పద్ధతుల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. నీటి కుంటల తవ్వకం పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, రైతులకు భవిష్యత్‌లో కూడా ఉపయోగపడేలా నిర్మాణాలను చేపట్టాలని శ్రామికులకు, సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం విబిజి రాంజీ పథకం కింద రైతు తన వ్యవసాయ క్షేత్రంలో 1.80 ఎకరాల విస్తీర్ణంలో నిమ్మ మొక్కలను నాటుతున్న రైతుతో మాట్లాడి పథకం ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వయంగా నిమ్మ మొక్కను నాటారు. ఉద్యానవన పంటల సాగుతో రైతులకు కలిగే ప్రయోజనాలు, పథకం ద్వారా అందుతున్న సహాయాన్ని రైతుకు వివరించారు. విబిజి రాంజీ పథకం కింద ఉద్యానవన పంటలు సాగు చేసుకునే రైతులకు మొక్కల పెంపకానికి అవసరమైన వివిధ పనులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మొక్కలకు గుంతలు తవ్వడం, మొక్కల నిర్వహణ, నీటి వినియోగం తదితర అవసరాలకు సంబంధించి మూడు సంవత్సరాల కాలంలో దశల వారీగా రూ.2.60 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉద్యానవన పంటలతో పాటు రైతులు అంతర పంటలను సాగు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రధాన పంటల మధ్యలో అనువైన అంతర పంటలను సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఉద్యానవన తోటలు పూర్తిస్థాయిలో దిగుబడికి వచ్చే వరకు అంతర పంటల ద్వారా రైతులకు ఆర్థిక ప్రయోజనం కలిగేలా వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు రైతులకు తగిన సూచనలు, సాంకేతిక సలహాలు అందించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు ఉద్యానవన పంటల సాగుపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. తక్కువ నీటి వినియోగంతో సైతం మంచి ఆర్థిక ప్రయోజనాలను పొందే అవకాశం ఉద్యానవన పంటల ద్వారా ఉంటుందని తెలిపారు. అర్హులైన రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో ఉద్యానవన పంటల సాగుకు ముందుకు వస్తే, విబిజి రాంజీ పథకం కింద మొక్కలతో సహా అవసరమైన సహాయాన్ని ఉచితంగా అందించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. విబిజి రాంజీ పథకం ద్వారా రైతులకు అందుతున్న ప్రయోజనాలపై గ్రామస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్హులైన రైతులను గుర్తించి, పథకం ప్రయోజనాలు వారికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ క్షేత్రాల్లో చేపట్టే ప్రతి పనీ రైతులకు దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా ఉండాలని, పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో జి.అనీల్ కుమార్, జగ్గయ్యపేట తహసిల్దార్ ఎస్.శిరీష, డ్వామా ఏపీవో కె.రామకృష్ణ, డీఎల్‌డీఓ లక్ష్మీ కుమారి, ఎంపీడీవో అరుణ కుమారి తదితర అధికారులు పాల్గొన్నారు.